మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిలిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 338 | శనివారం | 09-11-2024 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయనకు హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి ఎన్‌విఎస్. రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే తొక్కించేస్తాం

- ఎవరు అడ్డువచ్చినా ప్రక్షాళన ఆగదు
- సంగెం వద్ద పాదయాత్ర ట్రైలర్ మాత్రమే : అసలు సినిమా జనవరిలో
- వచ్చే ఏడాది మొదటివారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర
- చార్మినార్ వద్ద లక్షల మందితో కదం తొక్కుతాం
- బిఆర్ఎస్‌కు దోచుకోవడమే తెలుసు
- మూసీ కాలుష్యంతో హైదరాబాద్‌కు అణుబాంబు కంటే పెనుప్రమాదం
- సంగెం వద్ద 'మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర'లో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/యాదాద్రి ప్రతినిధి

ప్రధాని మోదీ గుజరాత్‌ను బాగు చేసుకోవచ్చు కానీ... మేం మూసీని బాగుచేసుకోవద్దా అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఎవరు అడ్డు వచ్చినా బుల్డోజర్ కింద తొక్కించి మూసీని ప్రక్షాళన చేసుకుంటామని హెచ్చరించారు. మూసీ ప్రక్షాళనకు అండగా ఉంటామన్న కమ్యూనిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. మూసీ పునరుజ్జీవం కార్యక్రమాన్ని చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్న సిఎం రేవంత్ రెడ్డి శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి 'మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర' చేపట్టారు. ముందుగా సంగెం మూసీ నది ఒడ్డునున్న భీమలింగం వద్ద ఆయన పూజలు చేశారు. మంత్రులు అధికారులతో కలిసి బోటులో ప్రయాణించి మూసీలో ఉన్న కాలుష్యాన్ని పరిశీలించారు. మూసీ పరీవాహక ప్రాంత రైతులతో కలిసి కాల్వల్ని పరిశీలించారు. తర్వాత రైతులు, కుల వృత్తి దారులతో సమావేశమై మూసీ జలాలతో జరిగే నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. సంగెం భీమలింగం–ధర్మారెడ్డిపల్లి కెనాల్ నుంచి నాగిరెడ్డిపల్లి వరకు పాదయాత్ర చేశారు. అనంతరం భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మూసీ ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటే బుల్డోజర్లు ఎక్కించి మరీ ప్రాజెక్టు చేపడతామని సిఎం రేవంత్ రెడ్డి

తరువాయి 2లో

యాదాద్రి కాదు.. యాదగిరిగుట్ట

అన్ని రికార్డుల్లో మార్చాలని సిఎం ఆదేశం
టిటిడి తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డ్
వైటిడిఎ అధికారుల సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/యాదాద్రి ప్రతినిధి

ఇక నుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తన జన్మదినం సందర్భంగా శుక్రవారం కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సిఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఆలయ అభివృద్ధి కార్యకలాపాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష జరిపారు. యాదగిరిగుట్టగా ఉన్న పేరును గత ముఖ్యమంత్రి కెసిఆర్ యాదాద్రిగా చిన్న జీయర్ స్వామితో నామకరణం చేయించిన విషయం విదితమే. అయితే గత ప్రభుత్వం నామకరణం చేయించిన పేరును తొలగించి పూర్వం నుంచి వస్తున్న యాదగిరిగుట్టనే వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులకు సిఎం నిర్దేశించారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు తెలిపారు. టిటిడి తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని, టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టిటిడి స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని అధికారులకు

తరువాయి 2లో

కాంబోడియాకు మనుషుల అక్రమ రవాణా

కీలక ఏజెంట్ అరెస్టు

ఐటి ఉద్యోగమని నమ్మించి-సైబర్ క్రైమ్‌లు చేయిస్తున్న వైనం
భారత్ నుంచి 600 మంది బాధితుల తరలింపు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఐటి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి కాంబోడియా దేశానికి తరలిస్తారు..అక్కడ అడవిలోని ఒక భవనంలో బంధిస్తారు..రోజుకు 18 గంటలు వారితో కంప్యూటర్‌పై పనిచేయిస్తారు..సైబర్ నేరాలు చేయిస్తూ ఇండియాలో ఉన్న బాధితులకు గాలం వేయిస్తుంటారు..ఇలా వేల కోట్ల రూపాయలు లూఠీ చేశారు..ఒక్కరుకాదు ఇద్దరు కాదు ఏకంగా భారత్ నుంచి 600 మందిని విదేశీ జాబ్ పేరుతో మోసగించి కాంబోడియాకు తరలించిన కీలక ఏజెంట్‌ను ఢిల్లీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) అధికారులు అరెస్టు చేసినట్లు టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సదాకత్ ఖాన్, మహారాష్ట్రకు చెందిన ఆబిద్ అన్సారీ, సిరిసిల్లాకు చెందిన కంచర్ల ప్రసాద్, బీహార్‌కు చెందిన షాబాద్‌లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. కాంబోడియాలోని సైబర్ నేరగాళ్లతో సంబంధాలు ఏర్పరచుకున్నారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగులకు ఐటి కంపెనీలో ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించి ఇక్కడి యువకులను కాంబోడియాకు తరలించేవారు. ఈ

తరువాయి 2లో

ప్రభుత్వోద్యోగుల సమస్యల పరిష్కారానికి

మంత్రివర్గ ఉపసంఘం

చైర్మన్‌గా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం 'మంత్రివర్గ ఉప సంఘాన్ని' ఏర్పాటు చేసింది. ఈ మంత్రివర్గ ఉప సంఘానికి చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రత్యేక ఆహ్వానితునిగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవ రావు, మెంబర్ కన్వీనర్‌గా సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి/కార్యదర్శిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమస్యల పరిష్కారానికి పలు సమావేశాలను నిర్వహించి, ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని మంత్రి వర్గ ఉప సంఘానికి ప్రభుత్వం సూచించింది. ఈ సమావేశాలకు సంబంధిత శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఉన్నతాధికారులు హాజరుకావాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు,పెన్షనర్ల ఆధ్వర్యంలోని జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది.

సత్యన్ మోకెరేకు ప్రియాంకగాంధీ 'ఆల్ ది బెస్ట్'

వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తలపడుతున్న ఎల్‌డిఎఫ్ అభ్యర్థి సత్యన్ మోకెరి (సిపిఐ)కు , ఆయన ప్రత్యర్థి ప్రియాంక గాంధీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఎరుమాముండాలోని నిలంబర్ ప్రాంతంలో సత్యన్ మోకెరి ప్రచారం చేస్తుండగా అక్కడే ప్రచారం చేస్తున్న ప్రియాంక గాంధీ ఆయనను చూశారు. ఆమె వెంటనే సత్యన్ మోకెరి దగ్గరకు వచ్చి పలకరించారు. తాను గతంలో ఇక్కడ పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయానని సత్యన్ తెలిపారు. ఆ విషయం నాకు తెలుసునని ప్రియాంక అన్నారు. అనంతరం సత్యన్ మోకెరికి ఆల్ ది బెస్ట్ చెబుతూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

ఎసిబికి చిక్కిన ఎస్ఐ

రైతు నుంచి రూ.20వేలు లంచం
రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి

ఇరువురి మధ్య తగాదా విషయంలో రైతు నుండి లంచం డిమాండ్ చేసిన ఎస్సై అవినీతి నిరోధకశాఖ అధికారులకు చిక్కాడు. కోటయ్య క్యాంప్‌కు చెందిన నాగరాజు అనే రైతు నుండి వర్ని ఎస్సై కృష్ణకుమార్ రూ.20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెండ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వర్ని పోలీస్‌స్టేషన్

తరువాయి 12లో

తప్పుడు సమాచారమిస్తే

కఠిన చర్యలు

సమగ్ర కులాల సర్వేకు సహకరించండి
లోపాలను కలెక్టర్‌లు, బిసి కమిషన్‌కు చెప్పండి
బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్

ప్రజాపక్షం/హైదరాబాద్

అన్ని పార్టీలు రాజకీయ విభేదాలకు అతీతంగా సమగ్ర కులాల సర్వే ప్రశాంతంగా ఎటువంటి అనుమానాలు లేకుండా జరిగే విధంగా ఒక మంచి వాతావరణాన్ని సృష్టించడానికి అందరూ ప్రయత్నించాలని బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి లతో కలిసి నిరంజన్ శుక్రవారం మాట్లాడారు. ప్రజలందరూ సరైన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా అధికారులు కానీ, ఎన్యూమరేటర్లు కానీ, ప్రజలు కానీ తప్పుడు సమాచారాన్ని నమోదు చేస్తే వారిపై చట్ట బద్ధంగా తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో కమిషన్ నిష్పక్షపాతంగా, కచ్చితంగా, కఠినంగా వ్యవహరిస్తుందని నిరంజన్ స్పష్టం చేశారు. బిసి కమిషన్ వద్ద సొంతంగా యంత్రాంగం, సిబ్బంది లేనందున ఈ సమగ్ర సర్వేకు

తరువాయి 2లో

ప్రపంచంలో ఏ శక్తీ జమ్ము కశ్మీర్

ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించలేదు : మోదీ

ధూలే : ప్రపంచంలో ఏ శక్తీ జమ్మూ కశ్మీరులో 370వ అధికరణను పునరుద్ధరించలేదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. జమ్మూ కశ్మీరును భారత రాజ్యాంగం పరిధిలో లేకుండా చేసేందుకు కాంగ్రెస్ నాయకత్వాన ''ఇండియా'' కూటమి ఎదురుచూస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ దేశంలో ఒక కులాన్ని మరోకులంపైకి ఎగదోస్తోందని, అందుకే ప్రజలు ఐక్యంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ''ఏక్ హై , తో సేఫ్ హై'' అని నినదించారు. ఈనెల 20వ తేదీన మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మొదటి ప్రచార ర్యాలీలో శుక్రవారంనాడు మోదీ ప్రసంగించారు. కాంగ్రెస్‌పార్టీ దాని మిత్రపక్షాలు పాకిస్థాన్ ఎజెండాను

తరువాయి 2లో

జల్, జంగిల్, జమీన్'ను లాక్కునేందుకు

బిజెపి యత్నం

'జార్ఖండ్' ప్రచారంలో రాహుల్ గాంధీ ధ్వజం

సిమ్‌డేగా : గిరిజన ప్రజల నుంచి 'జల్, జంగిల్, జమీన్' (నీరు, అడవి, భూమి)ను లాక్కోవడానికి బిజెపి ప్రయత్నిస్తోందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. జార్ఖండ్‌లో ఎన్నికలను ఇండియా కూటమి, బిజెపి–ఆర్ఎస్ఎస్ మిళిత సిద్ధాంతాల మధ్య పోరాటంగా రాహుల్ అభివర్ణించారు. శుక్రవారం రాహుల్ గాంధీ జార్ఖండ్‌లోని సిమ్‌డేగాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. దేశం రాజ్యాంగాన్ని నాశనం చేయడమే ఆర్ఎస్ఎస్ – బిజెపి మిషన్ అని రాహుల్ విమర్శించారు. ఇండియా కూటమి మాత్రం రాజ్యాంగాన్ని పరిరక్షించాలని చూస్తోందన్నారు. గిరిజన ప్రజలను ప్రధాని

తరువాయి 2లో

'గ్లోబల్ సూపర్ పవర్స్' చేరే జాబితాలో

భారత్‌కు అర్హత ఉంది : పుతిన్

అమెరికాతో సంబంధాలకు రష్యా సంసిద్ధత 02

సోచీ : ప్రపంచ సూపర్ పవర్స్ దేశాల జాబితాలో చేరే అర్హత భారత్‌కు ఉందని రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ అన్నారు. సోచీలో గురువారం జరిగిన వాల్డై డిస్కషన్ క్లబ్ 21వ వార్షిక ప్లీనరీ సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ మరోసారి భారతదేశంపై ప్రశంసల వర్షం కురిపించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతంఇతర దేశాలన్నింటి కంటే ఎక్కువగా శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అన్ని కోణాలలోనూ భారతదేశంతో రష్యా సంబంధాలు అభివృద్ధి చెందుతున్నాయనీ, ద్వైపాక్షిక సంబంధాలు కూడా ఎంతో అత్యున్నత స్థాయిలో గొప్పగా వృద్ధి చెందుతున్నాయన్నారు. ''భారతదేశం నిస్సందేహంగా 'గ్లోబల్ సూపర్ పవర్స్' జాబితాలో చేరడానికి యోగ్యత ఉంది, భారత్ 150 కోట్ల జనాభాగల దేశం, ప్రతి ఏడాదీ ఆ దేశంలో కోటిమంది జన్మిస్తున్నారు, ప్రపంచంలో శరవేగంగా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటున్న దేశం, పురాతనమైన సంస్కృతి, సంప్రదాయాలుగల దేశం, ఆర్థిక వృద్ధిలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉంది, తదుపరి మరింతగా అభివృద్ధి చెందడానికి భారత్‌కు ఎంతో గొప్ప భవిష్యత్

తరువాయి 12లో

అమెరికాతో సంబంధాలకు రష్యా సంసిద్ధత

వాల్డై వార్షిక ప్లీనరీలో ట్రంప్‌పై పుతిన్ ప్రశంసలు

సోచి: అమెరికాతో సంబంధాలకు రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ సంసిద్ధత వ్యక్తం చేశారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత పుతిన్ తొలిసారి స్పందించారు. ట్రంప్ ఆధిక్యంలో ఉన్నట్లు తెలియగానే అభినందనలు తెలియజేసేందుకు ప్రపంచ దేశాల నాయకులు పోటీ పడినప్పటికీ పుతిన్ మాత్రం స్పందించలేదు. కానీ గురువారంనాడు 21వ వాల్డై ఇంటర్నేషనల్ డిస్కషన్ క్లబ్ వార్షిక ప్లీనరీ సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కీలక సమస్యపై సమగ్ర అవగాహనతో విశ్లేషణ చేశారు. డోనాల్డ్ ట్రంప్ గెలిచినందుకు అభినందనలు తెలియజేశారు. జులైలో హత్యాయత్నం జరిగినప్పుడు ఆయన స్థిరంగా నిలబడి విశ్వాసంతో ప్రవర్తించిన తీరు తమకు ఎంతో ముచ్చటేసిందనీ, ఆయన ఎంతో ధైర్యవంతుడనీ పుతన్ ప్రశంసించారు. అసాధారణ పరిస్థితుల్లో కూడా ఎంతో సక్రమంగా ప్రవర్తించి తన గుణగణాలు ప్రదర్శించారని, ట్రంప్ నిజమైన మనిషి అన్నారు. ''ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేను అమెరికా అధ్యక్షుడుగా గెలిచిన డోనాల్డ్ ట్రంప్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను, అమెరికా అధ్యక్షుడుగా ప్రజలు ఎవరిని గెలిపించినాగానీ రష్యా దేశం వారితో కలిసే పనిచేస్తుందని మేం ఇంతకుముందే చెప్పాం'' అని పుతిన్ చెప్పారు. ట్రంప్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించగా ఔనని పుతిన్ జవాబిచ్చారు. అదేవిధంగా తైవాన్ చుట్టూ సంక్షోభం సృష్టించడంద్వారా తూర్పు ఆసియాలో పరిస్థితులను ఉద్రిక్తం చేసేందుకు కొన్నిదేశాలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఈ ప్రాంతంలో చైనా దుందుడుకుతనంతో వ్యవహరిస్తోందని రష్యా భావించడంలేదని, తూర్పుసియాలో ఉద్రిక్తతలకు చైనాను తప్పుపట్టలేమని, అందుకు పాశ్చాత్యదేశాల జోక్యమే కారణమన్నారు.

అందరూ తైవాన్‌ను చైనాలో అంతర్భాగంగా గుర్తిస్తుంటే వాళ్ళు (వెస్ట్) మాత్రం పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారనీ, ఉక్రెన్‌లో కూడా అదేతరహాలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చైనా సమతుల్యమైన విధానాలను అనుసరిస్తున్నందువల్లనే రష్యా ఆ దేశానికి మద్దతుగా ఉంటోందని వివరణ ఇచ్చారు. పాశ్చాత్యదేశాలు రష్యా ద్వారా చైనా అణు సామర్థ్యాన్ని ప్రభావితం చేయాలని ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ''మా దగ్గర చాలా తక్కువ అణుసామర్థ్యం ఉంది, దాన్ని తగ్గించుకోమంటున్నారా? మీ దగ్గరున్న అణుసామర్థ్యాన్ని మీ అంతటమీరు ఎంతమేరకు తగ్గిచుకుంటారో చెప్పండి? ముందు మీరు మా స్థాయికి అణుసామర్థ్యాన్ని తగ్గించుకోండి, లేదంటే మమ్మల్ని మీ స్థాయిలో అణుసామర్థ్యాన్ని పెంచుకోనివ్వండి, ఆ తర్వాత మనం కలిసి కూర్చుని అణుసామర్థ్యాన్ని తగ్గించుకునే విషయంపై చర్చలు చేద్దాం'' అని పుతిన్ అన్నారు. తన మాటల్లో వాస్తవం, తార్కిక న్యాయం ఉందని అన్నారు.

ఇదిలా ఉండగా, ట్రంప్‌కు పుతిన్ అభినందనలను అధికారిక ప్రకటనగానే పరిగణించవచ్చునని అధ్యక్షుడి ప్రెస్ కార్యదర్శి దీమ్త్రీ పెస్కోవ్ అన్నారు. సాధారణంగా పుతిన్ ఏదైనా అధికారికంగా ప్రకటిస్తారనీ, ఐనా గానీ ఈ ప్రకటనను కూడా అధికారికమైనదిగానే పరిగణించవచ్చునన్నారు. ప్రపంచ సమస్యలపై మాట్లాడిన సందర్భంగా పుతిన్ అమెరికాతో సంబంధాలకు సంసిద్ధత సంకేతాలిచ్చారని ''వరల్డ్ ఎకానమీ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రెసిడెంట్, రష్యన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ విద్యావేత్త అలెగ్జాండర్ డైనిక్ అన్నారు. ఐతే అదే సమయంలో పుతిన్ చైనా, భారత్, పశ్చిమాసియాలకు సంబంధించి రష్యా వైఖరిని కూడా పునరుద్ఘాటించారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కీలక సమస్యలపై పుతిన్ చాలా స్పష్టమైన విశ్లేషణ చేశారని, పూర్తి అవగాహనతో ఆయన పరిస్థితులను మదింపు వేశారన్నారు.

ఉక్రెన్‌పై పరిష్కార చర్యలకు రెడీ

ఉక్రెన్ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయస్థాయిలో అందరితో చర్చలు జరిపేందుకు రష్యా సిద్ధంగా ఉందని పుతిన్ చెప్పారని ఆయన ప్రెస్ కార్యదర్శి దీమ్త్రీ పెస్కోవ్ చెప్పారు. ఐతే ఉక్రెన్‌లో స్పెషల్ ఆపరేషన్స్ చేయడానికి గల ప్రధాన లక్ష్యంలో ఎలాంటి మార్పులూ ఉండబోవని కూడా ఆయన చెప్పారన్నారు. రష్యా ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కూడా ఆయన అన్నారు. ఈ విషయంలో రాజకీయ, దౌత్యపరమైన పరిష్కార చర్చలకు ఉక్రెన్, పాశ్చాత్యదేశాలే స్థిరంగా అడ్డుకుంటున్నాయని కూడా ఆయన అన్నారు.

వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సుసీ

ట్రంప్ టీమ్‌లో తొలి నియామకం

వాషింగ్టన్ డిసి : అమెరికా 47వ అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తన కొత్త టీమ్‌ను తయారుచేసుకునే పనిని అప్పుడే మొదలుపెట్టారు. తన ఎన్నికల ప్రచార కో–మేనేజర్ సూసీ వైల్స్‌ను వైట్ హౌజ్ ఛీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు. ఇదే ఆయన తన టీమ్‌కు సంబంధించి తీసుకొన్న తొలి నిర్ణయం. వైట్ హౌజ్ ఛీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా మొదటిసారి మహిళ ను ఎంపిక చేయడం ఇదే ప్రథమం.

కొత్త టీమ్‌లో వీరుంటారా?

ప్రభుత్వ వైద్య ఏజెన్సీల హెడ్‌గా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్.కెన్నెడీ సోదరుడి కుమారుడు రాబర్ట్ ఎఫ్.కెనెడీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ హెడ్‌గా ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్, రక్షణ శాఖ మంత్రిగా సిఐఎ మాజీ డైరెక్టర్ మైక్ పాంపియో, సెక్రెటరీ ఆఫ్ స్టేట్ లేదా నేషనల్ సెక్యూరిటీ అడ్వైయిజర్‌గా రిచర్డ్ గ్రెనెల్, వైట్ హౌజ్ ప్రెస్ సెక్రెటరీగా కారొలీన్ లీవిట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ హెడ్‌గా టామ్ హమన్‌ల పేర్లు ట్రంప్ టీమ్‌లో వినిపిస్తున్నాయి.

ట్రంప్ అనుకుంటే యుద్ధానికి ముగింపు : టర్కీ

అంకారా : తాజాగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవసరమైన పట్టుదల, ఆలోచన కలిగి ఉంటే ఉక్రేన్ యుద్ధానికి సత్వర పరిష్కారం లభిస్తుందని టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ అన్నారు. అమెరికా నేతృత్వంలో కొన్ని పాశ్చాత్య దేశాలు ఆధ్వర్యంలో ఉక్రేన్ యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నాలను వేగవంతం చేయవచ్చని, ట్రంప్ నేతృత్వంలోని శాంతియుత ధృక్కోణంలో సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తే సంఘర్షణకు సులభమైన ముగింపు తీసుకురావచ్చని అన్నారు. కిర్గిస్తాన్, హంగరీ దేశాల పర్యటనలో తనతో పాటు ఉన్న మీడియా రిపోర్టర్‌లతో టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ మాట్లాడుతూ మరిన్ని ఆయుధాలు, మరిన్ని బాంబులు, లేదా మరింత గందరగోళం యుద్ధానికి ముగింపునివ్వలేవని అన్నారు. మరిన్ని చర్చలు, మరిన్ని దౌత్యాలు, మరిన్ని రాజీలు శాంతికి ద్వారాలను తెరుస్తాయని చెప్పారు. యుద్ధంలో ఉన్న ఉభయ దేశాలను టర్కీ పదే పదే చర్చలకు కూర్చోబెట్టిందని గుర్తు చేశారు. తాము అనేక మార్లు ప్రయత్నం చేశామని, ముందు ముందు కూడా చేస్తామని, ఈ యుద్ధం ఆగిపోవాలని అన్నారు. శాంతిని సాధించేందుకు ప్రయత్నాలపై దృష్టి సారించామన్నారు.

ఉక్రేన్‌కు సాయం చేయలేం: హంగరీ

బుడాపెస్ట్ : అమెరికా సాయం లేకుండా ఉక్రేన్ మిలిటరీకి యూరోపియన్ యూనియన్ స్వంతంగా నిధులు ఇవ్వలేదని హంగరీ దేశ ప్రధాని విక్టర్ ఒర్బాన్ అన్నారు.నూతనంగాఎన్నికైన యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధానికి వ్యతిరేకమని, దీంతో అమెరికా నిధులు నిలిపివేస్తుందని, అది తమపై ప్రభావాన్ని చూపిస్తుందని హంగరీ రేడియో కున్సుత్‌తో మాట్లాడుతూ అన్నారు. ఈ యుద్ధాన్ని యూరోప్ ఒక్కటే భరించలేదన్నారు. నాలుగేళ్ళ క్రితమే ట్రంప్ గెలిచి ఉన్నట్లయితే ఉక్రేన్ యుద్ధమే జరిగేది కాదని, అందుకు నాలుగేళ్ళలో తాము భారీ మూల్యం చెల్లించుకున్నామన్నారు. ట్రంప్ గెలుపుతో ఆ కథ ముగిసినట్లేనని చెప్పారు.

గాజా యుద్ధ మృతుల్లో 70 శాతం మహిళలు, పిల్లలేః ఐరాస

జెనీవా : గాజా యుద్ధంలో మరణించిన వారిలో 70 శాతం మహిళలు, చిన్నపిల్లలే ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం తెలిపింది. ఇది అంతర్జాతీయ మానవత్వ చట్టాల ప్రాథమిక సూత్రాలను క్రమబద్ధ ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. మూడు వనరుల నుంచి సేకరించిన సమాచారాన్ని పరిశీలించిన తరువాతే ఈ లెక్క తేలింది. ఇంకా సేకరణ కొనసాగుతోంది. ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కార్యాలయం 8,119 మరణాలను పరిశీలించింది. దాని ఆధారంగా యుద్ధంలో మరణించిన వారిలో అత్యధికులు మహిళలు, చిన్నపిల్లలే అని రుజువైంది. ఈ సమాచారంతో 32 పేజీల నివేదికను ఐరాస మానవ హక్కుల కార్యాలయం విడుదల చేసింది. మృతుల్లో చిన్న వయసు ఉన్న వారిలో ఒక్క రోజు బాబు అని, అత్యధిక వయసు కలిగిన వారిలో 97 ఏళ్ళ మహిళ ఉన్నారని పాలస్తీనా ఆక్రమిత ప్రాంతంలోని ఐరాస మానవహక్కుల కార్యాలయం అధినేత అజిత్ సుంగాయ్ తెలిపారు. మృతుల్లో 18 సంవత్సరాల లోపు ఉన్నవారు 44 శాతం మంది అ వెల్లడించారు.

స్థానిక ప్రభుత్వాలకు చైనా ఊతం

840 బిలియన్ డాలర్‌ల ప్యాకేజీ

బీజింగ్ : స్థానిక ప్రభుత్వాలకు సాయం చేసేందుకు 840 బిలియన్ డాలర్‌లతో రూపొందించిన పథకానికి చైనా ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్ళలో ఈ పథకం అమలవుతుందని నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ఫైనాన్షియల్, ఎకనామిక్ కమిటీ వైస్ చైర్మన్ జూ హాంగ్‌కాయ్ తెలిపారు. 2023 చివరి నాటికి స్థానిక ప్రభుత్వాల అంతర్గత రుణాలు 2 ట్రిలియన్ డాలర్‌ల వరకు పేరుకుపోయాయని ఆర్థిక మంత్రి లాన్ ఫోన్ వెల్లడించారు. 2024 నుంచి 2026 సంవత్సరం వరకు ఏటా 2 ట్రిలియన్ డాలర్‌లను అప్పుల నుంచి బైటపడేందుకు వీలుగా స్థానిక ప్రభుత్వాలకు అందజేస్తామన్నారు. దీంతో ఈ అప్పులు 2028 నాటికి 4.12 బిలియన్ డాలర్‌లకు పడిపోతుందని ఆయన తెలిపారు. కొవిడ్ కాలంలో అధిక వ్యయం, తక్కువ పన్ను రాబడి కారణంగా స్థానిక ప్రభుత్వాల రుణాలు పెరిగిపోయాయి. అలాగే రియల్ ఎస్టేట్ రంగం కూడా వెనకబడడంతో భూముల హక్కుల విక్రమాల ద్వారా వచ్చే రాబడి పడిపోయింది.

మూడు రోజుల పాటు రాఫేల్ హరికేన్ తుఫాన్ బీభత్సానికి క్యూబా దేశం అతలాకుతలమైంది. రాజధాని హవానాలో అనేక ఇళ్ళు కూలిపోయాయి. దీంతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళారు. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను శుక్రవారం పాక్షికంగా పునరుద్ధరించారు.

నెదర్‌ల్యాండ్స్ రాజధాని ఆమ్‌స్టర్-డామ్‌లో జరిగిన యూరోపా లీగ్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ముందు పాలస్తీనా జెండాలు పట్టుకున్న వారిపై ఇజ్రాయిల్ అభిమానులు దాడులు తీవ్ర దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మ్యాచ్ తరువాత కూడా పాలస్తీనా మద్దతుదారులను ఇజ్రాయిలీలు చితకబాదారు. ఐదుగురు ఆసుపత్రి పాలవ్వగా, 62 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాపక్షం /ఖైరతాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్‌గా కల్వసుజాత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.హైదరాబాద్, సైఫాబాద్ అరణ్యభవన్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ నూతన కార్యా లయం ప్రారంభోత్సవం, అనంతరం సుజాత బాధ్యతల స్వీకరణ కార్యక్రమం కాంగ్రెస్ నేతలు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, అభిమానుల సమక్షంలో కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేషన్ అభివృద్ధి పనులకు రూ.100 కోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుజాత లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ జెడ్పి చైర్పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, మధుయాస్కిగౌడ్, దామోదర్,మమతా గుప్తా, సత్యనారాయణతో పాటు ఆర్యవైశ్య సంఘాల నేతలు, కల్వ సుజాతకు శుభాకాంక్షలు తెలిపారు.

కీలక ఏజెంట్ అరెస్టు(మొదటి పేజీ తరువాయి)

క్రమంలోనే సిరిసిల్లాకు చెందిన శివప్రసాద్‌కు ఈ ముఠా గాలం వేసింది. ఉద్యోగం ఉందని నమ్మించి ఇతని నుంచి రూ.1.40 లక్షలు తీసుకున్న ఈ ముఠా ఈ ఏడాది జనవరిలో కాంబోడియాకు పంపించారు. అక్కడి అడవిలో ఉన్న ఏకైన భవనంలో అతన్ని బంధించి రోజుకు 18 గంటలు పనిచేయించుకుంటున్నారు. భారత్‌లో ఉన్న బాధితులకు ఫోన్‌లు చేసి లాటరీ వచ్చిందని, గిఫ్ట్ వచ్చిందని, తదితర సైబర్ నేరాల ఉచ్చులో దించే పని అతనికి అప్పగించారు. అతనితో పాటు ఆ భవనంలో సుమారు 600 మంది భారత్‌కు చెందిన యువకులు ఉన్నారు. ఎలాగోఅలా శివప్రసాద్ అక్కడ జరుగుతున్న అన్యాయాలపై వీడియో చిత్రీకరించి తన కుటుంబ సభ్యులకు పంపించడంతో అసలు విషయం వెలుగు చూసింది. ఈ మేరకు టిజిసిఎన్‌బి అధికారులు కేసు నమోదు చేశారు. కాంబోడియా అధికారుల సహాయంతో శివప్రసాద్ ఎలాగోఅలా స్వదేశానికి చేరుకుని ప్రాణాలు దక్కించుకున్నాడు. కాంబోడియాలో జరుగుతున్న మోసాలు, ఘోరాలపై శివప్రసాద్ కూలంకశంగా టిజిసిఎన్‌బి అధికారులకు వివరించారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తుండగా నిందితుల్లో కీలక ఏజెంట్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సదాకత్ ఖాన్ రెండు రోజుల క్రితం మాల్‌దీవుల నుంచి ఢిల్లీ విమానాశ్రయంలో దిగాడు. ఈ విషయం పసిగట్టిన టిజిసిఎన్‌బి అధికారులు ఢిల్లీ వెళ్లి అతన్ని అరెస్టు చేసి పిటి వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకువచ్చారు.ఇదే కేసులో మరో ముగ్గురు ఏజెంట్లు సరిసిల్లాకు చెందిన కె. సాయి ప్రసాద్, పూణేకి చెందిన మహ్మద్ అబిద్ హుస్సేన్ అన్సారీ (బీహార్ స్థానికుడు), బీహార్‌కు చెందిన మహ్మద్ షాదాబ్ ఆలం గతంలో అరెస్టయ్యారు.

కఠిన చర్యలు (మొదటి పేజీ తరువాయి)

ఒక ప్రభుత్వ శాఖకు అప్పగించాలని బిసి కమిషన్ కోరితేనే ప్లానింగ్ శాఖకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమగ్ర కులాల సర్వే ఎటువంటి లోపాలు లేకుండా ప్లానింగ్ శాఖ పూర్తిగా ప్రయత్నించాలని కోరారు. ఎన్యూమరేటర్లు ఏ రోజు, ఏ ప్రాంత కుటుంబాలకు వెళ్లుతారో స్పష్టంగా ముందస్తు ఆ కుటుంబాలకు సమాచారం అందించే విధంగా సూపర్ వైజర్‌లు, పై అధికారులు ప్రయత్నించి, కనీసం ఒకరోజు ముందే ఆ సమాచారాన్ని అందించాలన్నారు. ప్రజలు కూడా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ సమాచారాన్ని అందిస్తేనే బిసిల అసలు సంఖ్య, విద్య, ఆర్థిక, సామాజిక, రంగాలలో ఉన్న వెనుకబాటుతనం తెలుస్తుందన్నారు. ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించిన వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచడానికి ప్లానింగ్ శాఖ, కలెక్టర్లు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్లానింగ్ శాఖ సేకరించిన ఈ సమాచారం బిసి కమిషన్‌కు అత్యంత కీలకమన్నారు. ఈ సమాచారాన్ని సమీక్షించి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు, సూచనలు గురించి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సమాచార సేకరణకు వచ్చే ఎన్యూమరేటర్లకు అన్ని విధాల సహకరించాలని కోరారు. ఎక్కడైనా ఏదైనా లోపాలుంటే వారు ఇచ్చిన సమాచారం దుర్వినియోగం అయ్యే పరిస్థితులు ఉంటే జిల్లా కలెక్టర్‌లకు కానీ, బిసి కమిషన్‌కు కానీ తెలియజేస్తే తగిన చర్యలు తీసుకుంటామని నిరంజన్ తెలిపారు.

యాదాద్రి కాదు.. యాదగిరి గుట్ట

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని కోరారు. గతంలో కొండపైన నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉండేదని గుర్తుచేశారు. భక్తులు కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి అయ్యేవిధంగా అధికారులు ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని చెప్పారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తిచేయాలన్నారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో యాదగిరిగుట్ట పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలు, అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలు రూపొందించుకొని రావాలని వైటిడిఎ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధి పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తి స్థాయి నివేదికను అందజేయాలని చెప్పారు.

ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్ రావు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

నిర్వహకులు జాగ్రత్త...

అనుమతులు తీసుకోండి.. లేదంటే కేసులు, జరిమానాలు..

అరవిల ఫామ్ హౌస్‌కు రూ. లక్ష జరిమానా..

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.కృష్ణప్రియ

ప్రజాపక్షం/హైదరాబాద్: రూ. కోట్ల ఖర్చు చేసి ఫామ్ హౌస్‌లు , కన్వెషన్లు, బంకెట్ హల్స్, క్లబ్బులు నిర్మాణాలు చేపడుతారు. రూ. లక్షలు ఖర్చు చేసి విందులు వినోదాలు చేసుకుంటారు. చేసుకుంటున్న ఫంక్షన్లకు పదిమందిని బంధువులను స్నహితులను, సన్నిహితులను పిలుచుకుంటారు. వచ్చిన వారందరికి కడుపునిండా పసందైన భోజనాలు, సుక్కా, ముక్కాలు ఏర్పాటు చేస్తారు. ఫంక్షన్స్ హాల్స్ డేకరేషన్ వరకు ఎంతో ఖర్చులు పెడుతారు కాని.. ఫంక్షన్లలో మద్యం వినియోగానికి ఎక్సైజ్ నుంచి మాత్రం అనుమతులు మాత్రం తీసుకోకుండా తనిఖీల్లో పట్టుబడుతూ పరువు మర్యాదాలకు భంగం వాటిల్లే పనులు చేస్తుంటారు.ఫంక్షన్ నిర్వహించుకునే నిర్వహకులకు తెలియక పోయిన కనీసం ఫంక్షన్ హాల్ నిర్వాహకులు కూడ పప్పులో కాలేస్తూ ఎక్సైజ్ శాఖ వేసే జరిమానాలకు నోటీసులు అందుకుంటూ ఉంటారు. హైదారాబాద్,రంగారెడ్డి జిల్లాల్లోను, చేవేళ్ల లాంటి పరిసరా ప్రాంతాల్లో వందల కొద్ది బంకెట్ హల్స్, కన్వేషన్లు, క్లబ్ హౌజులు, ఫామ్ హౌస్ లు, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. వీటిల్లో నిత్యం ఏదో పార్టీ జరుగుతుంటుంది. మద్యం పార్టీ జరుగుతున్నప్పుడు వీధిగా ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని అధికారులు ఎన్నిమార్లు చెప్పిన అందరు పెడ చేవిన పెడుతుంటారు. పార్టీలు జరుగుతున్న సంఘటన స్థలాల్లో ఎక్సైజ్ అనుమతులు లేకుండా మందు పార్టీల నిర్వాహణతో పాటు, నాన్డ్యూటిపెయిడ్ లిక్కర్ను వినియోగిస్తూ ఉంటారు. ఇలాంటి నేరాలపై జరిమానాలు, కేసులు నమోదావుతాయని తెలిసిన పోరుగింటి పుల్లకూర రుచి అన్నట్లుగా అనుమతులు లేకుండా నిర్వాహణపై కేసులు నమోదు జరిమానాలు విధించుకుంటారు. ఇదే తీరులో చేవేళ్లలో అరవిల ఫామ్ హౌస్ గత సంవత్సరం అనుమతి లేకుండా పట్టుబడిన ఇద్దరు ఫామ్ హౌస్ యజమానులను తొలి తప్పుగా తహశీల్దార్ ముందు బౌండోవర్ అయ్యారు. రెండు రోజుల క్రితం ఇదే ఫామ్ హౌస్ లో అనుమతి లేకుండా మద్యాన్ని వినియోగానికి అనుమతి లేకుండా నిర్వహించి బుక్కయ్యారు. అరవిల ఫామ్ హౌస్ యజమానులు ఇద్దరిపై రూ. లక్ష జరిమానా విధించారు. ఇక నుంచి అనుమతి లేకుండా పార్టీల్లో అనుమతులు తీసుకోకుండా మద్యాన్ని వినియోగిస్తే నిర్వాహకులతో పాటు ఫామ్ హౌస్ యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ అధికారులు చెప్పుతున్నారు. ఒక్క శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలోనే 3 బంకేట్ హల్స్, 31 కన్వేషన్లు,3 క్లబ్ హౌజ్లు, 90 ఫామ్ హౌస్ లు, 65 ఫంక్షన్ హాల్స్, నాలుగు హోటళ్లు, 24 రీసాట్స్ ఉన్నాయి. ఇలా హైదారాబాద్ చుట్టు వందల సంఖ్యలో ఉన్నాయి.

అనుమతులు తప్పని సరి... కృష్ణప్రియ

ఫామ్ హౌస్ లు ఫంక్షన్ హాల్స్ , క్లబ్ హౌజులు, కన్వేషన్లు, రీసాట్స్‌ల్లో ఎవ్వరు మద్యం పార్టీ నిర్వహణ తలపెట్టిన ఎక్సైజ్ నుంచి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.కృష్ణప్రియ తెలిపారు.నిర్వాహకులు మరిచి పోయిన ఫంక్షన్ హాల్ నిర్వహకులైన అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. లేని పక్షంలో ఫంక్షన్ హాల్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయదం, జరిమానాలు విధించడంతో పాటు ఫంక్షన్ హాల్స్‌ను బ్లాక్ లిస్టులో పెడుతాం. మద్యం పార్టీల్లో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ వాడిన కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు.

బిజెపి యత్నం

(మొదటి పేజీ తరువాయి)

'వనవాసీ'లుగా పిలుస్తుండగా, భూమి, అడవి, నీరు వంటివి కాషాయపార్టీ, ఆర్ఎస్ఎస్, కోటీశ్వరులకు చెందినదిగా బిజెపి విశ్వసిస్తుందని దుయ్యబట్టారు. అభివృద్ధి పేరిట గిరిజనుల భూమిని బిజెపి లాక్కుంటున్నదని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక క్రమపద్ధతిలో రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, ఇండియా కూటమి మాత్రం దానిని పరిరక్షించేందుకు అన్ని ప్రయత్నాలూ సాగిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేస్తామని, రిజర్వేషన్లపై 50 శాతం ఉన్న పరిమితిని ఎత్తివేస్తామన్నారు. జార్ఖండ్‌లో అధికారంలోకి రాగానే ఎస్‌టిలకు 26 శాతంగా ఉన్న రిజర్వేషన్‌ను 28 శాతానికి, ఎస్‌సిలకు 10 శాతం కోటాను 12 శాతానికి ఒబిసిలకు 14 శాతం నుంచి 27 శాతానికి రిజర్వేషన్లు పెంచుతామని హామీనిచ్చారు. దేశ సంపద, వివిధ సంస్థల్లో గిరిజనులు, దళితులు, ఒబిసిల ప్రాతనిధ్యాన్ని గుర్తించేందుకు కుల గణన తప్పనిసరి అని రాహుల్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని తాను పార్లమెంట్‌లో లేవనెత్తినప్పుడు ప్రధాని మోడీ మౌనంగా ఉన్నారని, ఆ తరువాత రాహుల్‌గాంధీ దేశాన్ని విభజించాలని చూస్తున్నారని ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడులైన తరువాత రాహుల్‌గాంధీ రాష్ట్రంలో పర్యటించడం ఇది రెండవసారి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఈనెల 13, 20న రెండు విడతల్లో జరగనున్నాయి.

మణిపూర్‌ను తగులబెట్టిన బిజెపి

కాగా, లోహర్దగలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ మణిపూర్‌లను బిజెపి తగులబెట్టిందన్నారు. దేశ ప్రజలను మతాల వారీగా విడగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. కాషాయపార్టీ దేశంలోని 90 శాతమందికి హక్కులు, ప్రయోజనాలను దూ

పేదలు, కష్టజీవులు, కార్మికుల పార్టీ సిపిఐ

త్యాగాలతో నిర్మితమైన సిపిఐకి ఎదురు లేదు

ప్రజా బలంతో వందేళ్లు మనగలిగాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని

500 మంది సిపిఐలో చేరిక

ప్రజాపక్షం/భద్రాచలం : పేద ప్రజలు, కష్టజీవులు, కార్మికులు, కర్షకుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్రజెండా పార్టీకి ఎదురు లేదని, మరో వందేళ్లపాటు చెక్కుచెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీ దేవిపల్లి, చంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ గ్రామాలు, బస్తీల నుండి వివిధ పార్టీల్లో, ప్రజా సంఘాల్లో, సామాజిక సంఘాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్రజెండా కప్పిన ఆయన పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని, మరో వందేళ్లయినా చెక్కుచెదరకుండా ప్రజా క్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితమైంది కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు.

కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమే అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పటిష్టత కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధే అంతిమ లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు చెప్పారు. వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రతినిధులు, నాయకులు చల్లా శకుంతల, చల్లా భాస్కర్, మోహన్ రావు, ఇమ్రాన్, జమాల్, తేజా, శశి, యాకూబ్ పాషా, జమీల్, బానోత్ పద్మ, వడ్లూరి రాజారామ్, రమాదేవి, వీరన్న, సురేష్, భావ్ సింగ్, బోడ శ్రీను, జబ్బర్ సింగ్, కొత్తూరు నారాయణ, కట్టనాగయ్య, పులిచెర్ల విశ్వనాథం, సడియం వెంకన్న నేతృత్వంలో 500 కుటుంబాలు సిపిఐలో చేరాయి.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా ధన్రు, జి.వీరస్వామి, వంగ వెంకట్, గెద్దాడ నగేష్, జక్కుల రాములు, ధనలక్ష్మి , కౌన్సిలర్లు యూసఫ్, ధర్మరాజు, బోయిన విజయ్‌కుమార్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 471 దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్ : మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 471 దరఖాస్తులు అందాయి. బిసి వెల్ఫేర్ శాఖకు సంబంధించి 156, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 87, విద్యుత్ శాఖకు సంబంధించి 75, రెవెన్యూపరమైన సమస్యలకు సంబంధించి 50, ప్రవాసి ప్రజా వాణికి సంబంధించి 04, ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

లక్ష్యాలను ఎందుకు సాధించడంలేదు?

బ్యాంకర్లపై మండిపడ్డ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : పిఎం విద్యారుణాలు గత యేడాది రూ.1200 కోట్లు అందించాలని లక్ష్యాన్ని విధించుకుంటే అధికారులు మాత్రం కేవలం రూ. 130 కోట్లు మాత్రమే అందజేశారని? ఇది చాలా తక్కువని అన్నారు. విద్యారుణాలు అందజేయడంలో విద్యార్థులకు ధృవపత్రాలని, ఇళ్లని, ష్యూరిటీలని, సిబిల్ స్కోర్‌లని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో కోటి జనాభా ఉందని, ఎడ్యుకేషనల్ హబ్‌గా ఉన్న ప్రాంతంలో ఎందుకు విద్యార్థులు రుణాలు తీసుకోలేకపోతున్నారు? మీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో దిశ అభివృద్ధి కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. దిశ కమిటీ చైర్మన్ హోదాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్‌తో పాటు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ వివిధ శాఖల అధికారులు, దిశ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ మిషన్, ఎల్‌ఎండి (లీడ్ బ్యాంక్‌స్ట్రిక్ట్ మేనేజర్) అన్ని బ్యాంకుల్లో ముద్ర లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్, ఎంఎస్‌ఎంఇలపై సమీక్షించారు. నగరంలో రైల్వేస్, ఎలక్ట్రిసిటీ, నేషనల్ హైవేస్, బ్రిడ్జిల నిర్మాణంతో పాటు తదితర విషయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను, పథకాలను అమలు చేస్తుండగా లక్ష్యాన్ని చేరుకోవడంలో ఇబ్బందులు ఏమిటని కిషన్‌రెడ్డి నిలదీశారు. పిఎం ముద్ర రుణాల కింద 1,16,198 మందికి రుణాలు అందజేశామన్నారు. ముద్రా రుణాల సమస్య ఉన్నదని కలెక్టర్ వివరించారు. అధికారులు, బ్యాంకర్లకు మధ్య ఉన్న సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఏ బ్యాంకు ముద్ర ఎన్ని రుణాలు అందజేసిందనే డేటా రిపోర్టును ఇవ్వాలని కేంద్రమంత్రి అన్నారు. కరోనా ఎఫెక్ట్ తగ్గాక ముద్ర రుణాలు పెరగాలే గాని ఎందుకు తగ్గాయని ప్రశ్నించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుంటే బ్యాంకర్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కెసిఆర్

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు బిఆర్ఎస్ పోరాటం : మాజీ మంత్రి హరీష్‌రావు

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిఎం రేవంత్‌రెడ్డి మాజీ సిఎం కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేసి కెసిఆర్‌ను మర్చిపోయేలా చేస్తానని అంటున్నాడని.. ఈ భూమి ఉన్నంత కాలం కెసిఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీని, తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన కెసిఆర్‌ను ప్రజలు మర్చిపోరన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి కెసిఆర్ కట్టిన యాదాద్రిలోనే జన్మదినం జరుపుకున్నారని ఎద్దేవా చేశారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సిఎంఆర్ఎఫ్ సాయం కింద 237 మందికి 54.50 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ హరీష్‌రావు మాట్లాడుతూ మూసీ సుందరీకరణలో భాగంగా మంచినీళ్లను సైతం కెసిఆర్ కట్టిన కాళేశ్వరం నుండి మూసీకి తరలించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. అసలు కెసిఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా? తెలంగాణ రాకుంటే నీవు సిఎం అయ్యేవాడివా అని ప్రశ్నించారు. కెసిఆర్ ఉన్నప్పుడు నాట్లుపడక ముందే రైతుబంధు పడేది ఇప్పుడు పంట చేతికొచ్చినా రైతుబంధు రాలేదన్నారు. బిఆర్ఎస్ నేతలు మారెడ్డి రవీందర్‌రెడ్డి, వేలేటి రాధకిషన్‌శర్మ,పాల సాయిరాం, జాప శ్రీకాంత్‌రెడ్డి,గుండు భూపేశ్,కాముని శ్రీనివాస్, ఎడ్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి వార్షిక పరీక్ష ఫీజు చివరి తేది ఈనెల 18వ వరకు

ప్రజాపక్షం/హైదరాబాద్: పదో తరగతి వార్షిక పరీక్ష ఫీజును ఈనెల 18వ తేదీ వరకు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు శుక్రవారం వెల్లడించారు. రూ.50ల ఆలస్య రుసుముతో డిసెంబర్ 2వ తేదీ వరకు, రూ. 200ల ఆలస్య రుసుముతో డిసెంబర్ 12, రూ.500ల ఆలస్య రుసుముతో డిసెంబర్ 21వ తేదీ వరకు ఫీజులను చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశాన్ని కల్పించినట్టు పరీక్షల విభాగం తెలిపింది.

ప్రతికుటుంబం 'అవసరాల' కోసమే సమగ్ర సర్వే

దేశానికి రోల్‌మోడల్‌గా నిలవనున్న కులగణన

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : రాష్ట్రంలోని ప్రతి కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవసరాలను గుర్తించడం కోసం సమగ్ర సర్వేను చేపట్టినట్టు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి పంచాయతీపరిధిలోని కోటనారాయపురం గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే ప్రక్రియను ప్రారంభించారు. తొలుత షేక్ ఇస్మాయిల్ ఇంటికి వెళ్లి, సమగ్రసర్వేను అధికారులు ఏవిధంగా నిర్వహించారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు...ప్రతి కుటుంబం, వార్డు, గ్రామం, నియోజకవర్గం, జిల్లా సమగ్ర సర్వే చేపట్టివేతే, ఏ వర్గానికి ఏం కావాలో తెలుస్తుందని, ప్రభుత్వానికి ఆ దిశగా చర్యలకు అవకాశం కలుగుతుందన్నారు. సమగ్ర సర్వే మొక్కుబడిగా కాకుండా క్షుణ్ణంగానే చేయాలని అధికారులకు సూచించారు. 75 కాలంతో కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని, దీనివల్ల కులం, మతం అన్నదాని కంటే, సమాజంలో ప్రతి కుటుంబం పౌరునికి ఏ అవసరాలు ఉన్నాయో పూర్తిగా తెలుస్తుందన్నారు. అనంతరం ఎన్యుమరేటర్లకు మంత్రి సర్వేకిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికి సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, మండల ప్రత్యేక అధికారిణి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, నియోజకవర్గ అధికారి, అదనపు డిఆర్డీఓ నూరొవుద్దీన్, ఆర్‌డిఓ నర్సింహారావు, తహశీల్దార్ బి.రాంప్రసాద్, ఎంపిడిఒ కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, యువజన నాయకులు తమ్మినేని నవీన్, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, నాయకులు కందుకూరి వెంకటనారాయణ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు.

నేలకొండపల్లి : రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. మండలం లోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లిలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు సీతారాములు, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, వెనికె జానకిరామయ్య, శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కొమ్మూరి నరేష్, మార్తి కోటి, అంజిని, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్, వల్లాల రాధాకృష్ణ, మైశా శంకర్, బోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

నేను హైదరాబాద్‌లోనే ఉన్నా..

ఏజెన్సీలు ఎప్పుడైనా రావొచ్చు : కెటిఆర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావొచ్చని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్,ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని,వారి కోరితే సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్‌ను కూడా కట్ చేయిస్తామని ఆయన తన ట్విట్టర్(ఎక్స్)లో వేర్వేరు పోస్ట్‌లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తన అరెస్ట్ కోసం రేవంత్ రెడ్డి ఉవ్విళూరుతున్నారన్నారు.

'నల్లగొండ మూసీ' ప్రాంత రైతులను కలవడంలో ఆంతర్యం ఏమిటి ...?

మూసీ బాధితులు హైదరాబాద్‌లో ఉంటే, నల్లగొండ మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో సిఎం రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని కెటిఆర్ ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ,కాలిన కడుపులెక్కడ,సిఎం తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అని ఆయన ట్విట్టర్(ఎక్స్)లో పోస్ట్ చేశారు. మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుసుక్‌నగర్ ఢీలా పడిందన్నారు. తేలు మంత్రం రానోడు, పాము కాటుకు మంత్రం ఏసినట్టుగా పాలన తెలువని సిఎంకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకులలో మన్ను పోశారని ఆరోపించారు.

గురుకులాల్లో 'ఫుడ్ పాయిజన్' కాకుండా చర్యలు తీసుకోండి : హరీశ్‌రావు

ప్రజాపక్షం/హైదరాబాద్: గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వ తీరు మారడం లేదని, గురుకుల విద్యార్థుల కష్టాలు తీరడం లేదని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, గురుకులాలపై సమీక్ష నిర్వహించాలని, మరోసారి ఫుడ్ పాయిజన్ పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హరీశ్‌రావు తన ట్విట్టర్‌లో (ఎక్స్)లో పోస్ట్ చేశారు.

'సుంకిశాల ప్రాజెక్ట్ ఏజెన్సీ'ని ఎందుకు బ్లాక్ లిస్టులో పెట్టడంలేదు

ఎంఎల్ఎ వివేకానంద

ప్రజాపక్షం/హైదరాబాద్ : సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా లోపాలు జరిగితే, సదరు ఏజెన్సీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని బిఆర్ఎస్ ఎంఎల్ఎ కె.పి.వివేకానంద ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ఏజెన్సీని ఎందుకు బ్లాక్ లిస్ట్‌లో పెట్టడంలేదన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా కృష్ణారెడ్డి కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టేవరకు తాము రాజకీయ పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి చేసే అవినీతిని బయటపెడతామన్నారు. కులగణన సర్వే అంశంలో ఎటువంటి చర్చ లేదని, కులగణనలో అవసరంలేని సమాచారాన్ని అడుగుతున్నారని మండిపడ్డారు. తమపైన కేసులు నమోదు చేస్తామని మంత్రులు చెబుతున్నారని, ఆ కేసులకు బిఆర్ఎస్ భయపడబోదని తెలిపారు. బండి సంజయ్ తాను ఒక కేంద్ర మంత్రి అనే సోయి మర్చిపోయారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.

'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' భవనాల నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) శుక్రవారం శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట నెట్ జీరో వ్యాలీలో ఎంఈఐ ఎల్ డైరెక్టర్ రవి పి.రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జి.శివకుమార్ భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా రవి పి.రెడ్డి మాట్లాడుతూ ఈ స్కిల్ యూనివర్సిటీ భవన నిర్మాణ మొదటి దశ పనులను వచ్చే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి పూర్తి చేస్తామన్నారు. జి. శివకుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ భవనాలను జిరో కార్బన్ ఫుట్ ప్రింట్ ప్రమాణాలకు అనుగుణంగా, అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తామని తెలిపారు. ఒక్క ఎయిర్ కండిషనర్ కూడా వాడకుండా పూర్తిగా ఓపెన్ ఎయిర్ వ్యవస్థతో చక్కటి వెంటిలేషన్‌తో కూడిన భవనాలని నిర్మిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ మదన్ కుమార్, వెంకటేశ్వర్లు ఎంఇఐఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాధునిక క్లాస్ రూములు : భవన నిర్మాణానికి ఎంఇఐఎల్ సంస్థ రూ.200కోట్లు ఖర్చు చేయనుంది. ప్రపంచ స్థాయి అకాడమిక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్స్, లైబ్రరీ, ఆడిటోరియం, అత్యాధునిక క్లాస్ రూములు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలతో భవనాలను నిర్మించనున్నారు.

బిజెపి, బిఆర్ఎస్ నేతలవి అసత్య ప్రచారాలు

కులగణనతో సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

'బిసి కులగణన చైతన్య గీతం' సిడిని ఆవిష్కరించిన జాజుల శ్రీనివాస్‌గౌడ్

ప్రజాపక్షం/ఖైరతాబాద్/హైదరాబాద్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సమగ్ర కులగణన సర్వేకు సహకరించి, విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. కులగణనపై బిజెపి, బిఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు. కులగణనతో సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధంలేదని ప్రభుత్వం స్పష్టం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఒక యజ్ఞంలా జరిగే కులగణన సర్వేలో ప్రజలంతా తమ కులం పేరు గౌరవంగా చెప్పాలని, ఎవరికీ భయపడవద్దని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రచయిత కోదాటి శ్రీను రచించిన 'బిసి కులగణన చైతన్య గీతం' సిడిని జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు అనవసరంగా కులగణనపై రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. బిఆర్ఎస్, బిజెపిలు కులగణనపై తమ వైఖరి, రాజకీయ విధానాన్ని ప్రకటించకొంటే భవిష్యత్తులో బిసి వ్యతిరేక పార్టీలుగా చరిత్రలో నిలిచిపోవడం ఖాయమన్నారు. కెసిఆర్ కులగణనపై నోరు విప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సామాజిక బాధ్యత లేదని, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపి డికె అరుణ, బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డిలు కులగణన ప్రక్రియను అడ్డుకొనే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల్లో అపోహలు సృష్టిస్తూ కులగణనను అడ్డుకొంటే బిసిల ఆగ్రహానికి మాడిమసై పోతారని హెచ్చరించారు. ఈ సర్వేలో ఆర్థిక, ఉద్యోగ, విద్య తదితర 56 ప్రశ్నలు అనుబంధం ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో బిసి కుల సంఘాల జెఎసి రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మ, నేతలు ఐలి వెంకన్న గౌడ్, జాజుల లింగంగౌడ్, బూడిద మల్లికార్జున యాదవ్, సింగం నగేశ్, మహిళా విభాగం అటీ తారకేశ్వరి, సమత యాదవ్, సుజాత, వెంకటేష్ గౌడ్, పానుగంటి విజయ్, గౌతమి మీనా సాయి పవన్, శ్రీకాంత్, రేణుక పాల్గొన్నారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయాల్సిందే

హైకోర్టులో బీఆర్ఎస్ వాదనలు

హైదరాబాద్ : ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై దాఖలైన కేసులో చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలని కోరడం లేదని, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం స్పీకర్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా ఫిరాయింపు కేసుల్ని విచారిస్తారు కాబట్టి ట్రిబ్యునల్ చైర్మన్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నట్లు బీఆర్ఎస్ తరఫున సీనియర్ అడ్వొకేట్ గండ్ర మోహన్‌రావు శుక్రవారం హైకోర్టులో వాదించారు.

శాసనసభ వ్యవహారాల సభకు అధిపతి హోదాలో పార్టీ ఫిరాయింపుల పిటిషన్లపై స్పీకర్ విచారణ చేయబోరన్నారు. పదో షెడ్యూల్ ప్రకారం స్పీకర్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా వ్యవహరిస్తారని, ట్రిబ్యునల్ అనేది న్యాయ వ్యవహారాల పరిధిలోకి వస్తుందన్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ మేరకు ట్రిబ్యునల్‌కు చైర్మన్‌ని రాజ్యాంగ ధర్మాసనాలైన హైకోర్టు/సుప్రీం కోర్టు ఆదేశాలు / ఉత్తర్వులు / తీర్పులు ఇవ్వొచ్చునని చెప్పారు. ఈ క్రమంలో ట్రిబ్యునల్ చైర్మన్ హోదాలో విధులు నిర్వహించే స్పీకర్‌కు ఉత్తర్వులు ఇవ్వొచ్చునని చెప్పారు. గతంలో సింగిల్ జడ్జి వెలువరించిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్పూర్), తెల్లం వెంకట్రావు (కొత్తగూడెం)లపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేంద్ప బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, దానంపై బిజెపి పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా వేసిన పిటిషన్లపై సింగిల్ జడ్జి గతంలో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు రెండు అప్పీల్ పిటిషన్లను దాఖలు చేశారు. వీటిని చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావు డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పిటిషన్ల విచారణ షెడ్యూల్‌ను ఖరారు చేయాలని, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు చేసిన పిటిషనర్ల ఫైళ్లను స్పీకర్ ముందుంచాలని సింగిల్ జడ్జి తీర్పును అసెంబ్లీ కార్యదర్శి సవాల్ చేయడం చెల్లదన్నారు. స్పీకర్ ముందు ఫైళ్లు ఉంచాలనే ఆదేశాల్ని అమలు చేయాల్సిన అసెంబ్లీ కార్యదర్శి ఆ తీర్పును సవాల్ చేసే అధికారం, స్థాయి లేదన్నారు. ప్రజల డబ్బుతో విధులు నిర్వహిస్తున్న అధికారికి కోర్టు తీర్పును సవాలు చేసే అధికారం ఉండదన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్ల విచారణ షెడ్యూల్ను ఖరారు చేయాల్సింది స్పీకరని గుర్తు చేశారు. స్పీకర్ తన ముందున్న కోర్టు ఉత్తర్వులను అమలు చేయడమో లేదో తేల్చుకోవాలని, స్పీకర్ చేయాల్సిన విధులను అసెంబ్లీ కార్యదర్శి సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేయడం చట్ట వ్యతిరేకమన్నారు. కోర్టు సమయం ముగియడంతో విచారణ ఈ నెల 11వ తేదీకి వాయిదా పడింది.

ఆసుపత్రులపై డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు

ప్రజాపక్షం/హైదరాబాద్ : చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన హైదరాబాద్‌లోని పలు ఆసుపత్రులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు శుక్రవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అనుమతి లేకుండా నిల్వ చేసిన నార్కొటిక్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. అక్రమంగా మందులు నిల్వ చేసి అమ్ముతున్నారని ముందస్తు సమాచారం అందుకున్న డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి పలు ఆసుపత్రులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చాంద్రాయణగుట్టలోని బకోబన్ హస్పిటల్, వారాసిగూడలోని బిబికె రెడ్డి హాస్పిటల్‌లో పెద్ద ఎత్తున మందుల అక్రమ నిల్వలు బయటపడ్డాయి. ఆసుపత్రి యాజమాన్యాలు ఎటువంటి అనుమతి లేకుండా పలు రకాల మందులను నిల్వ చేసి అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ జాయింట్ ఆపరేషన్ లో ఫెంటానిల్ , కెటామైన్ , మిడాజోలం ఇంజెక్షనతో పాటు నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోప

ఫోకస్

సైన్స్

'అపోఫిస్' కోసం అన్వేషణ

ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న 'అపోఫిస్' గ్రహశకలాన్ని అన్వేషించేందుకు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఇఎస్ఎ) సన్నాహాలు ప్రారంభించింది. ర్యాపిడ్ అపోఫిన్ మిషన్ ఫర్ స్పేస్ సేఫ్టీ (రామ్సెస్) పేరుతో ఓ మిషన్‌ను చేపట్టింది. అధికారికంగా 99942గా పిలిచే అపోఫిస్ 2004లోనే ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు. 2029 ఫిబ్రవరిలో ఈ గ్రహశకలం భూమి దిశగా వస్తుంది. మనకు సుమారు 19,794 మైళ్ల (31,860 కిలోమీటర్లు) దూరం నుంచి 2029 ఏప్రిల్ 13న వెళ్లిపోతుంది. సుమారు 340 మీటర్లు (1,115 అడుగులు) వ్యాసం కలిగిన 'అపోఫిస్' భూమిని తాకే అవకాశం చాలా తక్కువని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే, దాని దిశను, వేగాన్ని అంచనా వేయడానికి, ఒకవేళ భూమిని ఢీకొనే అవకాశం ఉంటే, భారీ ప్రమాదాన్ని నివారించడానికి ప్రయత్నించనున్నట్టు ఇఎస్ఎ ప్రకటించింది. అందుకే, అపోఫిస్ కోసం అన్వేషణను మొదలు పెట్టింది. సౌర వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి అక్కడ మిగిలిపోయిన గ్రహాల అవశేషాలు లేదా గ్రహాల నుంచి విడిపోయిన భాగాలను గ్రహశకలాలుగా పేర్కొంటారు. వీటిలో కొన్ని భూమికి దగ్గరగా ఉంటాయి. ఇప్పటి వరకూ 35000 కంటే ఎక్కువ గ్రహశకలాలు భూమికి సమీపంలో ఉన్నాయని అంచనా. వీటిలో కనీస 2,300 శకలాలు చాలా పెద్దవి. పొరపాటున భూగోళాన్ని ఢీకొంటే ప్రమాదం తీవ్రంగా ఉంటుంది. అందుకే ఇఎస్ఎ అంతరిక్ష భద్రతకు ప్రాధాన్యమిస్తూ, అపోఫిస్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. గ్రహశకాలను గుర్తించడానికి, వాటి గమనాన్ని పరిశీలించడానికి అత్యంత శక్తివంతమైన టెలిస్కోప్‌లను ఖగోళ శాస్త్రవేత్తలు ఉపయోగిస్తారు. గ్రహశకలాలను గుర్తించినంత మాత్రాన సరిపోదు. ఒకవేళ అవి భూమిని ఢీకొనే అవకాశం ఉంటే, వాటిని దిశను మార్చే ప్రయత్నం చేయాలి. రామ్సెస్ ముందున్న లక్ష్యం. దీనిని ఏ విధంగా పూర్తి చేస్తుందో చూడాలి.

అంగారక గ్రహంపై విస్తారమైన సముద్ర ఆనవాళ్లు!



చైనాకు చెందిన జురాంగ్ రోవర్ అంగారక అగహంపై విస్తారమైన సముద్రపు ఆనవాళ్లను కనుగొంది. ఒకప్పుడు అక్కడ నీటి వనరలు ఉండేవన్న శాస్త్రవేత్తల అంచనాలను ఈ కొత్త ఆధారాలు రుజువు చేస్తున్నాయి. 2021లో అంగారక గ్రహం ఉత్తరార్ధ గోళం ఉటోపియా లోని మైదానంలో దిగిన జురాంగ్ రోవర్ ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నది. ఎప్పటికప్పుడు విలువైన సమాచారాన్ని పంపుతున్నది. మార్స్ భౌగోళిక లక్షణాలను పరిశీలించడానికి, ఆ గ్రహం తీరుతెన్నులను అధ్యయనం చేయడానికి ఈ డేటా ఎంతగానో ఉపయోగపడుతున్నది. తాజాగా పంపిన ఛాయాచిత్రంలో, ఒకప్పుడు అక్కడ మహాసముద్రం ఉండేదని సూచించే బహుళ భౌగోళిక లక్షణాలను కనుగొన్నట్టు హాంకాంగ్ పాలిటెక్నిక్ విశ్వవిద్యాలయ అధ్యయన బృందం చీఫ్ బో వు వెల్లడించారు. అక్కడ శంఖాలు, బహుభుజి తొట్టెలు, ప్రవాహాల శిలాజాలాలు కనిపించాయని తెలిపారు. శంకువులను అగ్నిపర్వతాల అవశేషాలుగా అభిప్రాయపడ్డారు. చైనాకు చెందిన టియాన్వెన్ 1 ఆర్బిటర్, నాసాకు చెందిన మార్స్ రికనైసెన్స్ ఆర్బిటర్ ఇప్పటికే ఇచ్చిన సమాచారం ఆధారంగా మార్స్‌పై గతంలో నీటి ఉనికి ఉండేదని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. ఇప్పుడు జురాంగ్ రోవర్ అందించిన సమాచారం, ఆ భావనలకు మద్దతునిస్తున్నది. అక్కడి మహాసముద్రం సుమారు 3.4 బిలియన్ సంవత్సరాల క్రితం అద్భుశ్యమై ఉండవచ్చని శాస్త్రవేత్తల అభి

ఉపగ్రహం.. నవశకం...

అంతరిక్షంలోకి ఎన్నో దేశాలు... ఎన్నెన్నో ఉపగ్రహాలు పంపారు. పంపుతునే ఉన్నారు. అయితే, జపాన్ మిగతా దేశాలకు భిన్నంగా చేపట్టిన ప్రయోగం కొత్త శకానికి శ్రీకారం చుట్టింది. స్పేస్ఎక్స్ వ్యోమనౌకలో 'లిగ్నోశాట్' ప్రయోగం విజయవంతంగా అంతరక్షింలోకి పంపగలిగింది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'కు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ (ఫ్లోరిడా) నుంచి ప్రయోగించిన ఈ ఉపగ్రహాన్ని జపాన్ క్యోటో యూనివర్శిటీ (జెకెయు), జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజెన్సీ (జెఎఎక్స్ఎ) పర్యవేక్షించింది. ఇది చెక్కతో చేసిన ఉపగ్రహం కావడంతో, అందరి దృష్టిని ఆకర్షించింది. లాటిన్‌లో 'లిగ్నో' అంటే చెక్క అని అర్థం. ఆ పదంతోనే ఉపగ్రహానికి 'లిగ్నోశాట్' అన్న పేరును జపాన్ ఖరారు చేసింది.అంతరిక్షంలో చెక్కతో తయారు చేసిన ఉపగ్రహాలు ఏ విధంగా పని చేస్తాయో పరీక్షించడమే ఈ ప్రయోగ లక్ష్యం. జపాన్ శాస్త్రవేత్తల ప్రయత్నాలు సఫలమైతే, ఉపగ్రహ ప్రయోగాలు కొత్త రూపాన్ని సంతరించుకోవడం ఖాయం. ఈ ప్రాజెక్టులో జపనీస్ స్పేస్ షటిల్ వ్యోమగామి టకావో డోయి కీలక పాత్ర పోషించాడు. ఈనెల 5న ప్రయోగించిన లిగ్నోశాట్ ఆరు నెలల పాటు కక్షలో ఉంటుంది. అంతర్జాతీయ స్పేస్ సెంటర్ (ఐఎస్ఎస్) నుంచి దీని తీరుతెన్నులను పరిశీలిస్తారు. ఉపగ్రహ స్థలం, అక్కడి కఠినమైన పరిస్థితులను కలప ఏ విధంగా తట్టుకుంటుందనే అంశంపై డాటాను సేకరిస్తారు. ఇలాంటి చెక్క శాటిలైట్స్ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా, అంతరిక్షంలో తేమ లేకపోవడం వల్ల చెక్క కుళ్లిపోయే అవకాశం లేదు. ఆక్సిజన్ ఉండదు కాబట్టి, చెక్కను గడ్ధంకావడానికి ఆస్కారం అసలే లేదు. అంతేగాక, ఇది పర్యావరణానికి ఎలాంటి నష్టాన్ని కలిగించదు. ఈ చెక్క శాటిలైట్ తన రోదసీ కాలాన్ని పూర్తి చేసుకొని, తిరిగి భూమి వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు ఎలాంటి ప్రమాదాన్ని వాటిల్ల చేయకుండా కాలిపోతుంది. సాంప్రదాయ ఉపగ్రహాలతో లేని ఒక గొప్ప ప్రయోజనంగా దీనిని పేర్కోవాలి. సాధారణ శాటిలైట్లు భూమి వాతావరణంలోకి ప్రవేశించి పేలిపోయినప్పుడు లేదా వచ్చిన్నమైనప్పుడు హానికరమైన లోహ కణాలను విడుదల చేస్తాయి. లిగ్నోశాట్ వల్ల అలాంటి సమస్య ఉత్పన్నం కాదు. అంతేగాక, తకావో డోయి చెట్లు నాటటం వల్ల చంద్రుడిపై లేదా అంగారక గ్రహంపై కలప గృహాలను నిర్మించే అవకాశాలను పరిశీలించేందుకు వీలుంటుంది. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యం దిశగా లిగ్నోశాట్ తొలి అడుగు వేసింది. దీని పనితీరుపై తదుపరి ప్రయోగాలు ఆధారపడి ఉంటాయి.



బ్లాక్‌హోల్స్ అసాధారణ ప్రవర్తన!

ఉత్తర ఐర్లాండ్‌లోని క్వీన్స్ యూనివర్శిటీ ఖగోళ శాస్త్రవేత్తల బృందం బ్లాక్‌హోల్స్ అసాధారణ ప్రవర్తనను గురించింది. ఆ బృందం విడుదల చేసిన నివేదికను అనుసరించి, రెండు బ్లాక్‌హోల్స్ తీరుతెన్నులు, అనేక సంప్రదాయ సిద్ధాంతాలను ప్రశ్నించేవిగా ఉన్నాయి. విభిన్న విశ్వ సంఘటనలలో అనేక నక్షత్రాలను రెండు కాలరంధ్రాలు మింగివేయడం నుంచి అరుదైన ట్రిపుల్ వ్యవస్థ వరకూ పలు సిద్ధాంతాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఏర్పడుతున్నది. శాస్త్రవేత్తలు కనిపెట్టిన రెండు బ్లాక్‌హోల్స్‌లో మొదటిదానిని 'సీరియల్ కిల్లర్'గా పేర్కోవచ్చు. సుమారు ఐదేళ్ల కాలంలో ఇది రెండో నక్షత్రాన్ని మింగేందుకు సిద్ధమైంది. కాగా, మరొ బ్లాక్‌హోల్‌ను ట్రిపుల్ సిస్టమ్ వి404 సిగ్నిలో భాగంగా పేర్కొంటున్నారు. ఇది నక్షత్రాల పుట్టుకకు మార్గాలను సుగమమం చేస్తుంది. మరో విధంగా చెప్పాలంటే, ఈ రెండు బ్లాక్‌హోల్స్ పరస్పర విరుద్ధమైన ప్రవర్తనతో ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. భూమి నుంచి 215 మిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఈ రెండు బ్లాక్‌హోల్స్ ఉన్నాయని గుర్తించిన ఖగోళ శాస్త్రవేత్తల బృందం, వాటిలో ఒకటి ఐదేళ్ల క్రితం ప్రకాశవంతమైన మంటలతో కనిపించింది. అంటే, ఒక నక్షత్రాన్ని ఆ కాలరంధ్రం అమాంతం మింగేసింది. మొదట గురుత్వాకర్షణ శక్తులు విస్తరించి నక్షత్రాన్ని విభజిస్తాయి. దాని అవశేషాలలో కొంత భాగాన్ని బ్లాక్‌హోల్ చుట్టూ వదలి, మిగిలిన వాటిని అంతరిక్షంలోకి వెళతాయి. ఈ ప్రక్రియను టైడల్ డిస్రప్షన్ ఈవెంట్ లేదా ఎటి 1910క్యుఐఎక్స్‌గా పిలుస్తారు. ఈ ప్రభావంతోనే మరో నక్షత్రం కూడా అదే బ్లాక్‌హోల్ సమీపానికి వెళుతున్న వైనాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు, అది కూడా అంతరార్థమవుతుందని నిర్ధారణకు వచ్చారు. కాగా, మరో బ్లాక్‌హోల్ శక్తివంతమైన గురుత్వాకర్షణతో నక్షత్రాన్ని చీల్చే ప్రయత్నం చేయడం లేదు. పైగా కొత్త నక్షత్ర ఆవిర్భావానికి ఊతమిస్తున్నది. రెండు బ్లాక్‌హోల్స్ వేరువేరు రీతుల్లో ప్రవర్తించడం, ఇప్పటి వరకూ వీటి తీరుతెన్నులపై ఉన్న సిద్ధాంతాలు, అధ్యాయనాలను మరోసారి సరిచూసుకోవాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నదికల్పిస్తున్నది.



పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలీ రేట్లు : ఎఐటియుసి డిమాండ్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని ఎఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ గౌస్ డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హమాలీ వర్కర్స్‌తో కలిసి ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో కూలీ రేట్లు పెంచకుండా హోల్ సేల్ వ్యాపారులు కాలయాపన చేస్తూ హమాలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హమాలీలకు కూలీరేట్లు పెంచాలని హోల్‌సేల్ వ్యాపారులకు, లేబర్ అధికారులకు పలు సందర్భాలలో వినతిపత్రాలు ఇచ్చినా స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో కూలీరేట్ల పెంపుదలకు సహకరించాలని ఆయన కోరారు. హోల్ సేల్ వ్యాపారులు తమ నిర్లక్ష్యాన్ని వీడి హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మ య్య, గడ్డం రాంచందర్, బండారి రవీందర్, గాలిపెల్లి సతీష్, ఆవుల ఐలయ్య, జాని మియా, గొర్రె రాజయ్య పాల్గొన్నారు.

గని కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ఎఐటియుసి అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియా కెటికె 5, ఇంక్లైన్ గని ఆవరణలో గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎఐటియుసి గని ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు అర్ధనగ్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గత ఆరు నెలల కాలం నుంచి మెయిన్ రైడింగ్ వన్ సిమ్ సంబంధించిన పొడిగింపు విషయంలో అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. అనేక సందర్భాలలో మైన్స్ కమిటీ సమావేశాలలో కూడా విన్నవించుకున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదన్నారు. కార్మికులు వన్ సిమ్ నడుచుకుంటూ పోవడం అక్కడ విధులు నిర్వహించి తిరిగి నడుచుకుంటూ రావడం వల్ల కార్మికులు అలసిపోతున్నారన్నారు. కార్మికుల సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం కృషిచేయాలని ఎఐటియుసి గని ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి కోరారు. ఈ సందర్భంగా గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. వెంటనే కెటికె 5, ఇంక్లైన్ గని ఆవరణలో మరమ్మతులు చేపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యు.కుమారస్వామి, ఎన్.నాగేంద్రబాబు, ఎన్.సత్తి, పి.నారాయణమూర్తి, వై.ప్రకాష్, కే.తిరుపతిరెడ్డి, టి.శ్రీనివాస్, టి.రమేష్, శ్రీకాంత్, అఖిల్, జి.శ్రీనివాస్, రామన్న చందు, కూరపాటి శ్రీను, అరుణ్, మోతిలాల్, వి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించండి

కలెక్టరేట్ ఎదుట ఎఐటియుసి ధర్నా

ప్రజాపక్షం/భద్రాచలం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో రెండో ఎఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న వారు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని, వారిపై వేదింపులు నానాటికీ పెరిగిపోతున్నాయిని, ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ 2వ ఎఎన్ఎంలు విధి నిర్వహణలో భాగంగా ప్రతీ నెలా 5 గర్భిణీల నమోదు లేకుంటే అధికారులు మెమోలు జారీ చేస్తూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా కష్టపడి పనిచేసే 2వ ఎఎన్ఎంలకు రెండేళ్లుగా ఎవిడి బిల్స్ అందడం లేదని, వారి శ్రమను మెడికల్ అధికారులు వారి శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి ఏజెన్సి ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గ్రామాల్లో సరైన రహదారి సౌకర్యాలు లేకున్నప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారని, రవాణా ఖర్చులు సొంతగా పెట్టుకుని పనులు చేస్తుంటూ టిఎలు ఇవ్వడం లేదన్నారు. వీటికి తోడు అదనపు పనులైన ఒపి డ్యూటీలు, ఆన్ లైన్, ఆఫ్‌లైన్ పనులు చేయిస్తున్నారన్నారు., మెడికల్ అధికారులు కాంట్రాక్ట్ విధుల్లో ఉన్న వారికి ఎక్కువగా డ్యూటీలు వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదింపులు ఆగాలని, పనిభారం తగ్గించాలని, ఒపి డ్యూటీలు రద్దు చేయాలని, ఎవిడి బిల్లులు ఇవ్వాలని, యూనిఫాం అలెవెన్సుతో పాటు కొత్త ట్యాబ్‌లు ఇవ్వాలని, సిఎల్ 35పై సరైన క్లారిటీ ఇవ్వాలని, ఏడు నెలల పెండింగ్ పిఆర్ఎస్ తక్షణమే విడుదల చేయాలని, రెగ్యులర్ చేయాలని, బదిలీలకు వెసులుబాటు కల్పించాలని, ఉద్యోగులకు ఇచ్చిన డిఏను వీరికి కూడా ఇవ్వాలని, రవాణా భత్యం చెల్లించాలని, నెట్‌బిల్స్, జిరాక్స్ బిల్స్ ఇవ్వాలని, వేతన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి భాస్కర్‌నాయక్ ధర్నాకు వద్దకు చేరుకుని వారితో చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదికలు పంపుతానన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లిఖార్జున్, ఎండి యూసఫ్, బానోత్ ప్రియాంక, పార్వతి, బాలనాగమ్మ, పద్మజ, ఇందిర, అరుణ, సుమలత, రాములమ్మ, జ్యోతి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

జిపి కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : ఎఐటియుసి

ప్రజాపక్షం/ఖమ్మంఅర్బన్ : గ్రామంపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది పెండింగ్ జీతాలు, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతో ప్రభుత్వం విఫలమైందని ఖమ్మం జిల్లా గ్రామపంచాయతీవర్కర్స్ యూనియన్ ఎఐటి యుసి జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య ఆరోపించారు. శుక్రవారం ఖమ్మంనగరంలోని పంచాయతరాజ్ కార్యాలయంలో డిపిఒ ఆశాలతకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి 5నెలలుగా జీతాలు రావడం లేదన్నారు. దీంతో రెక్కాడితేకాని డొక్కాడని కార్మికుల జీవితాలు దుర్భరస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వారి సమస్యలను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చెన్నారావు, కృష్ణారెడ్డి, మహేష్, రాందాస్, మంగీలాల్, రాజగోపాల్, నాగేశ్వరారావు, సీతారాములు, శ్రీనివాస్, మధు, విజయ్, శేఖర్, ఉపేంద్ర, రాజు, రామకృష్ణ, శ్రీనివాసరావు, జాన్, వెంకటేశ్వర్లు, కళావతి, రేణుకా, విజయ, వీరమ్మ పాల్గొన్నారు.

11న ఎఐటియుసి శిక్షణా తరగతులు

సంఘం జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/మిర్యాలగూడ : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఎఐటియుసి జిల్లా శిక్షణ తరగతులు ఈనెల 11న మిర్యాలగూడ నిర్వహిస్తున్నట్టు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. శక్రవారం పట్టణంలోని ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏర్పడిన మొదటి కార్మిక సంఘం ఎఐటియుసి అని, కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం సమరశీల పోరాటాలు నడుపుతుందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం సమూలంగా మార్చివేస్తూ పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకు అనుగుణంగా మారుస్తుందని ఆరోపించారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వ్యవస్థ రద్దు కోసం, కనీస వేతనాల హక్కుల కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలపై, రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంపొందించడం కోసం ఈనెల 11న మిర్యాలగూడలోని కరీం ఫంక్షన్‌హాల్‌లో జిల్లా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎండి.సయిద్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి డి.లింగానాయక్, ఏఐటీయూసీ డివిజన్ నాయకులు వలపట్ల వెంకన్న, ఎస్‌కె.రహీం, టోని, జాని, కిరణ్, ఉపేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు, కర్షకులకు నిరంతరం అండ

సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

ప్రజాపక్షం/నాంపల్లి : కార్మికులకు, కర్షకులకు నిరంతరం అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరాటాలు చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సామ్రాజవాదానికి పీడిత ప్రజల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసి స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామగ్రామన పార్టీ జెండాలు ఎగరవేయడంతో పాటు సభ్యత నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు రుణమాఫీ, రైతుబంధు లాంటి పథకాలతో పాటు ఎస్ఎల్బిసి, నక్కలగండి ప్రాజెక్టుల పూర్తికి నిధులను మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదిక మీద పూర్తి చేసేలా చర్యలు తీసుకొని సాగు, తాగు నీటిని అందించాలని కోరారు. మూసీ ప్రాజెక్ట్ ప్రక్షాళన హర్షించదగ్గ విషయమని దానిని ఉమ్మడి నల్లగొండ జిల్లా వరకు కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్సి వర్గీకరణ అమలు చేయాలని, ప్రభుత్వ నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను బహిరంగపరచాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి, సుదనబోయిన రమేష్, పల్లె సైదులు, నేతల రాజు, కోరే సత్తయ్య, గిరి స్వామి, మహేష్, రమేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

సిపిఐ రంగారెడ్డి జిల్లా పాలమాకుల జంగయ్య డిమాండ్

ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ సరూర్ నగర్ మండల సమావేశం ఎస్ఎడాంగే భవనంలో బోయపల్లి రాములుగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ సరూర్ నగర్ మండలంలో భూపోరాటం చేసి ఎంతోమంది బస్తీ ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. ప్రజలకు కోసం నిరంతరం పోరాటం చేసే సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కోరారు. అప్పటికి మండల స్థాయి సభ్యత్వం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ, ఎల్‌బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి, కందుల సుధాకర్, మహిళ సమాఖ్య మండల కార్యదర్శి కమలమ్మ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి శివ నాయక్, క్రాంతి, వినోద్, మదిలేటి, ఇదిరీస్ బాయ్, యాదగిరి, స్వామి, మీసాల స్వామి, ఎల్లమ్మ, రమణ, చంద్రశేఖర్, లక్ష్మి , సుమలత పాల్గొన్నారు.

అలీగఢ్ యూనివర్సిటీపై 1967 నాటి తీర్పు...

సుప్రీం విస్తృత ధర్మాసనం తిరస్కరణ

కేసు రెగ్యులర్ బెంచ్‌కి స్వాధీనం

న్యూఢిల్లీ : అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ (ఎం ఎంయు)ఎంత మాత్రం మైనారిటీ విశ్వవిద్యాల యంకాదంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం 1967లో ఇచ్చిన తీర్పును ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనం తిరస్కరించింది. 4:3 మెజారిటీతో ఈ తీ ర్పు చెప్పింది. అలీగఢ్ యూనివర్సిటీకి మైనారిటీ ప్రతిపత్తి ఇవ్వాలా? వద్దా? అనే విషయంపై తదుపరి తీర్పును రెగ్యులర్ బెంచ్‌కే అప్పగించాలని కూడా సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం నిర్ణయించింది. భారత ప్రధాన న్యాయమూర్తిగా శుక్రవారం పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ డి.వై.చంద్రచూడ్ చివరోజు ఈ కేసు తీర్పులో విస్తృత ధర్మాసనానికి నాయకత్వం వహించారు. కేంద్ర ప్రభుత్వ చట్టంకింద అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీని ఏర్పాటు చేశారుగనుక దానిని మైనారిటీ వర్గాలకు చెందిన విశ్వవిద్యాలయ సంస్థగా పరిగణించబోమని 1967లో ఐదుగురు సభ్యులుగల రాజ్యాంగ ధర్మాసనం చెప్పిన తీర్పును తాజాగా ఈ విస్తృత ధర్మాసనం తిరస్కరించింది. చంద్రచూడ్‌తోపాటు ఈధర్మాసనంలో జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ జె.బి.పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా 57 ఏళ్ళనాటి తీర్పును తోసిపుచ్చుతూ మెజారిటీ తీర్పు రా శారు. మిగిలిన ముగ్గురు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలు భిన్న కారణాలు చూపించి 1967 నాటి తీర్పును సమర్థించారు. ఈ కేసుకు సంబంధించిన రికార్డులన్నింటినీ రెగ్యులర్ బెంచ్ ముం దు ఉంచాలని ఈనెల 10న పదవీ విరమణ చేస్తు న్న జస్టిస్ చంద్రచూడ్ పరిపాలనా విభాగానికి ఆదేశించారు. తప్పనిసరిగా ఈ తీర్పులో పేర్కొన్న సూత్రాల ఆధారంగా అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ మైనారిటీ ప్రతిపత్తిని నిర్దేశించాలని చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆనాడు అజీజ్ బాషాకు కేంద్ర ప్రభుత్వానికీ మధ్య ఈ కేసులో వాద ప్రతివాదనలు జరిగాయి. అనేక దశాబ్దాలుగా ఈ విషయం పై వివాదం కొనసాగుతున్నది. ఈ విశ్వవిద్యాలయానికి ఉన్న మైనారిటీ ప్రతిపత్తిని సవాలు చేస్తూ బాషా పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై 1967లో ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ జరిపింది. ఈ యూనివర్సిటీని మైనారిటీయే తర విశ్వవిద్యాలయంగా తీర్పుచెప్పింది. తర్వాత 1981లో పార్లమెంటు ఒక సవరణ చట్టాన్ని ఆమోదించి ఈ విశ్వవిద్యాలయానికి మైనారిటీ హోదాను పునరుద్ధరించింది. దీంతో మరోసారి అలహాబాద్ హైకోర్టులో ఈ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ కేసు దాఖలై ంది. దీనిపై సుదీర్ఘ విచారణ అనంతరం 2006లో అలహాబాద్ హైకోర్టు పార్లమెంటు సవరణ చ ట్టాన్ని రద్దుచేసింది. కాంగ్రెస్‌పార్టీ ఈ తీర్పును వ్య తిరేకించింది. కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ సారథ్యం లో ఉన్న యుపిఎ సంకీర్ణ ప్రభుత్వం పిటిషన్ దాఖ లు చేయడంతో మళ్ళీ ఈ సమస్య న్యాయస్థానం ముందుకు వచ్చింది. ఆ తర్వాత కేంద్రంలో బిజెపి నాయకత్వంలో ఎన్‌డిఎ సంకీర్ణ కూటమి అధికారంలోకి వచ్చాక గతంలో యుపిఏ ప్రభుత్వం దా ఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కు తీసుకుంటున్నట్లు 2016లో సుప్రీంకోర్టుకు తెలియజేసింది. 1981 లో పార్లమెంటు చట్ట సవరణ ఆమోదం సమస్యపై ఈ కేసును సుప్రీంకోర్టు డివిజనల్ బెంచ్ 2019 ఫిబ్రవరి 12వ తేదీన తదుపరి విచారణ నిమిత్తం ఏడుగురు సభ్యులుగల విస్తృత ధర్మాసనానికి స్వాధీనం చేసింది. అప్పటినుండీ ఈ విచారణ కొనసాగుతున్నది. తాజాగా సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం 57ఏళ్ళనాటి తీర్పు రద్దుచేసి రికార్డులన్నీ కొత్త ధర్మాసనానికి స్వాధీనం చేయాలని మెజారిటీ తీర్పుద్వారా ఆదేశించింది. మెజారిటీ తీర్పు చెప్పిన నలుగురు న్యాయమూర్తులూ వేరువేరు అనుకూల అభి ప్రాయాలు వ్యక్తం చేశారని జస్టిస్ చంద్రచూడ్ తనతీర్పులో పేర్కొన్నారు. 1967 నా టి తీర్పును జస్టిస్ సూర్య కాంత్ సమర్థించారు. ఈ కేసు విచారణను ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనానికిఅప్పగించాలని సుప్రీం డివిజన్ బెంచ్ తీ సుకున్న నిర్ణయంసరైనది కాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జస్టిస్ దీపాంకర్ దత్తా కూడా ఆయనతో ఏకీభవిస్తూ, ఈవిధంగా విస్తృత ధర్మాసనానికి అ ప్పగించే నిర్ణయం తీసుకోవడం ప్రమాదకరమైన సంప్రదాయమని తనతీర్పులో విమర్శించారు. రాజ్యాంగంలో ఉన్న 145వ అధికరణలోని 5వ క్లాజు ప్రకారం,అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం ఎంతమాత్రం మైనారిటీకు చెందిన సంస్థ కాదని, దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని ఇదిస్పష్టంగా ఉందని జస్టిస్ దత్తా పేర్కొన్నా రు. అదేవిధంగా జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ కూడా ఆ ఇద్దరు న్యాయమూర్తుల అభిప్రాయాలను సమర్థించే విధంగా తీర్పురాశారు. ఒకమైనారిటీ సం స్థ లురాజ్యాంగంలో30వ అధికరణ ప్రకారంపాల నా హక్కులు పొందాలని పేర్కొన్నారు.చట్టానికి అ నుగుణంగా తానుతన వ్యక్తిగత తీర్పు రాశానన్నారు.

మైనారిటీ హక్కులకు సంపూర్ణ విజయం.. ఎఎంయు అధ్యాపకవర్గం

మైనారిటీ వర్గాల హక్కుల పరిరక్షణలో ఇది సం పూర్ణమైన సమగ్రవిజయమని అలీగఢ్ ముస్లి విశ్వవిద్యాలయం అధ్యాపకవర్గం పేర్కొంది. సుప్రీం కో ర్టు ఇచ్చిన తీర్పుపైఎఎంయు అధ్యాపకవర్గవ స్పందిస్తూ హర్షం ప్రకటి ంచింది. ఈ విశ్వవిద్యాలయ ఆవిర్భావం నాటి సూత్రాలను సుప్రీంకోర్టు తీర్పు పునరుద్ఘాటించిందని రాజ్యాంగ నిపుణుడు, ఎఎం యు మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఫై జాన్ ముస్తాఫా పిటిఐతో వ్యాఖ్యానించారు. ఇది సార్వత్రికంగా చూస్తే మైనారిటీల హక్కులకు సమగ్ర విజయమ ని, విశ్వవిద్యాలయపరంగా ప్రత్యేకించి మైనారిటీ హక్కులకు విజయమని అన్నారు. ఈ కేసు విచారణలో ఎఎంయు ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్, చరిత్రకారుడు డా.రాహత్ అబ్రార్ నిపుణులకు వా ద ప్రతివాదనలకు అవసరమైన పత్రాలన్నింటినీ సమకూర్చారు.ఎంఎంయు వాదనలను ఈ తీర్పు సమర్థించిందని, వారిఅభిప్రాయాలకు ఎంతో వి లువ ఇచ్చిందన్నారు. ఎఎంయు టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి మహ్మద్ ఒబైద్ సిద్ధిఖీ స్పందిస్తూ, 1020లో విశ్వవిద్యాలయంగా ఎంఎం యు రూపాంతరం చెందినప్పటి విలువలను, మౌలిక సూత్రాలను ఈ తీర్పు ప్రతిస్పందించిందని అన్నారు. సమ్మిళిత వాతావరణంమధ్య చిత్తశుద్ధితో ఈ విద్యాసంస్థను నిర్వహించేందుకు అన్ని వర్గాలకు సేవలు అందించేందుకు విద్యాపరమైన ఆశయాలను తీర్పు ప్రతిబింబించిందన్నారు.

మణిపూర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

గ్రామస్థులపై దాడి, ఆరు ఇళ్లకు నిప్పు

ఇంఫాల్ : జాతి కలహాలతో సంవత్సర కాలంగా నలిగిపోతున్న మణిపూర్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. జిరిబం జిల్లాలో సాయుధులైన ఉగ్రవాదుల గ్రూపు ఓ గిరిజన గ్రామ నివాసితులపై దాడి చేశారు. ఆరు ఇళ్లను తగుబెట్టారు. గురువారం సాయంత్రం జైరాన్ హమర్ గ్రామంలో ఈ ఘటన జరిగినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఉగ్రవాదుల దాడి సమయంలో పలువురు గ్రామస్థులు తప్పించుకుని పారిపోయి సమీపం అడవుల్లో తలదాచుకున్నట్లు ప్రాథమిక నివేదికల ద్వారా తెలిసిందన్నారు. గ్రామస్థులపై దాడి చేయడమే కాకుండా ఆరు ఇళ్లకు నిప్పు పెట్టగా అవి పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు. కాగా, ఉగ్రవాదుల దాడుల్లో ఓ మహిళ, మరో గ్రామ నివాసి మృతి చెందినట్లు కుకి–జో సంస్థలు పేర్కొన్నాయి. అయితే వాటిని ఇంకా జిల్లా పోలీసులు ధృవీకరించలేదు. ఇదిలా ఉండగా, గత ఏడాది మే మాసం నుంచి మణిపూర్ జాతి కలహాలతో అట్టుడుకుతూనే ఉంది. ఇప్పటి వరకు 200లకుపైగా మంది ప్రాణా లు కోల్పోయారు. మణిపూర్‌లో జనాభాలో 53 శాతం మంది మెయిటీలు ఉండగా, వారు ఇంఫాల్ లోయలో జీవనం సాగిస్తున్నారు. మరో నాగాస్, కుకీస్ సహా గిరిజనలు 40 శాతం జనాభా ఉండగా, వీరు కొండ ప్రాంత జిల్లాల్లో నివాసముంటున్నారు.

జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో మళ్లీ గందరగోళం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్ శాసనసభ సమావేశాల్లో శుక్రవారం మళ్లీ అదే ఉద్రిక్తత కొనసాగింది. రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ అసెంబ్లీలో చేసిన తీర్మానంపై భాజపా నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈవిషయంలో ప్రాంతీయ పార్టీలు, కమలం పార్టీ అవలంబిస్తోన్న భిన్నవైఖరి సభలో గందరగోళానికి కారణ మైంది. దాంతో అరుపులు, తోపులాటలు, వాకౌట్లతో కార్యకలాపాలు స్తంభించాయి. మరోవైపు, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సునీల్ శర్మ(బిజెపి) మాట్లాడుతుండగా.. బారాముల్లా ఎంపి ఇంజినీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తేహాద్ పార్టీ ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ వెల్ వద్దకు దూసుకొచ్చి, ఆర్టికల్ పునరుద్ధరించాలని బ్యానర్ ప్రదర్శించారు. దాంతో భాజపా నేతలు జోక్యం చేసుకున్నారు. ఆ బ్యానర్‌ను లాగి, చించివేయడంతో అది కాస్తా తీవ్ర గందరగోళానికి కారణమైంది. ఖుర్షీద్‌తో పాటు బిజెపి ఎమ్మెల్యేలను మార్షల్స్ బయటకు పంపివేశారు. తమ నేతలను మార్షల్స్‌తో బయటకు పంపించడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్ చేసింది. ఈ పరిణామాల మధ్య సభ 15 నిమిషాలు వాయిదా పడింది. ఆ తర్వాత కూడా సభలో నిరసనలు కొనసాగాయి. అధికరణాలు 370, 35ఎ లను పునరుద్ధరించాలంటూ ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకువచ్చిన తీర్మానాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దానిని ఉపసంహరించుకోవాలని చేస్తోన్న డిమాండ్‌ను స్పీకర్ తోసిపుచ్చారు.

కార్మిక సంఘాల సభ్యత్వ తనిఖీ ఎప్పుడు పూర్తవుతుంది?

కేంద్ర కార్మికమంత్రికి సిటియుఓ లేఖ

న్యూఢిలీ : మధ్యలోనే ఆగిపోయిన కేంద్ర కార్మిక సంఘాలు, సంస్థలకు (సిటియుఓ) అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాల సభ్యత్వ తనిఖీ, పునఃపరిశీలన ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని కేంద్ర ఉద్యోగ, కార్మికశాఖామంత్రికి పది కార్మిక సంఘాల ఐక్యవేదిక శుక్రవారంనాడు ఒక లేఖలో విజ్ఞప్తి చేసింది. వివిధ జాతీయ, అంతర్జాతీయ త్రైపాక్షిక మండలులు, కమిటీలు, సదస్సులలో సిటియుఓ ప్రాతినిధ్యాన్ని ధృవీకరించేందుకు ఈ సాధారణ సభ్యత్వ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈప్రక్రియ కేంద్ర కార్మిక సంఘాల సంస్థలకు ఎంతో ముఖ్యమైనది. ఈ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వ చీఫ్ లేబర్ కమీషనర్–సిఎలొసి (సి) నిర్వహిస్తారు.కేంద్ర కార్మిక సం ఘాల సభ్యత్వతనిఖీ, పునఃపరిశీలన చివరిసారి 2011 డిసెంబరు 31వ తేదీన ప్రారంభించాల్సి ఉంది. కానీ ఈ ప్రక్రియను 2012– 2013లో ప్రారంభించారు. ప్రస్తుతం ఈ తనిఖీ ఏ దశలో ఉందో కార్మిక సంఘాలకు తెలుసుకునే అవసరం ఉంది. ఈ సభ్యత్వ తనిఖీ కార్యక్రమం కరోనాతో సహా వివిధ కారణాలవల్లమధ్యలోనే ఆటంకాలు ఎదుర్కొంది. ఇప్పటికీ ఈ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోయింది. ఈ సభ్యత్వ తనిఖీ కార్యక్రమాన్ని సత్వరం పూర్తి చేయాలని,ఈ ఫలితాలను కూడా శ్రీఘ్రమే ప్రకటించాలని పదికార్మికసంఘాల నాయకులు ఉమ్మడిగా రాసిన లేఖలో కోరారు. ఇందుకోసం తాము ఎంతో ఎదురుచూస్తున్నామని ఎఐటియుసి, ఐఎన్‌టియుసి,హెచ్ఎంఎస్, సిఐటియు, ఎఐయుటియుసి,టియుసిసి,ఎస్ఇడబ్ల్యుఎ,ఎఐసిసిటియు, ఎల్‌పిఎఫ్, యుటియుసి సంఘాల నాయకులు కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు తెలియజేశారు.వారురాసినఉమ్మడి లేఖను పత్రికలకు విడుదల చేశారు. ఇంతకుముందు చివరి మూడు సార్లుఈ తనిఖీలను1980 డిసెంబరు31న, 1989 డిసెంబరు 31న, 2002 డిసెంబరు 31న ఇంతకుముందు కేంద్ర కార్మిక సంఘాల సభ్యత్వ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించి వాటి ఫలితాలను కూడా కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ వరుసగా 1985,1996, 2008 సంవత్సరాలలో ప్రకటించింది.కానీ తాజా తనిఖీ కార్యక్రమాన్ని ఇంతవరకూ పూర్తిచేయలేదు. గతంలో మూడుసారు జరిపిన తనిఖీ ఫలితాలను కనీసం ఆరు సంవత్సరాల వ్యవధితో విడుదల చేశారు. ఇప్పటికి 13 సంవత్సరాలు గడచిపోయినప్పటికీ తనిఖీ మధ్యలో ఆగిపోయింది, ఈ ఫలితాలు ప్రకటించలేదు. ఏకపక్షంగా ప్రత్యేక సంప్రదాయాలను అమలు చేయకుండా, తాత్కాలికంగా నిర్ణయించే పద్ధతులను ఆశ్రయించకుండా మధ్యలోనే ఆగిపోయిన ఈప్రక్రియను పూర్తిచేయాలని పది కార్మిక సంఘాల నాయకులు కేంద్రమంతికి విజ్ఞప్తి చేశారు.

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చర్యలు

సిఇసి

న్యూఢిల్లీ : ఎన్నికల ప్రచారంలో మహిళా నేతలను కించపరచేలా ప్రవర్తించే వారిపై సకాలంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులను ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ ఆదేశించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలు, మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులతో జరిపిన సమావేశంలో సిఇసి ఈ ఆదేశాలిచ్చారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ప్రచారంలో మహిళలను కించపరచేలా వ్యవహరించకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఈసీ సూచించారు. వ్యక్తిగత జీవితాలపై విమర్శలు కూడదని, రాజకీయ ప్రత్యర్థులపై దిగజారుడు వ్యాఖ్యలు చేయరాదని అన్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినా,ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినా సకాలంలో కఠిన చర్యలు తీసుకోవాలనిఅధికారులకు దిశానిర్దేశంచేశారు. నాయకులు సైతం తమ ప్రసంగాలు, ప్రజలతో నేరుగా సంభాషించేటప్పుడు మహిళలను గౌరవించేలా వ్యవహరిస్తారనే ఆశాభావాన్ని సీఈసీ వ్యక్తం చేశారు. ఇటీవల ఏక్‌నాథ్ షిండే వర్గం నేత షైనా ఎన్‌సీపై శివసేన ఎంపీ అరవింద్ సావంత్ చేసిన వ్యాఖ్యలు దుమారం సృష్టించిన నేపథ్యంలో సీఈసీ తాజా ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

అవినీతిపై సత్వరం న్యాయ చర్యలు

నిఘా వారోత్సవాల సభలో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ : దేశంలో అవినీతి చర్యలకు వ్యతిరేకంగా సత్వరం న్యాయపరమైన చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమైన విషయమని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. అక్టోబరు 28 నుండీ నవంబరు 3వ తేదీ వరకూ కేంద్ర నిఘా కమిషన్ (సివిసి)ఈ ఏడాది నిఘా వారోత్సవాలు నిర్వహించింది. న్యూఢిల్లీలో ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన నిఘా చైతన్య వారోత్సవ సభలో రాష్ట్రపతి ప్రసంగించారు. దేశంలో అవినీతిని సమూలంగా నిర్మూలించేందుకు సమగ్ర చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని ఆమె అన్నారు. గడచిన పది సంవత్సరాలుగా దేశంలో అక్రమ మార్గాల్లో దారి మళ్ళించిన 12 బిలియన్ డాలర్లు విలువైన సంపదను పిఎంఎల్ఎ చట్టం కింద స్వాధీనం చేసుకున్నారని ఆమె చెప్పారు. విశ్వాసమే సమాజ జీవితానికి, ఐక్యతకూ పునాది అన్నారు. ''ప్రభుత్వం చేసే పనులపైన, అమలు చేసే సంక్షేమ కార్యాక్రమాలపైన ప్రజలకు ఉన్న విశ్వాసమే పరిపాలనా శక్తికి ప్రధాన వనరుగా దోహదం చేస్తుందన్నారు. దేశ ఆర్థిక పురోగతికి అవినీతి పెద్ద ఆటంకమే కాకుండా, సమాజంపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కూడా క్షీణింపజేస్తుందని హెచ్చరించారు. దేశ జనబాహుళ్యంలో సౌభ్రాతృత్వంపైన, వారి మనోభావాలపైనా కూడా అవినీతి చాలా విస్తృతప్రభావం చూపిస్తుందని, దేశ ఐక్యత, సమగ్రత మీద కూడా అవినీతి ప్రభావం కలిగిస్తుందని అన్నారు.''భారతదేశ ప్రజలు క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోరనీ, వారు చట్టాన్ని, న్యాయాన్ని పాటిస్తారని 2,300 సంవత్సరాల క్రితమే పురాతన గ్రీకు చరిత్రకారుడు మెగస్తనీస్ రాశారు'' అని ఈ సందర్భంగా రాష్ట్రపతి గుర్తుచేశారు. అక్టోబరు 31వ తేదీన ప్రతి ఏడాదీ సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా దేశాన్ని ఐక్యంగా ఉంచుతామని, దేశ సమగ్రతను చెక్కుచెదరకుండా కాపాడుతామని మనందరం ప్రతిజ్ఞ చేస్తామని రాష్ట్రపతి గుర్తుచేశారు. ఈ విధంగా ప్రతిజ్ఞ చేయడమంటే కేవలం ఏదో నామ మాత్రపు వ్యవహారం కాదనీ, ఎంతో తీవ్రంగా చిత్తశుద్ధితో తీసుకున్న ప్రతిజ్ఞ అనీ అన్నారు. ఈ సమష్టి బాధ్యతలను మనందరం నెరవేర్చవలసిన అవసరం ఉందని అన్నారు. అందువల్ల అవినీతి చర్యలు బయట పడినప్పుడు జాప్యం లేకుండా తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని, అ నైతిక చర్యలను ప్రోత్సహించకూడదని అన్నారు. అంతమాత్రంచేత ప్రతి మనిషీ చేసే చర్యలను సందేహదృష్టితో చూడకూడదని కూడా అన్నారు. ఈ విధమైన లక్షణాన్ని మానుకోవాలని హితవు చెప్పారు. వ్యక్తి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకోవాలని, పగ, ద్వేషాలతో ఎలాంటి చర్యలకూ పాల్పడకూడదన్నారు. సమాజంలో న్యాయం, సమాసత్వం సాధించే లక్ష్యాలతోనే ఏ చర్య అయినా ఉండాలన్నారు.''ఈ చీడకుగల మూలకారణాల్లోకి మనం వెళ్ళాలి. శోధించాలి, ఏదో పైపై చర్యలద్వారా ఈ చీడను నిర్మూలించలేం, సమాజ సమగ్రత, విలువలు, బాహాటత్వ విధానాలు వంటివాటిని బలోపేతం చేయాలి'' అన్నారు. సంక్షేమ పథకాల అమలులో నేరుగా బదిలీలు, ఇ–ట్రేడింగ్ వంటి ఎన్నో చర్యలను కేంద్రం చేపట్టిందని, అవినీతిని తనిఖీ చేస్తోందన్నారు. చిత్తశుద్ధితో, సక్రమ స్ఫూర్తితో కృషి చేస్తే అవినీతి నిర్మూలనలో విజయం సాధిస్తామన్నారు.అవినీతి విషయంలో భారత ప్రభుత్వం అస్సలు సహనం పాటించడం లేదన్నారు. మౌలిక అవసరాలు నెరవేర్చుకోవడం ద్వారా ఆత్మగౌరవంతో జీవించడంపైనే సంతోషకరమైన జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ శ్రీవాస్తవ, విజిలెన్స్ కమిషరనర్ ఎ.ఎస్.రాజీవ్ తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఉల్లి రైతుల కంటే
గుజరాత్ రైతుల పట్ల ఎందుకు ప్రాధాన్యత

ప్రధాని మోదీని ప్రశ్నించిన జైరామ్‌రమేశ్

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ఉల్లి రైతుల కంటే గుజరాత్ తెల్ల ఉల్లి రైతుల పట్ల ఎందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని ప్రధాని నరేంద్ర మోదీని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జై రామ్ రమేశ్ ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఆదివాసీ అటవీ హక్కులను బిజెపి ఎందుకు పలచన చేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన సందర్భంగా ఆయన ఈ ప్రశ్నలను సంధించారు. మహారాష్ట్ర ఉల్లి రైతులు 2023 డిసెంబర్‌లో ఉల్లి గడ్డల ఎగుమతులపై మోదీ ప్రభుత్వం పరిమితులు విధించినప్పటి నుంచి ఇబ్బందులలో ఉన్నారని తెలిపారు. పంట కాలంలో సరిగా వర్షాలు పడక, నీటి సంక్షోభం తలెత్తడంతో చాలా మంది రైతులు కేవలం 50 శాతం పంటనే పండించగలిగారని అన్నారు. పంట కోసిన తరువాత ఎగుమతులపై ఏకపక్షంగా నిషేధం విధించడంతో అమ్మకం ధర దారుణంగా పడిపోయిందన్నారు. పుండు మీద కారం చల్లినట్లు గుజరాత్‌లో పండే తెల్ల ఉల్లిగడ్డల ఎగుమతులకు అనుమతించారని జైరామ్ రమేశ్ తెలిపారు. ఎర్ర ఉల్లిగడ్డలు పండించే మహారాష్ట్రలకు ఇది తీవ్ర నష్టం చేకూర్చిందని, ఇటీవల నిషేధం ఎత్తివేసినప్పటికీ ఎగుమతులపై 20 శాతం సుంకం కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2006లో తీసుకువచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని బిజెపి ప్రభుత్వం దానిని పలుచన చేసిందన్నారు.

డొనాల్డ్ ట్రంప్‌కు రాహుల్ లేఖ

న్యూఢిల్లీ : ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు లేఖ రాశారు. ఆయన విజయంపై అభినందనలు తెలిపారు. ఈ సారి ఎన్నికల ఫలితాల తర్వాత పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు కూడా ఆయన లేఖ రాశారు. తన లేఖలో కాంగ్రెస్ నాయకుడు రిపబ్లికన్లు గెలిచినందుకు అభినందించారు. భారతీయులు, అమెరికన్లు కలిసి పని చేస్తే పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో సహకారాన్ని మరింత పెంపొందించుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. 'అమెరికా 47వ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. భవిష్యత్తు కోసం మీ విజన్‌పై ప్రజలు విశ్వాసం ఉంచారు' అని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. 'ప్రజాస్వామ్య విలువల పట్ల నిబద్ధతతో భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా చారిత్రక స్నేహాన్ని కొనసాగిస్తున్నాయి. మీ నాయకత్వంలో, పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో మా దేశాలు సహకారాన్ని మరింతగా పెంచుకుంటాయని మేము విశ్వసిస్తున్నాము' అని రాహుల్ గాంధీ తెలిపారు. 'భారతీయులు, అమెరికన్లు ఇద్దరికీ మార్గాలు, అవకాశాలను విస్తరించే దిశగా మేము పని చేస్తూనే ఉంటామని నేను ఆశిస్తున్నాను' అని రాహుల్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కమలా హారిస్‌కు కూడా..

పదవీ విరమణ చేసిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు కూడా రాహుల్ గాంధీ లేఖ రాశారు. 'ఎంతో ఉత్సాహంతో అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు నేను మిమ్మల్ని అభినందించాలనుకుంటున్నాను. మీ ఐక్యంగా ఉండాలనే మీ సందేశం చాలా మందికి స్ఫూర్తినిస్తుంది' అని ప్రతిపక్ష నాయకుడు కమలా హారిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. 'బైడెన్ పరిపాలనలో, భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ ప్రపంచ ప్రాముఖ్యత కలిగినసమస్యలపై సహకారాన్ని మరింతగా పెంచుకున్నాయి. ప్రజాస్వామ్య విలువల పట్ల మా భాగస్వామ్య నిబద్ధత మా స్నేహానికి మార్గదర్శకంగా కొనసాగుతుంది. ఉపాధ్యక్షుడిగా, ప్రజల నుఒకచోటచేర్చి, ఉమ్మడిగా ఉండాలనే మీ సంకల్పం గుర్తుంచుకోవాలని రాహుల్ అన్నారు.

మహిళల దుస్తుల కొలతలు పురుషులు తీసుకోవద్దు

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కీలక ప్రతిపాదన

లక్నో : పురుషుల దురుద్దేశాలను నిరోధించడంతో పాటు 'బ్యాడ్ టచ్' నుంచి మహిళలను రక్షించేందుకు గానూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష దర్జీలు తీసుకోకూడదని పేర్కొంది. అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులుకూడా చేయకూడదని ప్రతిపాదించింది. ఈ మేరకు మహిళా కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ ఈ ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. 'ఇలాంటి వృత్తుల్లో ఉన్న పురుషులు అమ్మాయిలను అసభ్యంగా తాకుతూ వేధించేందుకు ప్రయత్నించే అవకాశాలున్నాయి. అలాంటి వాటి నుంచి మహిళలను రక్షించేందుకే ఈ ప్రతిపాదనలు చేశాం' అని హిమానీ అగర్వాల్ వెల్లడించారు. కమిషన్ చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తే... అమ్మాయిల దుస్తుల కొలతలు మహిళలు మాత్రమే తీసుకోవాలి. ఈ ప్రాంతాల్లో సిసి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. సెలూన్‌లలో మహిళా కస్టమర్లకు అమ్మాయిలే సేవలందించాలి. జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలకు మహిళా ట్రైనర్లే ఉండాలని, స్కూల్ బస్సుల్లో మహిళా ఆయా లేదా ఉపాధ్యాయిని ఉండాలని, డ్రామా ఆర్ట్ సెంటర్లలో అమ్మాయిలకు మహిళా డ్యాన్స్ టీచర్లను ఏర్పాటు చేయాలని, మహిళల వస్తువులను విక్రయించే దుకాణాల్లో మహిళా సిబ్బందే ఉండాలి. కోచింగ్ సెంటర్లలో సీసీటీవీలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం తాము ప్రతిపాదనలు మాత్రమే చేశామని, త్వరలోనే వీటిని

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
శనివారం, నవంబరు 09

రేవంత్‌రెడ్డి 'సంకల్ప యాత్ర'

రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకనూ సంవత్సరం పూర్తి కాలేదు – మరో నెల (డిసెంబర్ 7) వ్యవధి ఉంది. ఏదైనా కొత్త ప్రభుత్వం ఏర్పడినపుడు అది కుదురుకోవటానికి ప్రతిపక్షాలు 6 నెలలు వ్యవధి ఇస్తాయి. దాన్ని హనీమూన్ పీరియడ్ అంటారు. కాని మూడునెలలు నిండకమునుపే ఈ ప్రభుత్వం మూన్నాళ్ల ముచ్చటేనంటూ బిఆర్ఎస్, బిజెపిలు శాపనార్థాలు మొదలుపెట్టాయి. ప్రతిపక్షాల కుట్రలను భగ్నంచేసి ప్రభుత్వానికి సుస్థిరత చేకూర్చుకునే నిమిత్తం కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గేట్లు తెరిచింది. ఓ 10 మంది అధికార పార్టీలోకి ఫిరాయించారు. తమ రెండు ప్రభుత్వాలకాలంలో ప్రతిపక్షాలను రూపుమాపేందుకు బిఆర్ఎస్ పన్నిన పన్నాగాలను ప్రజలు మరిచిపోయి ఉంటారని కామోసు, రేవంత్‌రెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారంటూ బిఆర్ఎస్ నేతల లబోదిబో! ఇక అక్కడ నుంచి ఈ 11మాసాల్లో ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయని రోజులేదు – ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కసికొద్ది దూషించటం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇక కొద్దికాలం క్రితమైతే – కాంగ్రెస్ అధిష్టానం రేవంత్‌రెడ్డిపట్ల గుర్రుగా ఉంది – త్వరలోనే ముఖ్యమంత్రి మార్పు తథ్యం అంటూ బిఆర్ఎస్ నాయక ద్వయం ధ్వజమెత్తింది. ఒకాయనైతే త్వరలోనే మనం అధికారంలోకి వస్తున్నాం అంటూ తమ కార్యకర్తలను ఉత్సాహపరిచే ప్రయత్నం చేశారు. మరోవైపున బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకుల విరామంలేని విమర్శలు, ఆరోపణలు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే పనుల కోసమే ప్రధాని మోదీ ఈ రాష్ట్రానికి రెండు మంత్రిపదవులిచ్చినట్లుగా ఉంది.

ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన గురువారం కొన్ని పత్రికల కిచ్చిన ఇంటర్వ్యూలో – కొన్ని విషయాలు కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం అప్పులకుప్పగా మార్చిన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను, వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ నాయకునిగా తన ముద్రను వివరించారు. 22లక్షలమంది రైతులకు రూ.18వేల కోట్లమేర పంట రుణాలు రద్దు చేశాం. అధికారంలోకి వచ్చిన 10మాసాల్లో 50వేల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేశాం. 21వేలమంది టీచర్లకు ప్రమోషన్స్ ఇచ్చాం, 30వేలమంది టీచర్లను పారదర్శకంగా బదిలీ చేశాం. 11వేల టీచర్ ఉద్యోగాలు నింపాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఆరంభించాం. అలాగే ఆరోగ్యశ్రీ కవరేజిని రూ.10లక్షలకు పెంచాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నాం. ఆర్‌టిసికి రూ.3500 కోట్లు చెల్లించాం. 42 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాం. 42–45 లక్షల కుటుంబాలకు సబ్సిడీపై రూ.500లకు వంటగ్యాస్ ఇస్తున్నాం. ఇవీ మా సాఫల్యాలు అన్నారు.

'కాంగ్రెస్ తెలంగాణలో కనీసం పదేళ్లు అధికారంలో ఉంటుంది. తదనుగుణంగా ప్రణాళికలు తయారు చేస్తున్నాం. స్కిల్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్సు, స్పోర్ట్స్ యూనివర్శిటీ మా పేటెంట్. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పూర్తిచేయటం, రీజినల్ రింగ్ రోడ్, ఫోర్త్ సిటీ అభివృద్ధి నా లక్ష్యాలు – ఇవన్నీ గొప్ప ప్రణాళికలని ఘంటాపథంగా చెప్పారు.

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ప్రభుత్వ విధాన నిర్ణయమని స్పష్టం చేశారు. దానిపై బిఆర్ఎస్, బిజెపిల విమర్శలను, ఆరోపణలను ఖండించారు. మేము ఇంతవరకు ప్రాజెక్టు వివరాలు ఇవ్వకపోయినా, దీనికి రూ.లక్షన్నరకోట్లు అవుతుందని కెటిఆర్ ఆరోపిస్తున్నారు. సవివరమైన ప్రాజెక్టు రిపోర్టు (డిపిఆర్) తయారీకి అంతర్జాతీయ నిపుణ సంస్థలతో కన్సార్టియం ఏర్పాటు చేశాం. వారి నివేదిక వచ్చాక, పూర్తి చేయటానికి 5సంవత్సరాలు పడుతుంది. దాన్ని అమలు చేసే పద్ధతిపై ఇంకా నిర్ణయించలేదు. తమ ప్రభుత్వ కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటించేందుకే రేవంత్‌రెడ్డి సహచర మంత్రులతో కలిసి శుక్రవారం తన జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో సంగెంనుంచి నాగిరెడ్డిపల్లె వరకు 2.5 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు.

యాదాద్రి పర్యటన సందర్భంలో ఆ గుట్టకు కెసిఆర్ పెట్టిన సంస్కృతభూయిష్టమైన ఆ పేరు తొలగించి దాని అసలుపేరు – యాదగిరిగుట్ట–ను పునరుద్ధరించారు. టిటిడి తరహాలో పాలక మండలి నియమిస్తామన్నారు. అవినీతిపై పోరాడే నిబద్ధతను వక్కాణిస్తూ, తాము ఎవర్నీ తొందరపాటుతనంతో అరెస్టు చేయబోమన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్‌లు వేశాం. ఇంకా కొన్ని దర్యాప్తులో ఉన్నాయి. వాటి నివేదికలు అందాక అవి దోషులుగా నిర్ధారించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అసలు తప్పులు చేయదని ఎవరూ అనరు. కాబట్టి ఈ స్వల్పకాలంలో పరీక్షించాల్సింది ప్రభుత్వ దిశనేగాని శల్యపరీక్ష కూడదు. మంచి–చెడుల బేరీజు ముఖ్యం.

ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరుగుతోంది?

సుశీల్‌కుట్టి

ఒకేకడుపున పుట్టిన అన్నాచెల్లెళ్ళ మధ్య విరోధం, తల్లి చేసే విజ్ఞప్తి ఒక తండ్రి వారసత్వానికి వాస్తవరూపంగా మారుతున్నాయి. అదేసమయంలో ఒక ముఖ్యమంత్రి ఆ కుటుంబ అంతఃకలహాలకు ఆజ్యం పోయనూవచ్చు. మరోవైపు ఆయన ఉపముఖ్యమంత్రి మరో రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి చర్యలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. నేరస్తులను అణచివేయడానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుసరిస్తున్న విధానాన్ని నమూనాగా తీసుకుని పాటించాలని సదరు ఉపముఖ్యమంత్రి తన రాష్ట్ర హోంశాఖామంత్రిని అడుగుతున్నారు. తానే గనుక హోంశాఖామంత్రినైతేనా! అంటున్నారు.

ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రెండూ వేరు వేరు రాష్ట్రాలు. విరోధం పెట్టుకున్న అన్నాచెల్లెళ్ళు ఇద్దరిలో ఒకరు ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌రెడ్డి కాగా మరొకరు ఆయన సోదరి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిళ. తన సోదరుణ్ణి లక్ష్యంగా చేసుకుని కయ్యానికి కాలుదువ్వడానికి షర్మిళ ఏమాత్రం సిగ్గుపడటంలేదు. ఈ వివాదం అంతా కుటుంబ ఆస్తుల సమస్య పరిష్కరించుకునే తతంగంలాగా పైకి కనిపిస్తున్నది. ఈ వివాదంలో తల్లి తన కుమార్తె పక్షం వహించి సమర్థిస్తుంటే, అదేసమయంలో కొడుకు తనకుతానుగా వారిద్దరికీ జవాబు చెప్పుకోవాల్సిన స్థితిలో ఉన్నారు. వితంతువైన వై.ఎస్.విజయమ్మ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి సతీమణి. రాజకీయాలు, సినిమాలు రెండూ జమిలిపోగుల్లా ఏకమైపోయిన తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలకు మంచి వినోదం పంచడానికి ఈ తాజా 'వై ఎస్' జగడాన్ని బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిర్మించవచ్చు!

గతనెల అక్టోబరు 29వ తేదీన వై.ఎస్.విజయమ్మ భావోద్వేగం నిండిన ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. కుటుంబ వారసత్వ సంపదను సమాన వాటాలుగా విభజించాలన్న తండ్రి ఆశయాన్ని గౌరవించాలని జగన్‌రెడ్డిని ఆ లేఖలో ఆమె కోరారు. అసలిదంతా బహిరంగంగా చర్చించే ప్రజల విషయం కాదు. కానీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని 'ఎక్స్ వేదిక' దాకా తీసుకొచ్చారు. ఇక దాంతో ఇప్పుడు ఈ అన్నాచెల్లెళ్ళ విరోధంపై ప్రతిఒక్కరూ వ్యాఖ్యలు చేయడం ప్రారంభించారు. జగన్మోహన్‌రెడ్డి, షర్మిళ ఇద్దరూ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ ప్రత్యర్థులు. వీరిద్దరిలో ఒకరు వైఎస్ఆర్‌సిపి పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తుంటే మరొకరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ కుటుంబ అంతఃకలహాలు షేర్లతో సహా అత్యంత విలువైన స్థిరాస్తులు, సంపదచుట్టూ తిరుగుతున్నాయని మీడియా చెబుతున్నది. ఇదంతా 2009లో హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పొందిన వై.ఎస్.రాజశేఖరరెడ్డి వెనుక ఒకప్పుడు ఐక్యంగా బతికిన కుటుంబ కథ. కానీ ఈ కుటుంబం ఇప్పుడు ''అనుకూలంగా ఉన్నప్పుడు ఐక్యత, లాభదాయకంగా ఉన్నప్పుడు విడిపోవడం'' అనే మాటకు ఒక పెద్ద ఉదాహరణగా మారింది. ఈ ''ఐక్యత–విడిపోవడం'' వంటివన్నీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెప్పిన ''విడిపోతే ఛిద్రమవుతాం'' (బతేంగే తో కటేంగే) అనే ఉవాచను ప్రతిధ్వనింపజేస్తున్నది.

కుటుంబ పరిస్థితులు శాశ్వతంగా చేయిదాటిపోకముందుగానే అన్నా చెల్లెళ్ళిద్దరినీ దాన్నుండి బయటపడేసి పశ్చాత్తాపం పొందేలా చేయాలని, వారిలో మార్పు తీసుకురావాలని విజయమ్మ కోరుకుంటున్నారు. తన కుటుంబానికి సంబంధించి సమస్య పరిష్కారంలో ''విడిపోతే ఛిద్రమవుతాం'' అనే విషయాన్ని ఆమె నమ్ముతున్నారు. దానిని ఆకళింపు చేసుకున్నారు. అదేవిధంగా ఏదో కొంతమేరకు రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు వంటివాటిని అరికట్టకపోతే రాష్ట్రం ఎలా ఉంటుందో అనేవిషయంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా యోగి ఆదిత్యనాథ్ నమూనా పరిష్కారంపై నమ్మకంతో ఉన్నారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ హోంశాఖామంత్రి వంగలపూడి అనితకు చెప్పారు. ఐతే తానే హోంశాఖామంత్రి పదవిలో ఉండిఉంటేగనుక పరిస్థితులు మరోవిధంగా ఉండేవని కూడా ఆయన చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా నేరాలను అణచివేయాలని పవన్ కల్యాణ్ తమ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దుబాయ్, సింగపూర్ తరహాలో కఠిన శిక్షలు అమలు చేయాలని, ప్రవర్తనా నియమావళిని పాటించేట్టు చేయాలని ఆయన కోరుతున్నారు. ''ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ వ్యవహరించినట్టుగానే ఆంధ్రప్రదేశ్‌లోనూ నేరస్తులపై బుల్‌డోజర్ కార్యాచరణ అమలుచేయాలి. అప్పటివరకూ వాళ్ళు మాట వినరు, దార్లోకి రారు, నేరస్తులే మమ్మల్ని అలాంటి పరిస్థితుల్లోకి నెట్టేస్తున్నారు'' అంటున్నారాయన.

మరి నేరాలను నియంత్రించే విషయంలో పవన్‌కల్యాణ్–చంద్రబాబు నాయుడు పరస్పరం విభేదిస్తున్నారా?

ఆంధ్రప్రదేశ్ అధికార కూటమిలో విభేదాలు?

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖలు నిర్వహిస్తున్నారు. కానీ ఆయన హోం మంత్రిత్వశాఖను కోరుకుంటున్నట్లున్నారు. కానీ అంత ప్రభావశీలమైన మంత్రిత్వశాఖను పవన్‌కల్యాణ్‌కు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుకోవడంలేదు. ఆంధ్రప్రదేశ్ అధికార కూటమిలో విభేదాలు ఉన్నాయి. ఈ కూటమిలో బిజెపి కూడా భాగస్వామిగా ఉంది. ఇంకా చెప్పాలంటే పవన్‌కల్యాణ్ ఎక్కువగా బిజెపి వైపే మొగ్గుచూపిస్తారు తప్ప తెలుగుదేశంపార్టీవైపు ఆయన దృష్టి కొంచెం తక్కువే. తన తండ్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి వారసత్వానికి ద్రోహం చేశారన్న ఆరోపణలను జగన్‌మోహన్‌రెడ్డి ఎదుర్కొంటూ ఉండగా, మరోవైపు చంద్రబాబునాయుడు రాజకీయ లబ్ధి కోసం ఆ మురికిని గెలుకుతున్నారు. ఇంకోవైపు భజరంగ్ దళ్ తరహాలో ఉండే 'హిందూసేన', 'సనాతన ధర్మమండలి' లతో కూడిన తన ''హిందుత్వ ఎజెండా'' తో పవన్‌కల్యాణ్ ముందుకు వెళుతున్నారు. ఈ పరిస్థితులమధ్య ఆంధ్రప్రదేశ్‌కు, భారతదేశానికీ కూడా యోగి ఆదిత్యనాథ్ తరహా న్యాయ తీర్పుల నమూనాయే అత్యుత్తమమైనదని పవన్‌కల్యాణ్ చెబుతున్నారు. ''నేనే గనుక ఆంధ్రప్రదేశ్ హోంమంత్రినై ఉండిఉంటే...'' అంటూ చంద్రబాబునాయుడుకు పవన్‌కల్యాణ్ పరోక్ష హెచ్చరిక చేస్తున్నారు. వై.ఎస్ఆర్‌సిపి–కాంగ్రెస్‌పార్టీ అధిపతులు కుటుంబ కలహాల్లో మునిగితేలుతుంటే, పవన్‌కల్యాణ్ చేస్తున్న ఈ వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్‌లో ఎవరూ సవాలు చేయకపోయినప్పటికీ, అందుకు తగిన ప్రతిస్పందన కూడా ఉత్తరప్రదేశ్ ప్రతిపక్షం నుండే వస్తున్నది. ''ఆయనను (పవన్‌కల్యాణ్) రాజీనామా చేసి ఉత్తర ప్రదేశ్‌కు రమ్మనండి, మా రాష్ట్రం గురించి ఆయనకు ఏం తెలుసు?'' అని సమాజ్‌వాదీపార్టీ నాయకుడు ప్రశ్నిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శక్తిమంతమైన ప్రతిపక్షం లేదు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత సమస్య ఏమిటంటే, అన్నా చెల్లెళ్ళు ఇద్దరూ కుటుంబ కలహాల నుండి బయటపడి రాజకీయంగా అధికార కూటమిని ప్రతిఘటిస్తారా? లేదా? అని. ''విడిపోతే ఛిద్రమవు తాం'' అనే సూత్రం తామిద్దరికీ వర్తిస్తుందని జగన్‌రెడ్డి, షర్మిళ ఇద్దరి కీ తెలుసు. దాని అంతరార్థం ఏమిటో కూడా తెలుసు. వారిద్దరిమధ్య చెలరేగిన కుటుంబ అంతఃకలహంవల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపక్షం చీలిపోయింది. తెలుగుదేశంపార్టీ, భారతీయ జనతాపార్టీ, జనసేన పార్టీలు రాష్ట్రంలో స్వేచ్ఛగా తమ రాజకీయాలు చేసుకుంటున్నాయి. అందువల్ల ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిని ప్రతిఘటించే శక్తిమంతమైన ప్రతిపక్షం లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. అటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇటు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇద్దరూ వారు ఏది చెయ్యాలనుకుంటే అది చేస్తున్నారు. కెనడాలో ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో తరహాలో, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లాగా తమదైన పద్ధతిని తయారుచేసుకుని ఇష్టానుసారంగా ఉండాలని చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కోరుకుంటున్నట్లున్నారు.

విజయమ్మ, జగన్‌రెడ్డి, షర్మిళ...ఎవరైనా కావచ్చు వారి కుటుంబ అంతఃకలహం వారిని రాష్ట్రంలో జరిగే పరిణామాల నుండి సంబంధాలు తెంచేసింది. జగన్‌రెడ్డి క్రియాశూన్యత, అంతకు సమానంగా షర్మిళ మందకొడితనం రెండూ రాజకీయ రంగాన్ని అధికార కూటమి పార్టీలకు స్వేచ్ఛగా వదిలేశాయి. నిజంగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి గనుక బ్రతికే ఉంటే, వాళ్ళ (జగన్‌రెడ్డి, షర్మిళ) మీదా 'విప్' అనే కొరడాను ఝుళిపించేవారు. వాస్తవానికి ఆ ఇద్దరూ కూడా చంద్రబాబునాయుడు చేసేదాన్ని, చెయ్యనిదాన్ని పట్టించుకోకుండా తనదారిన వ్యవహరిస్తున్న పవన్ కల్యాణ్ నుండి చాలా పాఠాలు నేర్చుకోవాలి. ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి ఎక్కడా కనిపించకపోవడం పెద్దనేరం. ప్రదేశ్ కాంగ్రెస్ కూడా వినిపించదు, కనిపించదు. కుటుంబ ఆస్తుల పంపిణీ విషయంలో వైఖరి మార్చుకున్న జగన్‌ను విజయమ్మ తప్పుపడుతున్నారు. తన పరువు ప్రతిష్టలను పాడుచేస్తోందని షర్మిళను జగన్ నిందిస్తున్నారు. వాళ్ళిద్దరిమధ్య ఏమాత్రం ప్రేమాభిమానాలు లేవు.

(ఐపిఎ సర్వీస్)

న్యాయదేవత ముందు అందరూ సమానమే!

భారతదేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంతో పాటు అవగాహన కార్యక్రమా లు నిర్వహించాలనే సదుద్దేశంతో కేంద్రప్రభుత్వం చేసిన లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 తీసుకురావడం జరిగింది. ఈ చట్టం 09 నవంబర్ 1995 నుంచి అమలులోకి రావడంతో ఆ రోజు ప్రత్యేకతను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏట 09, నవంబర్‌న జాతీయ న్యాయ సేవల దినం లేదా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ చట్టం ద్వారా జాతీయ స్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లేదా జాతీయ న్యాయసేవల అథారిటీ, రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నాయకత్వంలో రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ(స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ), జిల్లా స్థాయిలో జిల్లా న్యాయ సేవల అథారిటీ(డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారి టీ) ఆయా ప్రాంతాల బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తూనే అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట జరుగుతున్నది.

చట్టంముందు అందరూ సమానమే:

న్యాయ దేవత, చట్టం ముందు అందరూ సమానమే. ఉన్న వారికి ఒక న్యాయం, లేనివారికి మరో న్యాయం అందుకున్న అకాలమిది. చేసేవారికి తగు శిక్షలు తక్షణమే పడాలి. న్యాయం కావాలని కోర్టులో కేసులు పట్టడం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం అని మనందరికీ తెలుసు. న్యాయంకోసం కోర్టు మెట్లు ఎక్క లేదని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయం అందించడం, న్యాయ సంబంధ అవగాహనలు నిర్వహించడం, మైనారిటీ/ఎస్సి/ఎస్టీ/మహిళలు/పిల్లలు/మానవ అక్రమ రవాణా విషవలలో చిక్కిన వారికి ఉచితంగా న్యాయ సేవలు లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా అందించడం జరుగుతోంది. న్యాయ హక్కుల పట్ల సరైన అవగాహనలేని సమాజంలో మనం ఉన్నాం. పేదలకు సహితం న్యాయమైన హక్కులు అనుభవించే అవకాశం ఇవ్వడమే న్యాయసేవల అథారిటీ లక్ష్యంగా తీసుకోబడింది. క్షేత్ర స్థాయి లో లోక్ అదాలత్‌లను నిర్వహిస్తూ, సమస్యలకు పరిష్కారాలు అక్కడికక్కడే అందించే ప్రయత్నాలు ఈ అథారిటీల ద్వారా జరుగుతున్నాయి.

జాతీయ స్థాయి నుంచి తాలూకాస్థాయి వరకు ఉచిత న్యాయ సేవల అథారిటీలు: దేశవ్యాప్తంగా సుప్రీం కోర్టు స్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైకోర్టుల పరిధిలో 39 హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 37 స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 673 డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 2465 తాలూకా స్థాయి లీగల్ సర్వీసెస్ అథారిటీలు ఉచిత న్యాయ సేవలను బలహీన వర్గాలకు అందిస్తున్నాయి.

లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా ఉచిత న్యాయసేవలు, లీగల్ రైట్స్ పట్ల అవగాహనలు, న్యాయాన్ని వేగంగా అందించడం, పేదలకు న్యాయ సేవలు అందుబాటులోకి రావడం, కోర్టు మెట్లు ఎక్కకుండానే న్యాయం పొందగలగడం, లోక్ అదాలత్‌లను నిర్వహించి సత్వరమే కేసులను పరిష్కరించడం లాంటి మహత్తర కార్యాలను న్యాయ సేవల అథారిటీలు నిర్వహిస్తున్నాయి.

అందరికీ సరైన న్యాయం సమానంగా అందాలి. ఆర్థికంగా చితికిన బడుగుల చెంతకు న్యాయ సేవలు ఉచితంగా అందించబడాలి. చట్టం ముందు తరతమ భేదాలు ఉండకూడదు.

కోర్టుల్లోకి చేరి దశాబ్దాలుగా కోర్టుల్లో కేసులు పొడిగించబడి కుటుంబాలు చితికిపోకూడదు. న్యాయం అందడానికి సమయం పట్టకూడదు. ఆలస్యంగా న్యాయం అందినా అది అన్యాయమే అవుతుందని గమనించి ఉచిత న్యాయసేవలు అందిస్తున్న లీగల్ సర్వీసెస్ అథారిటీలను ఆశ్రయించి సత్వర న్యాయం పొందాలని ఆశిద్దాం, కోర్టు మెట్లెక్కని రోజులు రావాలని కోరుకుందాం.

(09 నవంబర్, జాతీయ న్యాయ సేవల దినం)

యువతలో చైతన్యవంతమైన భావాలు చిగురించాలి

యువతరం ఆలోచనలు పెడదారి పట్టాయి. చదువు లు జ్ఞానాన్ని ప్రసాదించడం లేదు. సంపాదనకోసమే చదువులు అనే విధంగా తయారైన పరిస్థితుల్లో నిజమైన జ్ఞానం నశించింది. అడ్డదారుల్లో సంపాదనకోసం అడ్డమైన మార్గా ల కోసం అన్వేషించే క్రమంలో కొంతమంది నీతికి నిలువెల్లా పాతరవేసి సమాజానికి గుదిబండలుగా తయారవుతున్నారు.'శాంతము లేనిదే సౌఖ్యము లేదు' అనే హితోక్తి చెవికెక్కడం లేదు. సంపాదనలో తలమునకలై, విలువలను, మానవ సంబంధాలను త్యజించి విలువైన జీవితాన్ని వృథాచేయడంలోని ఓచిత్యమేమిటో అవగతం కాదు. గంజి త్రాగి, గుడిసెలో జీవిస్తూ కటిక నేలపై సుఖనిద్ర పోయే బీదవాడికున్న ప్రశాంతత, ఆకాశ హర్మ్యాల్లో జీవిస్తూ, కరెన్సీ కట్టల మధ్య కాలక్షేపం చేస్తూ, పట్టు పరుపులమీద శయనించే ఐశ్వర్యవంతుడికి లేదు. స్వార్థ చింతన వదలి పెట్టి నిజాయితీతో జీవించాలి. కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం,ఆరోగ్యం ఇవే నిజమైన మానవ అవసరాలు. అవసరానికి మించిన సంపద అనర్థదాయ కం. పరుల కడుపు కొట్టి జీవించంలోని పైశాచిక ఆనందం అంతిమంగా పతనానికే దారితీస్తుంది. ఇది చరిత్ర చెబుతున్న సత్యం.ఈ జన్మలో మానవ సంబంధాలకు తిలోదకాలిచ్చేసి,ఉందో లేదో తెలియని మరుజన్మ కోసం ప్రాకులాడడం మూర్ఖలక్షణం. సకల పాపాలు చేసి, స్వార్థంతో జీవితమంతా పరులను పీడించి, అసూయాద్వేషాలతో తమ హృదయాలను పాషాణ సదృశంలా తయారు చేసి 'విధి లిఖితం...విధి వంచన' అంటూ విపరీతార్థాలతో మభ్య పెట్టడం అబద్ధాలకు ఆభరణం తొడగడం వంటిది. 'నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు' అన్న చందంగా నిజం నిలకడ మీద తెలుస్తుంది. అయితే నిజాన్ని ఎప్పటికీ తెలియకుండా నిలువెత్తునా పాతిపెట్టే నూతన సంస్కృతి బయలు దేరింది. నిజం చెప్పులు ధరించేలోగా అబద్ధం ప్రపంచాన్ని చుట్టేసినట్టు నిజం చీకటిలో అలమటిస్తున్నది. అబద్ధం కోటి కళలతో శోభాయమానమై వర్ధిల్లుతున్నది. నిజం నిష్ఠుర సత్యం. అది ఏనాటికైనా జయిస్తుంది. నిజమంటే నిజంగానే భయం.. అదొక అగ్ని జ్వాల. అబద్ధాన్ని దహిం చే ఇంధనం పేరే నిజం. నిజాలను నిలువునా ముంచేసి, అబద్ధాలతో బ్రతుకీడ్చే స్వార్థ జీవుల లోకంలో నేడు మంచితనం మసకబారింది. అబద్ధాలనే అగాధాల్లో మునిగిపోయే మానవ సమాజాన్ని నిజంతో వెలికితీసి, బ్రతికించే మహాత్ముల కోసం వెదకినా ప్రయోజనం లేదు. మంచిని పెంచే వారిని నిలువెల్లా ముంచే దానవ సంస్కృతి ప్రబలిపోయిన నేపథ్యంలో అబద్ధాలనే అగాధాల జలపాతాల్లో కూడా ఆణిముత్యాల కోసం పరితపించే ప్రబుద్ధులున్నంత కాలం మానవ గతి అధోగతే. నీతి,నిజాయితీలు నేటి సమాజంలో దేవతా వస్త్రాలుగా తయారైనాయి. ఎలా బ్రతకుతున్నామని కాదు. ఎలాగోలా బ్రతికేయాలి అనే వింత ధోరణి వితండవాదం చేస్తున్నది. డబ్బుంటేనే సమాజం లో గౌరవం లభిస్తున్న నేపథ్యంలో విలువలను, వలువలను వదిలేసి ధనార్జనే ధ్యేయంగా మానవ జీవితాలు కొనసాగుతున్నాయి. మంచితనం అసమర్థతగా మారింది. ఇలాంటి అస్తవ్యస్తమైన, అపసవ్యమైన, అనైతిక మానవ ప్రపంచంలో సద్గుణాలు చెల్లని నాణాలుగా మిగిలిపోయాయి. యువతరం మరింత ఘోరంగా తయారైనది. యువతరం లో చదువుకున్నా, లోకజ్ఞానం క్షీణించింది. నేటి చదువు లు యువతను ప్రాణమున్న మరమనుషులుగా తయారు చేస్తున్నాయి. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా, గిరిగీసుకుని బ్రతికేస్తున్న యువతలో జడత్వాన్ని వదిలించాలి. చదువులంటే కేవలం ఢాబులు జాబులు మాత్రమే కాదు..మానసిక పరిపక్వతకు సోపానాలని గ్రహించాలి. మానవ సంబంధాలను పునఃప్రతిష్ఠించాలి. విలువలకు ప్రాణ ప్రతిష్ఠ చేయాలి.

సుంకవల్లి సత్తిరాజు, 9704903463

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు పేద విద్యార్థులకు కల్పతరువులు

తెలంగాణ రాష్ట్రంలోని కుల, మతాలకు అతీతంగా 28 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేయడం పేద, మధ్య తరగతి విద్యార్థులకు కల్పతరువులు. అనేకమంది ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీస్ తల్లిదండ్రులు పేదరికం వలన వేలు, లక్షలు ఫీజుల రూపంలో చెల్లించి నాణ్యమైన విద్యను అందించడానికి స్థోమత లేక ఆవేదన వ్యక్తం చేసేవారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత పేద, మధ్య తరగతి ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందించడానికి అనేక ప్రణాళికలు రూపొందిస్తోంది. గత ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులకు ఎస్సి, ఎస్టి, బిసి, గురుకులాలు, మైనారిటీస్ గురుకులాల పేరిట విభజిం చి విద్యార్థి దశలోనే వారి మనస్సులో కుల, మత బీజాలు నాటింది. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్

నేడు ఐఎఎల్ జిల్లా రెండవ మహాసభలు

ప్రజాపక్షం/సూర్యాపేట: నేడు జిల్లా కేంద్రంలో జరిగే ఐఎఎల్ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని న్యాయవాదుల సంఘం నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదులతో కలిసి మాట్లాడారు. న్యాయవాదులకు మహాసభలో నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామన్నారు. మహాసభలకు న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తోగిటి మురళి, తాళ్ళపల్లి సత్యనారాయణ, దొరెపెల్లి రమేష్, దాక శ్రీనివాస నాయుడు, నరసింహారావు, గూడూరు శ్రీనివాస్, నారాయాణ, లతీఫ్, గుగులోతు రాజారాం నాయక్, ప్రతాప్, సైదులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/మోతె: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. శుక్రవారం మండలంలోని నర్సింపురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు దేవాలయాల అభివృద్ధిని విస్మరించారి చెప్పారు. దేవాలయాల భివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పిటిసిలు మాతృనాయక్, పుల్లారావు, మాజీ ఎంపిపి ఆశ, బయ్య నారాయణ, నూకల సుదర్శన్ రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, ఈదయ్య, అశోక్ రెడ్డి, గణఏష్, సంజీవ గౌడ్, వీరన్న పాల్గొన్నారు.

కార్ ట్రావెల్ యూనియన్ అధ్యక్షుడిగా అంబేద్కర్

ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట కార్ ట్రావెల్ న్యూ హైటెక్ బస్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా మరికంటి అంబేద్కర్‌ను సంఘం సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలు, పేద, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకోని సూర్యాపేట బస్టాండ్ వద్ద కార్లు నడుపుకునే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్‌ల దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైకెల్ శ్రీనివాస్, ప్రసాద్, కోటాచారి, కమిటీ సభ్యులు సిహెచ్ వెంకట్, వీరయ్య, సంతు, ఉదయ్ రెడ్డి, వేణు, సైదులు, శేఖర్, ఉదయ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాపక్షం/ఉండవెల్లి : సబ్ స్టేషన్ పరిధిలో గల పనులు జరుగుతున్నందున శనివారం ఉదయం పది గంటల నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అల్లంపూర్ సబ్ డివిజన్ ఏడి సయ్యద్ మక్బూల్ ఒక ప్రకటన తెలిపారు. అలంపూర్ నుంచి వెల్లే కరెంటు ఉండవెల్లి 33/11 కెవి సబ్‌స్టేషన్ నుంచి శాంతినగర్ వెళ్లే సబ్ స్టేషన్ వరకు కంపచెట్లు తొలగించడం విద్యుత్ స్తంభాలను సరి చేయడం వంటి పనులు ఉన్నందున కరెంటు సమస్య ఏర్పడుతుందని వారు తెలిపారు. కరెంటు సమస్య ఏర్పడుతుందని వారు తెలిపారు. ఇట్టి పనులు పూర్తయ్యే వరకు విద్యుత్ అంతరాయం కొనసాగుతున్నట్లు వారు పేర్కొన్నారు. రైతులు వినియోగదారులందరూ సహకరించి విద్యుత్తు అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు అధికారులకు సహకరించాలని వారు తెలిపారు.

కులగణన దేశానికే రోల్ మోడల్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కులగణన దేశానికే రోల్‌మోడల్ కావాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుంచి నిర్వహిస్తున్న కులగణన సర్వేను స్వాగతిస్తున్నామన్నారు. కులగణనలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.17కోట్లకు పైగా కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. బిసి కులగణన జరగకుండా బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్, బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డిలు కులగణనపై వారి వైఖరిని తెలపాలన్నారు. ఇప్పటికైనా బిసిలపై కుట్రలు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. కులగణనకు కాంగ్రెస్ టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లపైన ఒక నోడల్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర కులగణన సర్వేకు బిసిలందరు సహకరించాలన్నారు.

చిలంచర్ల హరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు

ప్రజాపక్షం/కోదాడ: చిలంచర్ల హరికిషన్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని సీపిఐ సీనియర్ నాయకులు చిలంచర్ల రఘునాథం కుమారుడు చిలంచర్ల హరికిషన్ పార్థివ దేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో సముచిత పాత్ర పోషించిన కుటుంబానికి వచ్చిన హరికిషన్ వామపక్ష ఉద్యమానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. మునగాల మండలంలో సిపిఐ సంస్థ గత అభివృద్ధికి దోహదపడ్డారని పేర్కొన్నారు. బంధుమిత్రులు, శేయోభిలాషుల మధ్య ఆయన అంత్యక్రియలు జరిగాయి. సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, మండవ వెంకటేశ్వర్లు, పలు పార్టీల నాయకులు ఉప్పల యుగందర్‌రెడ్డి, సుంకర అజయ్ కుమార్, వల్లూరి రామిరెడ్డి, రాయపూడి చిన్ని, మట్టారెడ్డి, బుచ్చిపాపయ్య, కోదాడ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ పాటు పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో సిఎం రేవంత్‌రెడ్డి పూజలు

కుటుంబ సమేతంగా నరసన్నను దర్శించుకున్న ముఖ్యమంత్రి
ఘన స్వాగతం పలికిన మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, ప్రభుత్వ విప్ అయిలయ్య
మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి మూసీ పునర్జీవం సంకల్పయాత్ర

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం యాదాద్రి ఆలయానికి వచ్చారు. అనంతరం ఆయన స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి పనులు కార్యకలాపాలపై అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర ముఖ్య మంత్రితో పాటు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టూరిజం సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, సీఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, దేవాదాయశాఖ కమీషనర్ హనుమంత్ కె.జండగే జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ సిపి సుధీర్ బాబులకు వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కాగా అంతకు ముందు తన పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక హెలిక్యాప్టర్లో యాదగిరిగుట్టకు చేరుకున్న ముఖ్యమంత్రికి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో పాటు స్థానిక నేతలు సాదర స్వాగతం పలికారు. యాదగిరిగుట్ట హెలిప్యాడ్ నుంచి ప్రెసిడెన్షియల్ సూట్ రూమ్కి చేరుకున్న సీఎం, అనంతరం విష్ణు పుష్కరిణి చేరుకుని స్నాన సంకల్పన గావించారు. అక్కడ నుంచి సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్నారు. ముందుగా అఖండ దీపారాధనను దర్శించుకుని దీపం వెలిగించి పూజలు చేశారు.

సీఎం రేవంత్‌కు పూర్ణ కుంభంతో స్వాగతం..

తూర్పు రాజగోపురం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ఆలయంలోనికి ప్రవేశించారు. ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి చిత్రం ముద్రించిన శాలువాతో వారు సీఎంను సత్కరించారు. ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి స్వామివారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహా మండపంలో వేద మంత్రాలతో వేదా శీర్వచనం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ముఖ్య మంత్రి, మంత్రులను శాలువాతో సత్కరించారు. స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి స్వామి వారి ప్రసాదాన్ని అందచేశారు. అంతకు ముందు మంత్రులతో కలిసి ఆలయంలో ప్రవేశించిన ముఖ్యమంత్రికి చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఆలయంలోని వసతులపై అధికారులతో చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సూచించారు. దర్శనానంతరం ఆలయ అభివృద్ధి కార్యకలాపాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. సమీక్ష అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్ నుండి సహచర మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేక బస్సులు వలిగొండ మండలం సంగెం గ్రామానికి బయలుదేరి వెళ్లారు.

దూసుకొచ్చిన కార్యకర్తలు..

సీఎం పర్యటన సందర్భంగా యాదగిరిగుట్ట పై భద్రత వైఫల్యం స్పష్టంగా కనిపించింది. రేవంత్ రెడ్డి కొండపైకి చేరుకొని అఖండ దీపారాధన అనంతరం తూర్పు రాజగోపురం ద్వారా లోపలికి వెళ్లే క్రమంలో పార్టీ కార్యకర్తలు ఒక్కసారిగా దూసుకొచ్చారు. దీంతో వారిని అదుపు చేయలేక పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు రాజగోపురం ద్వారా లోపలికి పంపించే క్రమంలో కార్యకర్తలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. గందరగోళ పరిస్థితిలో నెలకొన్న నేపథ్యంలో పోలీసులు బలవంతంగా కార్యకర్తలను నెట్టేసి ద్వారా బంధనం చేశారు.

సాగర్ టూ శ్రీశైలం : నేడు రెండో యాత్ర

ప్రజాపక్షం/నందికొండ రెండేళ్ల తర్వాత రిజర్వాయర్ నిండుకుండలా మారి రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు చేరుకోవడంతో నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం కు లాంచి యాత్రను దాదాపు రెండేళ్ల తర్వాత గత శనివారం మొదటి యాత్ర ప్రారంభించగా నేడు రెండో యాత్రకు సిద్ధమైంది మొదటి యాత్రకు ఆశించిన స్థాయిలో యాత్రకులు లేక యాత్రను కొంసాగించగా రెండవ యాత్రకు రెండు రోజులు సెలవులు రావడంతో అందునా భారీగా పబ్లిసిటీ జరగడంతో రెండు రోజుల్లోనే టిక్కెట్లు ఫుల్ అయిపోయాయని మేనేజర్ హరీనాయక్ తెలిపారు ఈ యాత్ర దట్టమైన నల్లమల అడవుల నడుమ కృష్ణవేణి తరంగాలపై లాంచీలో ప్రయాణం ఒక మధురమైన మధురానుభూతిని కలిగిస్తుంది నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు కృష్ణా నదిలో 6 గంటల పాటు సాగే సుధీర్ఘ లాంచీ ప్రయాణం ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచిస్తోంది అనడంలో ఎటువంటి సందేహం లేదు తెలంగాణ పర్యాటక శాఖ అందుబాటులోకి తెచ్చిన ఈ యాత్ర నేడు రెండవసారి పూర్తిస్థాయి పర్యాటకులతో సిద్ధమైంది. పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకోవడంతో సాగర్ వద్ద నేడు పర్యాటకుల సందడి నెలకొంది. ప్రతి శనివా రం ఉదయం 9 గంటలకు నాగార్జునసాగర్ నుంచి లాంచీ బయలుదేరి శ్రీశైలానికి సాయంత్రం 3 గంటలకు చేరుకుంటుందని మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీశైలం నుంచి బయలుదేరి నాగార్జునసాగర్ కు సాయంత్రం 3 గం టలకు చేరుకుంటుందని మేనేజర్ హరీనాయక్ తెలిపారు ఒకవైపు ప్రయాణా నికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1.600, రాను పోను అయితే పెద్దలకు రూ.3.000, చిన్న పిల్లలకు రూ.2.400 టికెట్ ధర నిర్ణయించామని ప్రయాణికులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నామని లాంచీ దిగిన తర్వా త అక్కడ రవాణా, రాత్రి బస, వసతికి అయ్యే ఖర్చు ప్రయాణికులే భరించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

న్యాయ వ్యవస్థపై ప్రజల్లో ప్రగాఢ విశ్వాసం

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలు ప్రగాఢ విశ్వాసాన్ని కలిగి ఉన్నారని అది తమకు గర్వకారణంగా ఉందని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం న్యాయసేవ దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్‌లోని న్యాయస్థానంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో కక్షిదారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య రాజ్యపాలన కొరకు శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, విభాగాలను ఏర్పారిచారని అందులో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 50 ప్రకారంగా న్యాయశాఖకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలని ఆయన వివరించారు. తద్వారా న్యాయశా ఏప్రభత్వానికి అనుబంధంగా పనిచేయవలసిన అవసరం లేకుండా పోయిందన్నారు. శాసన నిర్మాణ శాఖ రూపొందించే చట్టాలను వాటిని అమలు పరిచే కార్యనిర్వాహక శాఖ విధులను న్యాయశాఖ పర్యవేక్షించి అట్టా చట్టం రాజ్యాంగబద్ధంగా ఉందా లేదా అని నిర్ధారిస్తుందన్నారు. కార్యక్రమంలో జక్కుల వీరయ్య, కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, ఎం.ఎస్ రాఘవరావు,విజెఇకె మూర్తి, సైదులు, నాగార్జున, నరేష్, రామలక్ష్మారెడ్డి, మీసాల అంజయ్య, నారాయణ రెడ్డి, సంధ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, యాదగిరి, రమణారెడ్డి, శ్రీనివాస రావు, సైదాహుస్సేన్, ఏజీపీ నట్టె సత్యనారాయణ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నుంచి సిపిఐలో చేరిక

ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులే : పల్లా నర్సింహారెడ్డి

ప్రజాపక్షం/దేవరకొండ : మండలంలోని పడమటిపల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి సమక్షంలో సిపిఐలో చేరారు. పార్టీలో చేరిన వారికి సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడేది ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. అధికారం ఉన్న లేకున్న ఎల్లప్పుడు ప్రజల క్షేమమే ముఖ్యంగా భావించి పాలకులకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధిస్తుందని అన్నారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కట్టడంలో ఎర్రజెండా అగ్రభాగంలో నిలబడుతుందని అన్నారు. సిపిఐ నాయకత్వంలోనే పడమటిపల్లి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. దేశంలో సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్టీ పోరాట కార్యక్రమాన్ని త్యాగాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని, ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించి తేమ శాతం పేరుతో ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. బిఆర్ఎస్ నుండి సిపిఐలోకి చేరిన వారిలో జహంగీర్, గౌస్, వలితో పాటు 10 కుటుంబాలు చేరాయి. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సిపిఐ నాయకులు గోవర్ధన్, జంగయ్య, వెంకటయ్య, రాంరెడ్డి, నరసింహా, జనార్ధన్‌రెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.

సఖి కేంద్రం సందర్శన

ప్రజాపక్షం/భువనగిరి: తెలంగాణ ప్రభుత్వం మహిళా కమిషన్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరళ్ల శారద భువనగిరిలోని సఖీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. సఖీ కేంద్రంలోని సిబ్బిందిని వారి వారి బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ప్రమీల సార్ప్ సంస్థ సఖీసపోర్ట్ సంస్థ 2019 నుండి మొత్తం సఖీలో నమోదు అయిన కేసుల కోసం వివరించారు. మొత్తంగా ఇప్పటి వరకు 1311 కేసులు నమోదు అయినవి అని తెలిపినారు. షెల్టర్ సిబ్బంది చేసే సేవలు బాగున్నాయని ప్రశంసించారు. వీరితోపాటు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఓలు స్వరాజ్యం, శైలజ పాల్గొన్నారు.

డిండి ప్రాజెక్టులో దూకి బ్యాంక్ మేనేజర్ ఆత్మహత్య

ప్రజాపక్షం/డిండి: డిండి (ఎన్‌డిసిసి) కో ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ సయ్యద్ ఖాదర్‌పాషా(48) శుక్రవారం విధులకు హాజరై అనంతరం మధ్యాహ్నం డిండి ప్రాజెక్టు వద్దకు వెళ్లి ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దేవరకొండ నివాసి అయినటువంటి ఖాదర్ పాషా ఎన్నో ఏళ్లుగా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో కింది స్థాయి నుండి మేనేజర్ వరకు వచ్చారు. కాగా ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. మృతుడి సోదరుడు సయ్యద్ అలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు. మృతదేహాన్ని దేవరకొండ ఏరియా ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.



సొంతగూటికి చేరిన గిన్నెరెడ్డి వెంకటరెడ్డి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ గిన్నెరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం తిరిగి సొంత గూటికి చేరారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌లో చేరిన గిన్నెరెడ్డి వెంకటరెడ్డి కొన్నాళ్ళుగా బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటున్నారు. మాతృ సంస్థ అయిన సిపిఐ పార్టీలోకి తిరిగి చేరడం జరిగింది. ఆయనకు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు సిపిఐ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించబడి 100 సంవత్సరాలు పూర్తికావస్తున్న తరుణంలో పార్టీని వీడిన వారు తిరిగి రావడం హర్షణీయమన్నారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకొనే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరీ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన పాల్గొన్నారు.

తప్పలు లేకుండా కులగణన

ప్రజాపక్షం/భువనగిరి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనన తప్పుల తడకగా లేనటువంటి వాస్తవ ప్రాతిపదికన జరగాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ అన్నారు. బీసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కేంద్రం భువనగిరిలో జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ కుల గణన జరిగిన తర్వాత బీసీల జనాభా ప్రాతిపదికన చట్టసభలలో విద్యా, ఉద్యోగ రంగాలలో సమాన స్థాయి రిజర్వేషన్ కోసం చట్టం చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. బీసీలలో మైనార్టీ కులాలు ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో పెట్టుకొని అన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి వారిని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కులాల అభివృద్ధి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి వారిని అభివృద్ధి పరచాలని అన్నారు. వృత్తిపరమైన పరికరాలు ప్రభుత్వం ఉచితంగా అందించి వృత్తుల వారిగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు గోద శ్రీరాములు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపాల అశోక్, జిల్లా గౌరవ అధ్యక్షులు చిలువేరు అంజయ్య, చెక్క వెంకటేశం, రాష్ట్ర సమితి సభ్యులు అన్యమైన వెంకటేశం, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు పాకాల పాటి రాజు, గుంటిపల్లి సత్తయ్య, కైరంకొండ ఆనంద్, సముద్రపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య సేవలందించాలి

ప్రజాపక్షం/కోదాడ: నగరాలకు ధీటుగా కోదాడ పట్టణంలోఓ అత్యాధునిక వైద్య పరికరాలతో శ్రీ విజన్ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని శ్రీ విజన్ కంటి ఆసుపత్రిని ప్రారంభించి మాట్లాడారు. ఈ వైద్యశాలలో తెల్లరేషన్‌కార్డు ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు, ఉచితంగా ఓపి చూస్తామని తెలిపారు. కోదాడ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ గౌసియా పరహా, ఎండి అలీసాహెబ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేనిబాబు, పారసీతయ్య, కనగాల నారాయణ, డాక్టర్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ప్రజాపక్షం/చొప్పదండి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పదేళ్లుగా ధ్వంసమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నారని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించి నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. రక్తదాన శిబిరంలో 45 యూనిట్ల రక్తం సేకరించగా దాతలకు అభినందనలు తెలిపి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, నిజానపురం చందు, కౌన్సిలర్ పెరమాండ్ల మానస గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ పనులు కల్పించాలని ఆందోళన

ప్రజాపక్షం/శంకరపట్నం : హమాలీ పనులు కల్పించాలని శంకరపట్నం మండలం మొలంగూర్ గోదాం ముందు శుక్రవారం ఆందోళన చేశారు. మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన రెండు బ్యాచ్‌ల హమాలీలు మెట్టుపల్లి సహకార సంఘం పరిధిలోని మొలంగూర్, నల్ల వెంకయ్యపల్లె , గుడాటిపల్లె గ్రామంలో కాంటలు వేస్తున్న ఓ బ్యాచ్ సరిపడ ధాన్యం లేకపోవడంతో తాము మొలంగూర్ గ్రామంలో కాంటలు వేసేందుకు పనులు కల్పించాలని గోదాం ముందు బైఠాయించారు. ఒకే బ్యాచ్‌కు పనులు కల్పించకుండా రెండు బ్యాచ్‌లకు పనులు కల్పించాలని ఆందోళన చేయడంతో సమాచారం అందుకున్న సహకార సంఘం చైర్మన్ సంజీవరెడ్డి చర్చలు జరిపి రెండు బ్యాచ్‌లకు పనులు కల్పించేందుకు ఒక రోజు అవకాశం ఇవ్వాలని చైర్మన్ సంజీవరెడ్డి సూచించారు. అయినా గన్నీ సంచులు ఇవ్వకుండా గోదాం ముందు నిరసన కొనసాగించగా ఈ విషయమై చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ రెండు బ్యాచ్‌లకు పనులు కల్పించేందుకు శనివారం చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు.

పర్మిషన్ లేని రిసార్ట్... చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాపక్షం/ఇల్లంతకుంట : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో క్రీక్ వాలి అనే అక్రమ రిసార్ట్ నిర్మాణం అయి ఉన్నది. దీనికి ఇంతవరకు గ్రామ పంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేవని స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. అక్రమంగా నిర్మాణమైన ఈ రిసార్ట్ రెండు సంవత్సరాల నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలతో పాటు, అర్ధరాత్రి డిజె సౌండ్‌లు నిర్వహిస్తున్నట్టు సమాచారం. మండల కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరం, కూతవేటు దూరంలోనే అనంతగిరి పోచమ్మ దేవాలయం ఉన్న అధికారులకు కనపడట్లేదా అని మండల ప్రజలు గుసగుసలు పెడుతున్నారు. ఇదే సిరికొండ గ్రామంలో అక్రమ నిర్మాణం చేపట్టారని గ్రామ మాజీ సర్పంచ్‌కి చెందిన ఇంటిని కూల్చేసిన అధికారులు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న రిసార్ట్ పై చర్యలు తీసుకోకపోవడం పట్ల ఏదైనా రాజకీయ పార్టీ నాయకుని ఒత్తిడి ఉందా... లేదంటే అధికారులకు ముడుపులు ముట్టాయేమో అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఇట్టి అక్రమ నిర్మాణంపై పూర్తి విచారణ చేసి, చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కులవృత్తులు ధ్వంసం అయ్యే పరిస్థితి నెలకొంది : గంగుల

ప్రజాపక్షం/కొత్తపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కులవృత్తులు ధ్వంసం అయ్యే పరిస్థితిలు నెలకొన్నాయని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని బావుపేట చెరువులో చేప పిల్లలు వేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నీలివిప్లవం తీసుకొచ్చేందుకు సిఎం కెసిఆర్ కృషి చేశారని, నేడు ఆ పరిస్థితులు లేవన్నారు. నియోజకవవర్గ వ్యాప్తంగా 69 చెరువులలో 42 లక్షల టన్నుల చేప పిల్లలను వేసామని, ఇప్పుడు సగానికి సగం పడిపోయిందని, కేవలం 21 లక్షల టన్నులు మాత్రమే చెరువులలో వేశారన్నారు. జిల్లాలో రెండు కోట్ల 20 లక్షల మెట్రిక్ టన్నుల చేప పిల్లలను పోసేవారని, ఇప్పుడు అది సగానికి పడిపోయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేప పిల్లల పంపిణీ చేసిన విధంగానే కొనసాగాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మత్స్యకార సంఘం అధ్యక్షులు, సభ్యులు పిట్టల రవీందర్, మాజీ ఎంపిటిసి తిరుపతి నాయక్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ముదిరాజ్‌లు, గంగపుత్రులు, బావుపేట ముదిరాజ్ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలలో సురక్షిత వాతావరణంలో విద్య

నూటికి 78 డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే : కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో సురక్షితమైన వాతావరణంలో విద్య నేర్చుతారని, తల్లిదండ్రులు, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గంగాధర మండలం ఆచంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో నూటికి 78 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుగుతున్నాయని, ఇది మంచి విషయమని అన్నారు. మంచి ఆహారం, శుభ్రమైన తాగునీరు, సరిపడా నిద్ర వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని మహిళలకు సూచించారు. ఆరు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు ఇచ్చే మందులు సమయానికి లేని పక్షంలో స్టాకు తెప్పించి రోగి ఇంటికి తీసుకువెళ్లి ఇవ్వాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు జరుగుతున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. సుమారు 50 వేల రూపాయలు ఖర్చయ్యే ఈ పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా జరుగుతున్నాయని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించి బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ శుక్రవారం సభకు హాజరవడం ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన వస్తుందని సూచించారు. అధికారులంతా ఒకేచోట ఉండడం వల్ల ప్రజల సమస్య సత్వరమే పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో జడ్పి సీతఈవో శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ కస్తూరి పాల్గొన్నారు.

వర్గ పోరాటాలతోనే అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాటాలు

ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది

జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

జగిత్యాల : దేశంలో పెట్టుబడిదారీ భూస్వామ్య అవశేషాలతో ఫాసిస్టు పాలన అన్ని వర్గాల ప్రజలపై రాజ్యాంగ సంస్థలపై తీవ్రమైన పైశాచిక దాడులను దోపిడీ అణచివేతల ను కొనసాగిస్తున్న నేపథ్యంలో వర్గ పోరాటాలతో అస్తిత్వ పోరాటాలు ఆత్మగౌరవ పోరాటాలు సామాజిక న్యాయ పోరాటాలు ఐక్య పోరాటాలు కొ నసాగించవలసిన అవశ్యకత ఆసన్నమైందని నేదునూరి జ్యోతి తెలిపారు గురువారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల పార్టీ కార్యాలయం ఎన్నం రాధా అధ్యక్షతలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా స్థాయి సమావేశంలో హాజరై మా ట్లాడుతూ దళితులుగా వెనుకబడిన తరగతులుగా మహిళలుగా భిన్న సెక్షన్లుగా పోరాటాలు కొనసాగిస్తున్న సామాజిక శక్తులు వర్గ పోరాట శక్తితో మమేకమై పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు ఐక్యత పోరాటాలు అవసరమన్నారు. దోపిడీ పాలకవర్గాల రాజ్యాధికారాన్ని కూలదోసి సమసమాజాన్ని నిర్మించుకోవడం ద్వారానే మహిళా సమస్యలతో పాటు సకల సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పేర్కొన్నారు. శ్వేత సౌధంలో కమలా హారిస్ ఓడిపోవడానికి పురుష అహంకార ఆధిపత్య ధోరణి కారణము ఒకటి అని పేర్కొన్నారు. భూమి సంపద దేశంలోని ఆధిపత్య శక్తుల ఆధీనంలో చేరిపోయి సామ్రాజ్యవాదంతో జతకట్టి ప్రజా పోరాటాలని అనిచి వేయచూస్తున్న పాలకులు అంతమయ్యే రోజు ఎంతో దూరం లేదన్నారు గ్రామస్థాయి నుంచి మహిళా సంఘాన్ని నిర్మించి మహిళా హక్కుల పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల శాంత, ఎస్.గంగామణి, సాంబార్ సంతోష, ఎస్.శిరీష, ఆర్.లక్ష్మి , ఎస్.స్వప్న, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై దుకాణ సామాన్లు పెడితే కఠిన చర్యలు

ధర్మపురి సిఐ రాం నర్సింహ్మారెడ్డి

ప్రజాపక్షం/ధర్మపురి : పట్టణంలో రోడ్డుకు ఆనుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులు రోడ్డుపైకి సామాన్లు పెట్టి యాత్రికులకు ఇబ్బంది తలపెట్టవద్దని జగిత్యాల జిల్లా ధర్మపురి సిఐ ఆలపాటి రాం నర్సింహరెడ్డి హెచ్చరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి నిత్యం వందలాది మంది భక్తులు రాకపోకలు కొనసాగుతుండగా పట్టణంలోని వ్యాపారులు పోటాపోటీగా తమ దుకాణాల ముందు రోడ్డుపై సామాన్లు పె ట్టి ఇబ్బంది పెడుతున్నారు. దీని వల్ల స్థానికులు యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం ముందు ఇది మరింత ఎక్కువగా ఉండడంతో సంబంధిత దుకాణ యజమానులతో శుక్రవారం సిఐ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపల్‌సిబ్బంది ద్వారా వేసిన మార్కింగ్ దాటి ముందుకు సామానుపెట్టవద్దని, సిసి కెమెరాలకు అడ్డుగా ఉన్న పరదాలను తొలగించాలని ట్రాపిక్‌కు అంతరాయం కల్గించరాదని సిఐ సూచించారు. మళ్లీ రోడ్డుపైకి సామాన్లు పెట్టి రాకపోకలకు ఇబ్బందులు సృష్టిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ మహేష్, వ్యాపారస్థులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని వసతి గృహ యజమానులు విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ తెలిపారు. ధర్మపురి సర్కిల్ కార్యాలయంలో గురువారం రాత్రి లాడ్జీల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ లాడ్జీలలో వసతి కోసం వచ్చే ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు రిజిస్టర్‌లోనమోదు చేసుకోవాలని ఆసాంఘీక కార్యకలాపాలను నిరోధించేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో రేవంత్‌దే కీలక పాత్ర

సిఎం జన్మదిన వేడుకల్లో ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రసుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ పట్టభద్రుల ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జీవన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ అంచెలంచెలుగా ఎదిగిన రేవంత్‌రెడ్డి ప్రజాజీవితం యువతకు ఆదర్శమన్నారు. ఎన్నికల హామీలను ఇచ్చిన ఒకొక్కటిగా నెరవేస్తు ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. నాలుగు దశాబ్దాలుగా తన వెన్నంటి ఉంటున్న నాయకులు కార్యకర్తలు ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి, జిఆర్ దేశాయ్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, హనుమల్ల జయశ్రీ, నాయకులు బండ శంకర్, రాంచంద్రారెడ్డి, మన్సూర్ అలీ, అబ్బిడి లక్ష్మారెడ్డి , మల్లారెడ్డి, భారీ, మహేష్, రఘువీర్‌గౌడ్, బీరం రాజేష్, ఎన్నం మధుకర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేంధర్, పిప్పరి అనిత, చిట్ల లత తదితరులు పాల్గొన్నారు

బీర్‌పూర్ : జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బిర్‌పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వీట్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండలశాఖ అధ్యక్షులు చెరుపూరి సుభాష్, మాజీ ఎంపిపి మసర్తి రమేష్, ప్రచార కమిటీ చైర్మన్ గుడిసె జితేంధర్‌యాదవ్, నాయకులు బల్మూరి లక్ష్మణరావు, పోలుసాని నవీన్‌రావు, రంగు లక్ష్మణ్, సైండ్ల శ్రీనివాస్, గోడిసెల మురళి తదితరుల పాల్గొన్నారు

శాతవాహన వర్సిటీలో ఒకేసారి డిగ్రీ పరీక్షలు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) పెద్దపెల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ ఆమోదిత డిగ్రీ కళాశాలలో జరిగే ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, సెమిస్టర్ల పరీక్షలను ఒకేసారి నిర్వహించాలని శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ జి. వరప్రసాద్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి వలన డిగ్రీ పరీక్షలు గందరగోళంగా మారాయని, కరోనా రాకముందు ఏ విధంగా అయితే జరిగేదో అదే విధంగా పరీక్షలను నిర్వహించాలని ఆయన అన్నారు .ఒకటి, మూడు,ఐదు,సెమిస్టర్ల పరీక్షలు ఒకరోజు, రెండు ,నాలుగు, ఆరు సెమిస్టర్ల పరీక్షలు ఒకరోజు జరిగేదని, గతం మాదిరిగానే నిర్వహించాలని ఆయన అన్నారు. దోస్త్ వలన మొదటి సెమిస్టర్ పరీక్షలు ఆలస్యం అవుతున్నాయని, ఆ విధంగా జరగకుండా చూడాలని ఆయన అన్నారు. పరీక్షకు, పరీక్షకు మధ్య ఒక్కరోజు సెలవు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయాలు తీసుకోవాలని కోరగా శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అర్నకొండ సాయి ఆజాద్, ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ కార్యనిర్వాహక కార్యదర్శి మామిడి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : వరిధాన్యం మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కథలాపూర్ మండలంలోని సిరికొండ బొమ్మెన గ్రామాలలో, భీమారం మండలంలోని మన్నెగూడెం, దమ్మన్నపేట వల్లంపల్లి గ్రామాలో ఫ్యాక్స్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది. ధాన్యానికి సంబంధించిన తేమ ఏవిధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏవిధంగా ఉందని తనిఖీ చేశారు. సంబంధిత ఎఇఒను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని అడిగి తెలుసుకున్నారు. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్‌రెడ్డి, ఎంఆర్ఓ వసంత, డిఆర్‌డిఓ రఘువీర్, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేంధర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ జితేంధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి భూసేకరణపై పత్యేక శ్రద్ధ

అధికారులను ఆదేశించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి : వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవా రం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో భూ సేకరణ అంశాలపై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించా రు. అనంతరం మాట్లాడుతూ వరంగల్ మంచిర్యాల 136 జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ త్వరగా ముగిసేలా చూడాలని అధికారులకు సూచించారు. అవార్డు పాస్ చేసిన భూసేకరణ కేసులను సంబంధిత జాతీయ రహదారి అథారిటీకి అప్పగించాలని, పెండింగ్‌లో ఉన్న పెమెంట్స్ యొ క్క వివరాలను తెప్పించుకొని త్వరగా పూర్తి చేసేలా చ ర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. అనంతరం సింగరేణి సంబంధించి పెండింగ్ ఆర్&ఆర్ సమస్యలపై రివ్యూ నిర్వహించి అధికారులకు క లెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశం లో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సింగరేణి భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీరాము లు, సంబంధిత తహసీల్దార్ లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజన్నకు 55 కోడెలు కట్టిన కాంగ్రెస్ నేతలు

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రజా పక్షం /వేములవాడ : వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ముందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, నంది కామన్ వద్ద అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో 55 కోడెలను కట్టేసి కోడె మొక్కలు చెల్లించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణా కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న ఆలయం నుండి సిఎం రేవంత్ రెడ్డికి 55వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడే మొక్కులు చెల్లించడం జరిగిందన్నారు. వేములవాడ పట్టణాన్ని, ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు రూ.50కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు.వేములవాడ నియోజకవర్గంతో పాటు రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని స్వామివారిని వేడుకున్నాం. రేవంత్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గంతో పాటు రాజన్న ఆలయం అభివృద్ధి చెందుతుందని సంపూర్ణ నమ్మకం కలుగుతుందని అయన అన్నారు. త్వరలోనే సిఎం రేవంత్ జిల్లా పర్యటనకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.

కరీంనగర్ డెయిరీ కాలుష్యంతో జనం అవస్థలు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ డెయిరీ కాలుష్యంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డెయిరీ నుంచి వచ్చే వాసన భరించలేకపోతున్నామని, భూగర్భజలాలు కలుషితమై రోగాలు వస్తున్నాయని హైదరాబాద్‌లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎదుట స్థానికులు శుక్రవారం ధర్నాకు దిగారు. దీంతో స్పందించిన ఆఫీసర్లు పూర్తిస్థాయిలో ఎంక్వైరీ చేసి రెండు నెలల్లో డెయిరీ తరలించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ఐదు దశాబ్దాలుగా ఉన్న డెయిరీలో గత పదేళ్లుగా ఉత్పత్తి పెరిగింది. ఈ క్రమంలోనే చుట్టూ ఉన్న కాలనీలకు దుర్వాసన వస్తుండడం, భూగర్భజలాల్లో టిడిఎస్ స్థాయి ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో స్థానికులు బోరు వాటర్‌ను వాడుకోలేని పరిస్థితి ఏర్పడింది. గ తంలో అనేక సార్లు ఆఫీసర్లకు ఫిర్యాదులు చేసినా ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి.

గొయ్యి తీసి వ్యర్థాల డంపింగ్

డెయిరీ నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం రీసైకిల్ భూమిలో ప్రొక్లెయినర్‌తో గొయ్యి తీసి పాతిపెడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో భూగర్భజలాలు తీవ్రంగా కలుషితం కావడంతో ఆ నీళ్లు వాడిన తాము చర్మవ్యాధు బారినపడుతున్నామని, తాగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లోని వంట సామాన్లు, గేట్లు సైతం పనికిరాకుండా పోతున్నాయని చెబుతున్నారు. గ్రౌండ్ వాటర్ కాలుష్యం కారణంగా తమ ఇళ్లల్లో బోరు నీళ్లలో టిడిఎస్ లెవల్ 3500గా ప్రమాదకర స్థాయిలో ఉందని స్థానిక కార్పోరేటర్ బోనాల శ్రీకాంత్ వెల్లడించారు. బోరు నీళ్లు వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడానికి ఏమాత్రం అనువుగా లేవని, అసలు తాగే పరిస్థితి లేదని తెలిపారు.

డెయిరీ వ్యర్థాలతో భరించలేని దుర్వాసన

డెయిరీ నుంచి వెలువడే వ్యర్థాల కారణంగా పద్మనగర్ మొదలుకొని, రాంనగర్, మంకమ్మతోట వరకు దుర్వాసన వస్తోందని, కొన్ని సార్లు తమకు శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా మారుతోందని స్థానికులు వెల్లడించారు. అంతేగాక డెయిరీ చిమ్నీ నుంచి దట్టమైన పొగలు వస్తున్నాయి. ఆ పొగ నుంచి వచ్చే బూడిద ఇళ్లపై పేరుకుపోతుందని, గాలి ద్వారా ఇళ్లలోకి రావడంతో వృద్ధులు, చిన్నపిల్లలు శ్వాసకోశ సమస్యలు, అస్తమా బారిన పడుతున్నారన్నారు.

వాయు,జల కాలుష్యాన్ని నియంత్రించాలి

డెయిరీ నుంచి వెలువడుతున్న వాయు, కాలుష్య నియంత్రణకై అనేక మార్లు పోరాటాలు చేసాం. సమస్యలను తక్షణం స్పందించాలని కోరినా స్పందన లేదు. డెయిరీ నుంచి వెలువడే వ్యర్థాలు భూమిలో, నీటిలో, గాలిలో కలవకుండా .. అదే విదంగా డెయిరీ నుంచి వస్తున్న దుర్వాసన

ఉపముఖ్యమంత్రి భట్టీకి సిపిఐ వినతి

ప్రజాపక్షం/బోనకల్ : మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టీవిక్రమార్కకు సిపిఐ బృందం వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రం నుంచి ఆళ్లపాడు రోడ్డు వైపుకు, జగ్గయ్యపేట రోడ్డు వైపుకు, రావినూతల రోడ్డు వైపుకు, ఖమ్మం రోడ్డు వైపుకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఖమ్మం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని ఆర్టిసి బస్టాండ్ మార్చేందుకు కృషి చేయాలని కోరారు. ఆర్వోబి బ్రిడ్జి కింద చిరువ్యాపారం చేసుకునే వారికి వీరికి మార్చిన ఆర్టిసీలో స్థలాలు ఇచ్చి చిరువ్యాపారం చేసుకునేలా కృషి చేయాలని కోరారు. బోనకల్ గ్రామ పంచాయతీ రింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఒకే ఇంటిలో 3,4 కుటుంబాలు జీవిస్తున్నాయని, అటువంటి వారికి స్వంత స్థలం లేకపోయిన ఇంటిపైన నిర్మాణం చేసుకునేలా సడలింపు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇంటిని ఇంటిపై మొదటి అంతస్థుగా నిర్మించికునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మృతిచెందిన ఆటోకార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. చిరు నోముల, బోనకల్ వైపు నుంచి రైల్వే స్టేషన్‌కు సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, కొంగర భాస్కరరావు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండా

సిపిఐ జిల్లా నాయకులు దొండపాటి రమేష్

ప్రజాపక్షం/కొణిజర్ల : ప్రజాసమస్యల పరిష్కారమే సిపిఐ ఎజెండా అని గ్రామస్థాయినుంచి ప్రతి ఒక్క కార్యకర్త ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పార్టీ జిల్లా నాయకులు, కొణిజర్ల మాజీ జెడ్పీటిసి దొండపాటి రమేష్ అన్నారు. సిపిఐ వంద వసంతాల సందర్భంగా మండల పరిదిలోని తుమ్మలపల్లిలో శుక్రవారం సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ వంద వసంతాల సందర్భంగా గ్రామాల్లో వాడవాడనా వేడుకలు జరగబోతున్నట్లు తెలిపారు. మండలంలో తుఫానుకు దెబ్బతినగా మిగిలిన పత్తిని సిసిఐ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్‌లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రం కొణిజర్ల నుంచి తుమ్మలపల్లి మీదుగా దనబండవరకు బిటి రోడ్డువేయాలన్నారు. తుమ్మలపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ ఈజిఎస్ నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కట్ల సత్యం , గడల శ్రీనివాసరావు , షేక్ సైదులు , బోనేపల్లి రాజనారాయణ , బొడ్డుపల్లి కోటేశ్వరరావు, ఎర్ర వెంకన్న పాల్గొన్నారు.

త్యాగాల చరిత్ర సిపిఐది

ప్రజాపక్షం/బోనకల్ : సిపిఐ సభ్యత్వ పునర్దురణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి వంద వసంతాలు పూర్తయిందని, అనేక త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో గ్రామానికి చెందిన బోళ్ల లక్ష్మయ్య, చల్లి వీరస్వామి, పిల్లలమర్రి లక్ష్మీ నారాయణ, ఆకెన వెంకటరాములు, దారగాని వెంకటేశ్వర్లు తదితరులు పోరాడిన ఘనమైన చరిత్ర ఉన్న గ్రామం ముష్టికుంట్ల అని కొనియాడారు. వీరితో పాటు బొడ్డుపల్లి వెంకయ్య, బొడ్డుపల్లి నాగయ్య, అప్పయ్య, జక్కా నాగభూషణం పార్టీ కోసం అనేక తాగాలు చేశారని కొనియాడారు. ముష్టికుంట్ల గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు బోయినపల్లి బసవయ్య, బోళ్ల ప్రసాదరావు, కొంగర భాస్కరరావు, బి సైదేశ్వరరావు, జక్కా సుశీల, బొడ్డుపల్లి నాగరత్నం, కొంగర మధురం, వెంగళ రేణుక పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎఐఎస్ఎఫ్ ధర్నా

ప్రజాపక్షం/గుండాల : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ముందు విద్యార్థులతో ఆందోళన నిర్వహించి తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా సహాయ కార్యదర్శి షాహిద్ మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్యకోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, ఈ పథకంతో ఎంతోమంది పేద విద్యార్థులు లబ్దిని పొందారన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పవన్, కళ్యాన్, వరున్, నాసీర్, రవివర్మ, యశ్వంత్ పాల్గొన్నారు.

ఎన్ఎఫ్ఐడబ్ల్యు సభ్యత్వ నమోదు

ప్రజాపక్షం/భద్రాచలం : భారతీయ జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ ఐడబ్ల్యు పట్టణ సమితి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సాగుతోంది. శుక్రవారం పాల్వంచ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో సభ్యత్వాలను పలుపురికి అందజేశారు. మహిళా సంఘం సభ్యత్వాన్ని చెరుకూరి పార్వతికి అందజేసి సిపిఐ గొప్పతనాన్ని, వందేళ్ల చరిత్రను, అనుబంధ మహిళా సంఘం విశిష్టతను వివరించారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాలను నిర్వహించునుండటంతో, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో నియోజకవర్గాభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్న నేపథ్యంలో పలువురు మహిళలు ఆకర్షితులై సభ్యత్వాలు స్వచ్ఛందంగా తీసుకుంటున్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీశంశెట్టి పద్మజతో పాటు గాలి పద్మ, దాసరి లక్ష్మీ , కామిశెట్టి అప్పమ్మ, ఉమా పాల్గొన్నారు.

14న 'నేను.. నా మధిర' క్లీన్ అండ్ గ్రీన్ ప్రారంభం

మధిర మున్సిపాలిటీతో పాటు మండలాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు

డిప్యూటీ సిఎం భట్టి

ప్రజాపక్షం/మధిర : నవంబర్ 14న దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా మధిర నియోజకవర్గంలో 'నేను నా మధిర' క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క అధికారులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమావేశానికి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ హాజరయ్యారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనులు, రూపొందించిన ప్రణాళికలు తదితర అంశాలు మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ ఉపముఖ్యమంత్రి భట్టికి వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో ప్రతిచోట పచ్చదనం ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. పాత డంపింగ్‌యార్డ్‌కు వెళ్లే ఇంటర్నల్ రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. మధిర మున్సిపాలిటీకి ఆధునాతన కార్యాలయం ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వీధుల్లో వీధిదీపాలు వెలిగే విధంగా నిత్యం పర్యవేక్షణ చేయాలని, పట్టణంలో వరద ముంపు ప్రాంతాల్లో సిసి రోడ్ల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలన్నారు. వరదల సమయంలో వైరా నది పొంగుతున్న నేపథ్యంలో రాయపట్నం బ్రిడ్జి నుండి రైల్వే బ్రిడ్జి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించేలా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. మధిర పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు అవసరమైన స్వీపింగ్ మిషన్లు కొనుగోలు చేయాలని తెలిపారు. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి నీటిపారుదలశాఖ ఇరిగేషన్ డిఈ నాగ బ్రహ్మయ్య సంబంధిత అధికారులతో సమీక్షించారు. మహాదేవపురం ఎత్తిపోతల పథకం పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని, జాలిముడి ఎడమ, కుడి కాలువలు పరిశీలన చేసి మరమ్మత్తులు ఉంటే వాటి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్లు రాంబాబు, ఉషా శారద, సునిత, ఎల్జిబెత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అభివృద్ధిలో బోనకల్‌కు ప్రత్యేక స్థానం

బోనకల్ : మధిర నియోజకవర్గం అన్ని రంగాలలో ముందు నిలపటంతో పాటు, అభివృద్ధిలో బోనకల్‌కు ప్రత్యేకస్థానం కల్పిస్తానని డిప్యూటీ సిఎం భట్టీ అన్నారు. మండల పరిధిలోని బోనకల్ నుంచి రాయన్నపేటకు నిర్మించనున్న రెండు లైన్ల రోడ్డుకు మండల కేంద్రంలో శ్రీదుర్గా పిక్చర్ సెంటర్‌లో శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి, ఆర్డిఓ నరసింహరావు, తహసీల్దార్ పున్నం చందర్, ఎంపిడిఓ రురావత్ రమాదేవి, టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జడ్పీటిసి మోదుగు సుధీర్‌బాబు, వైఎస్ ఎంపిపి గుగులోత్ శ్రీను, బిపి నాయక్, భద్రునాయక్, భాగం నాగేశ్వరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మం, మాజీ సర్పంచ్ భూక్యా సైదానాయక్, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, కొంగర భాస్కరరావు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

మధిరలో అభివృద్ధిని పరుగు పెట్టిస్తా

చింతకాని : మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. శుక్రవారం చింతకాని మండలంలో బిటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ నియోజకవర్గంలో లింకు రహదారులన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. వారంలో రెండు రోజులు నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షిస్తానన్నారు. చింతకానిలో ఇందిరా డైరీని ఏర్పాటు చేస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గకేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ జి.నరసింహారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి, నాయకులు భాస్కర్, కూరపాటి కిషోర్, కిలారు మనోహర్, ఓర్సు వీరభద్రం, బందెల నాగార్జున, కొండపల్లి శేఖర్‌రెడ్డి, నల్లమోతు శేషగిరి, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, తహసీల్దార్ అనంతరాజు, ఎంపిడిఓ రామయ్య, పిఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎఇ రాంబాబు పాల్గొన్నారు.

మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా

ఎస్‌పి రోహిత్ రాజు

ప్రజాపక్షం/కరకగూడెం : మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్‌పి రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం ఎస్‌పి రోహిత్ రాజు ఏడూళ్ల బయ్యారం, కరకగూడెం పోలీస్ స్టేషన్లను సందర్శించారు. విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలీస్‌స్టేషన్లో పనిచేసే సిబ్బందికి పోలీస్ శాఖ తరఫున కేటాయించిన ప్రభుత్వ సామాగ్రిని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులపరంగా, వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. వర్తికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోఉండాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించే విధంగా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్ఐ రాజేందర్, ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ మరియు టిఎస్ఎస్‌పి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయసంస్థ సేవలు వినియోగించుకోండి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

ప్రజాపక్షం/జూలూరుపాడు : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని సంస్థ సెక్రటరీ జి.భానుమతి సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా శుక్రవారం జూలూరుపాడులోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలని తెలిపారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందన్నారు. బాల కార్మిక చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అన్నారు. విద్యార్థులు చెడు మార్గాలను వీడనాడి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అందుకు క్రమశిక్షణ చదవాలన్నారు. మరియు ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి హాస్టల్ ను తనిఖీ నిర్వహించారు. కిచెన్ రూమ్, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం మరియు నాణ్యమైన విద్యను అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్‌రావు, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, న్యాయవాది తెల్లబోయిన రమేష్, ప్రిన్సిపల్ పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎద్దుల బలప్రదర్శన పోటీలు

పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాసరెడ్డి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న తెలుగు రాష్ట్రల స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 12 నుంచి 15 వరకు ఒంగోలు జాతి బలప్రదర్శన పోటీలను నిర్వహించనున్నారు. ఎపి, తెలంగాణలకు చెందిన పలు ఎద్దుల జతలు పోటీలకు రానున్నాయి. పోటీలను విజయవంతం చేయాలని నిర్వహాకులు కోరారు. పోటీలకు సహకరిస్తున్న మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ చిట్యాల రమేష్. దండా సత్యనారాయణ, దండా వెంకటేశ్వర్లు, నవీన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం



ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

ప్రజాపక్షం/వైరా : రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయమన్నారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కులగణన సర్వేపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి కుల గణన సర్వేను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాలకు అభివృద్ధి పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో కుల గణన సర్వేను ప్రారంభించామని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసే కులగణన సర్వేను పూర్తి చేయాలని కోరారు. కాగ్రేస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫి పథకం పేదలకు ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

తప్పిదాలు లేకుండా సర్వే : ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు : కల్లూరులోని ఖాన్ ఖాన్ పేట గ్రామంలో శుక్రవారం సమగ్ర సర్వేను ఎమ్మెల్యే రాగమయి ప్రారంభించారు. పకడ్బందీగా ఎలాంటి తప్పులు లేకుండా, పూర్తిస్థాయిలో కుటుంబాల నుంచి సమాచారాన్ని సేకరించి, పొందుపరచాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రతిష్టాత్మకంగా ప్రత్యేకంగా అందరికీ ఉపయోగపడే ఈ సర్వేను సిబ్బంది, సూపర్వైజర్లు, అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఎలాంటి ఇబ్బందులు తప్పిదాలు లేకుండా నిర్వహించాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యేలు

ప్రజాపక్షం/కల్లూరు : కల్లూరులోని మార్కెట్ కమిటీ ఆవరణలో సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ఎమ్మెల్యే రాగమయి మరియు కాంగ్రెస్ నాయకులు దయానంద్ భారీ ర్యాలీతో కొత్త బస్టాండ్ నుంచి మార్కెట్ కమిటీ ఆవరణ వరకు ఆటోలతో ర్యాలీతో నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీలో తల్లాడ, కల్లూరు ,పెనుబల్లి మండలాలకు చెందిన ఆటో కార్మికుల మధ్య సిఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కట్‌చేసి, నిత్యవసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, ఆళ్లకుంట నరసింహారావు, ధారా రంగ పాల్గొన్నారు.

సత్తుపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేంసూరు, సత్తుపల్లి మండలాలకు చెందిన ఆటో కార్మికులకు రూ.35 లక్షల విలువ గల నిత్యావసరాలు, బియ్యం పంపిణీ చేశారు. పట్టణంలోని సిద్దారం రోడ్డులో గల ఎంఆర్ గార్డెన్ నుంచి వెయ్యి ఆటోలతో పట్టణంలో భారీ ప్రదర్శన, ర్యాలీ తీశారు. అనంతరం జేవిఆర్ డిగ్రీ కళాశాల ప్రాగణంలో ఏర్పాటు చేసిన వేడుకలలో చిత్రకారిణీ నిర్మలసాయిశ్రీ పెన్సిల్ ద్వారా గత 3 నెలల నుండి శ్రమించి గీసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఆందించిన సంక్షేమ పథకాలకు సంబందించిన 54 చిత్రాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పాఠశాల చిన్నారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు,మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలరాణి,కౌన్సిలర్లు పద్మ జ్యోతి,నాగలక్ష్మి ,గ్రాండ్ మౌలాలి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివవేణు,మానుకోట ప్రసాద్, నాయకులు చల్లగుళ్ళ నర్సింహారావు,గాదే చెన్నారావు,కమల్‌పాషా,వినుకొండ కృష్ణ,కొత్తూరు ప్రభాకర్ రావు, ఉడతనేని అప్పారావు,మహేష్ పాల్గొన్నారు.

వైరా : వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, దొడ్డా పుల్లయ్య, దాసరి దానియేలు, సూరంపల్లి రామారావు, పొదిల హరినాథ్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పనితి శ్రీను, పల్లపు కొండలు, పగడాల మంజుల, పనితి సైదులు, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, వన్నవరపు కొండలు, మల్లు రామకృష్ణ, పొట్టపల్లి శ్రీను, ఐవి.నాగేశ్వరరావు, దారావత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు

జయశంకర్ కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట, మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి 9వ తేదీ శనివారం, 10వ తేదీ ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డేస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు.

రెజ్లింగ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాపక్షం/ నర్సంపేట : రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు నర్సంపేట జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం విద్యార్థులను ఎంఈవో కొర్రసారయ్య అభినందించారు. ఎంఇఒ మాట్లాడుతూ ఈ నెల 1న జెఎన్ఎస్ హన్మకొండ లో జరిగిన 68వ ఎస్జీఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి రెజ్లింగ్ అండర్ 17విభాగంలో పోటీలలో నర్సంపేట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మహమ్మద్ ముబీన్, మహమ్మద్ అమీర్ లు ప్రథమ స్థానం సాధించి, రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు హైదరాబాద్ జిల్లాలో ఈ నెల 9నుండి నుండి 11 వరకు జరుగనున్నట్లు తెలిపారు. పాఠశాల పిడి కోట రాంబాబు, విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్. రమేష్, జి.శ్రీనివాస్, డి.రమేష్, ఎం. రమేష్, ఎస్. ఉమామహేశ్వర్. పి. రవికుమార్, గోపాల్ రావు, బిక్షపతి, బుచ్చి రాములు, బాల, శైలజ, వీరస్వామి పాల్గొన్నారు.

మావోయిస్టుల డంప్ స్వాధీనం

ప్రజాపక్షం/ఏటూరునాగారం: విశ్వసనీయ సమాచారం మేరకు మావోయిస్టుల డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ములుగు ఎస్పి డాక్టర్ శబరీష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తాడ్వాయి మండల పరిధిలో గల బంధాల రిజర్వ్ అటవీ ప్రాంతంలోని ఒడ్డుగూడెం గ్రామ సమీపంలో వెట్టే వాగు వద్ద సిపిఐ మావోయిస్టు ఆయుధాల డంప్ ఉందన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ములుగు జిల్లా పోలీసులు బిడి టీమ్ బృందాలు అనుమానాస్పద ప్రాంతానికి చేరుకొని సోదాలు నిర్వహించగా ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టులు అమర్చినటువంటి ఆయుధాల డంప్‌ను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. 7.62 ఎంఎం ఎస్ఎల్ఆర్; 7.62 ఎంఎం ఎస్ఎల్ఆర్, 30..06 ఎంఎం స్ప్రింగ్ ఫీల్డ్, 7.62 ఎంఎం లైవ్ రౌండ్స్ 108, 30...60ఎంఎం లైవ్ రౌండ్స్ 30, 8 ఎంఎం లైవ్ రౌండ్స్ 25, 12 బోర్ కార్‌డ్రిజ్స్ 2, ఎస్ఎల్ఆర్ మ్యాగజీన్స్ 02, 04 మ్యాగజిన్ పంచెస్, మొత్తం మూడు తుపాకులు, 165 లైవ్ రౌండ్స్‌ని, డంప్ నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నేడు న్యాయ సేవాధికార సదస్సు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : నేడు న్యాయ సేవాధికార సంస్థ అవగాహన సదస్సు శనివారం హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తులు తెలిపారు.న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్, హన్మకొండ కోర్టు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయసేవాధికారసంస్థవరంగల్, హనుమకొండ చైర్మన్‌లు బి.వి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా శనివారం అంబేద్కర్ భవన్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ నుండి వైకల్యం కలిగిన వారికి లింబ్స్, వీల్ చైర్లు, క్రచర్స్, హియరింగ్ ఎయిడ్స్ అందించడం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు

జనగామ కలెక్టర్ రజ్వాన్‌బాష షేక్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రజ్వాన్ బాష షేక్ తెలిపారు. ఇప్పటికే 18 ఏండ్లు నిండిన వారు 1 జనవరి 2025 నాటికి 18 ఏండ్లు నిండే వారు నమోదు చేసుకోవాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వినయోగించుకోవాలన్నారు. ఈ నెల 9,10 తేదీల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలు సరిజేసుకోవాలన్నారు.

జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం పర్యటన

గత వారం రోజుల నుండి జిల్లాలోని వివిధ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపట్టిన పనులపై జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. శుక్రవారం బృంద సభ్యులతో కలిసి మాట్లాడారు. గత వారం రోజులుగా 10 గ్రామాల్లో పర్యటించి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అమలు చేసిన పనుల వివరాలు, వాటి అభివృద్ధిన పరశీలించామన్నారు. ఆయా పథకాలు పక్కాగా అమలయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డిఓ పీడి వసంత పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ప్రజాపక్షం/రాయపర్తి: ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో గిట్టు బాటు ధర లభిస్తుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరి కొండ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్ర భాకర్, మహేందర్‌రెడ్డి, ఎసిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా సమ్మయ్య, గోవర్ధన్‌రెడ్డి,ఉల్లెంగుల నర్సయ్య,ఇల్లందుల భగవాన్, మాధంటి సుదర్శన్ రెడ్డి,ఉబ్బని నవీన్, పీరని ప్రవీణ్, యాకుబ్, రామ, సీఏ రాము ఉన్నారు.

విద్యతోనే సమాజంలో ఉన్నతస్థాయి

ప్రజాపక్షం/వేలేరు: విద్యార్థులు విద్యలో రాణించి తల్లిదండ్రులు, సమాజం గర్వించే విధంగా ఉన్నతస్థానంఉండాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం అన్నారు. శుక్రవారం వేలేరు మండలం గొల్లకిష్టంపల్లి గ్రామశివారు కస్తూర్భాగాంధి పాఠశాలలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఆద్వర్యంలో జరిగిన జూనియర్ కళాశాల నిర్మాణ శంకుస్తాపనలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య పాల్గొన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ కస్తూర్భాగాంధి పాఠశాలను నాడు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వేలేరు మండలానికి కెజిబివిని మంజూరు చేయించడమేకాకుండా విద్యార్థులు 10వతరగతి వరకే చదివి మధ్యలోనే చదువులు మానేయడం వలన బాల్యవివాహాలు జరిపించడం జరుగుతుందనే ఉద్దేశంతోనే ఇంటర్‌మీడియెట్ వరకు ఉండాలనే ఉద్దేశంతోనాటి కేంద్రమంత్రి జవదేకర్‌తో మాట్లాడి కెజిబివి పాఠశాలలో ఇంటర్‌మీడియెట్‌ను కూడా ప్రారంబించామని తెలిపారు. నేడు జూనియర్ కళాశాల నిర్మాణానికి 3.25 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నానన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతువేదికలో తహశీల్దార్ హెచ్ కోమి ఆద్వర్యం లో 27 మందికి కళ్యాణ లక్ష్మి, 8సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ కెజిబివి పాఠశాల విద్యార్థులకు తన వంతుగా పూర్తి సహాయసహకారాలు అందిస్తానన్నారు. ఉన్నత చదువులు చదివి సమాజానికి సేవచేసేవిధంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆర్‌డిఒ రాథోడ్ రమేష్, డిఇఒ వాసంతి, ఎఆర్ఒ కోమి, ఎంపిడిఒలక్ష్మి ప్రసన్న, ఎంఇఒ చంద్రమౌళి, స్పెషల్ఆఫీసర్ స్రవంతి, ఇంజనీర్ రూప ఉన్నారు.ఇదిలాఉండగా వేలేరు మండలకేంద్రంలోని రైతువేదికవద్ద రేవంత్‌రెడ్డి జన్మదినవేడుకల సంధర్భంగా కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య సంబరాలు జరుపుకున్నారు.మాజీఎంపిపి సమ్మిరెడ్డి,మాజీకుడా డైరెక్టర్ యాదగిరి,మాజీ సర్పంచ్‌లు విజయపురి మల్లికార్జున్,రాజిరెడ్డి, మాజి ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, నాయకులు కత్తి సంపత్, మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, సలీమాలిక్ ఉన్నారు.

అధిక తేమతో పత్తి తేవొద్దు

కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/చిట్యాల: పత్తి మిల్లర్లు రైతులను మోసం చేయొద్దని నిబంధనలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని, రైతులు కూడా అధిక తేమ ఉన్న పత్తిని మిల్లుల వద్దకు తేవద్దని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం శ్రీబాల మురుగన్ కాటన్ ఇండస్ట్రీస్, శ్రీ ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్‌లను రాహుల్ శర్మ తనిఖీ చేశారు. అనంతరం వే బ్రిడ్జి పని తీరు, పత్తిలో తేమ శాతం పరీక్షలు, పత్తి మిల్లుల పని తీరును పరిశీలించారు. పత్తి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయం, లేదా రెవెన్యూ శాఖల నుంచి జారీచేసిన ధృవీకరణ పత్రాలను తీసుకురావాలని సూచించారు. రైతులకు స్వల్ప వ్యవధిలోనే డబ్బును వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మార్కెటింగ్ అధికారి కనకశేఖర్, తహశీల్దార్ హేమ, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాటన్ మిల్లర్ల యజమానులు బచ్చు భాస్కర్, ఆకుల రాజయ్య, సీసీఐ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌వి అసత్య ఆరోపణలు

ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి : బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ నాయకులు చెబుతున్నట్లుగా 90 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంలో జాప్యం జరిగిందని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. గండ్ర సత్యనారాయణరావు చొరవతో భూపాలపల్లి పట్టణ అభివృద్ధి కోసం అనేక ప్రాజెక్టులకు నిధులను తెచ్చారు. బిఆర్ఎస్ నాయకులు చెబుతున్నట్లు గతంలో పనులకు 60 కోట్లు ఖర్చు చేసినట్లుగా పేర్కొన్నప్పటికీ, వాటి పనితీరులో పారదర్శకత లేకుండా ప్రజా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీరు దయ్యాలు వేదాలు పలుకుతున్న చందంగా ఉందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీలో కాంగ్రెస్ పార్టీ ప్రామాణికతను పాటించిందని, ఎవరికి అర్హత ఉందో వారికి మాత్రమే ఇండ్లు కేటాయించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. పిప్పాల రాజేందర్, బుర్ర కొమరయ్య, క్యాథరాజు సాంబమూర్తి, కౌన్సిలర్లు శిరుప అనిల్, చల్ల రేణుక, బీర్తి పృథ్వీరాజ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ వ్యాపారాలను నియంత్రిస్తాం: ఎస్‌పి కిరణ్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గంజాయి, డ్రగ్స్, ఆర్థిక నేరాలు, దొంగతనాలు, ప్రభుత్వ నిషేధిత అక్రమ వ్యాపారాల నియంత్రణే లక్ష్యంగా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ను జిల్లా కేంద్రంలో ప్రారంభించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్మూడ్ రిజర్వు ప్రధాన కార్యాలయ సమీపంలో సిసిఎస్ ను ఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ, నేరగాళ్లు ఎప్పటికప్పుడు నేరం చేసే విధానాన్ని మార్చుతూ, ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు సమస్యలు తలెత్తితే, పోలీసులను ఆశ్రయించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో భాదితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కృషిచేస్తుందని ఎస్పి పేర్కొన్నారు. సిసిఎస్ లో ప్రస్తుతం ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐలు,హెడ్‌కాన్స్టేబుల్, కానిస్టేబుళ్లు ఉన్నారని, సిసిఎస్ అధికారులు నేరాల నియంత్రణ, సమాచారం సేకరణ, కేసుల దర్యాప్తు చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సీ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ , నగేశ్, రత్నం, సి.సిఎస్, ఎస్ఐలు రమేష్ ,సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే సమగ్రంగా జరగాలి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : ఆరుకాలం కష్టపడి పండించన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన రైతులను ఇబ్బంది పెట్టొద్దని, డబ్బుల చెల్లింపు సైతం సకాలంలో జరగాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ అధికారి టి వినయ్‌కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ మున్సిపాల్టీలోని మూడోవార్డులో సర్వేను పరిశీలించారు. కోమళ్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు పక్రియను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్,సుహాసినిలతో కలిసి కలెక్టరేట్‌లో సమీక్షించారు. వినయ్‌కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోలు చేయాలని, టోకెన్ల పద్ధతి పాటించాలని, రైతులు రోజుల తరబడి వేచి ఉండకుండా చూడాలన్నారు. ప్రత్యేక అధికారులు, క్లస్టర్ అధికారులు, సూపర్‌వైజర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధులు సక్రమంగా పాటించాలన్నారు. సమగ్ర సర్వే డేటా ఎంట్రీని సూపర్ వైజర్లు పరిశీలించాలని, మండలాలు, గ్రామాలు, బ్లాక్‌ల వారిగా కుటుంబ సమగ్ర వివరాలను సరిచూసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సిఈఓ మాధురీషా, జనగామ ఆర్‌డిఓ గోపిరామ్, మునిఇ్సపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, వ్యవసాయ శాఖ అధికార రామారావు నాయక్, జిల్లా పౌరసరపరాల శాఖ అధకారి సరస్వతి, డిఆర్‌డిఓ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు తుంగలో తొక్కి బదిలీలు

సిడిపిఒను సస్పెండ్ చేయాలి

దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

ప్రజాపక్షం/ఏటూరునాగారం: ములుగు జిల్లా ఏటూరునాగారంమండలంలోఅంగన్‌వాడీ టీచర్ల బదిలీలలో అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా బదిలీలు చేపట్టడం జరిగిందని దళితగిరిజన ప్రజా సంఘాల నాయకులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని మానసపల్లి అంగన్‌వాడీ సెంటర్ 1లో శుక్రవారం గ్రామస్తులు ప్రజలు, దళిత, గిరిజన ప్రజా సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. నిబంధనలకువిరుద్ధంగాబదిలీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీచర్‌ను సెంటర్ నుండి వెళ్ళిపోవాలని కోరారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ దళిత గిరిజనులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గ్రామస్తులతో కలిసి దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు, తెలంగాణ మాల మహానాడు, ఎంఆర్‌పిఎస్, నేతకాని హక్కుల పోరాటసమితి,జాతీయ మానవ హక్కుల కమిటీ నాయకులు నెగరికంటి సురేష్ మదరి మధు, నరేష్, ఎలుగు శ్రీకాంత్, గంపల రవి, ఎల్లయ్య, గొట్టే రవి, లాల్వయ, ఎర్ర ముత్తయ్య, ప్రశాంత్, రాజు, కృష్ణ, సారయ్య, ఎలుగు నరేష్, గద్దల రాము, నరసయ్య, తోలం వెంకటనారాయణ, సోయం లక్ష్మణరావు, ఎట్టి సంతోష్, యాలం వీరయ్య, సోయం నరేందర్, కుడువుల హనుమంతరావు, మహిళా సంఘం నాయకురాళ్లు ఎలుగు నాగమణి, సమ్మక్క, సంధ్య మాట్లాడారు.ఏటూరునాగారం గ్రామ పంచాయతీలోని మానసపల్లివన్ 12వ వార్డు, భూటారం ప్రాంతంలోని దారిద్ర్య రేఖకు దిగువనున్న దళిత గిరిజన గ్రామాలలో కొంత కాలంగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో టీచర్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. దళిత గిరిజనుల అమాయకత్వం ఆసరాగా చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా వేరే గ్రామాలకు చెందిన అనర్హులైన గిరిజనేతరులను సిడిపిఓ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమంగా బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన అర్హులైన ఎస్‌సి, ఎస్‌టిలనువార్డుల వారీగా బదిలీ చేయాల్సిన జీవో37, జీవో 4 నిబంధనలు పాటించకుండా అధికారులను తప్పుదోవ పట్టించి బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు. సిడిపిఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

మావోయిస్టుల కదలికలపై నిఘా

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: వార్షిక తనిఖీల్లో భాగంగా పేరూరు పోలీస్ స్టేషన్‌ను ములుగు జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ తనిఖీ చేశారు. స్టేషన్ రిసెప్షన్‌లో గల రికార్డ్స్‌ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితిగతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని సిబ్బంది యొక్క నైపుణ్యాన్ని పరిశీలించారు. ఎస్పి మాట్లాడుతూ పేరూరు పోలీస్‌స్టేషన్ చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలు ఛత్తీస్‌గడ్‌తో అంతరాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నందున మావోయిస్టుల కదలికలపై నిఘా ఉంచాలని, గంజాయి రవాణాపై ఎక్కువగా దృష్టి సారించాలని తెలిపారు. అలాగే పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధిత వ్యక్తుల నుండి ఫిర్యాదు అందగానే విచారణ చేపట్టాలని ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. డిఎస్‌పి డిసిఆర్‌బి రాములు, సిఐ వెంకటాపురం కుమార్, పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్‌ఉన్నారు.

గుట్కాలు అమ్మితే చర్యలు

ప్రజాపక్షం/కమలాపూర్: నిషేదిత అంబర్, గుట్కా విక్రయించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమలాపూర్ సిఐ హరికృష్ణ హెచ్చరించారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చేరాల రమేష్, వేముల వీరస్వామి అను వారిద్దరి కిరాణ షాపులలో ప్రభుత్వ నిషేదిత అంబర్, గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారని సమాచారం మేరకు తనిఖీ చేయగా వేముల వీరస్వామి, చేరాల రమేష్ ల వద్ద రూ. 7865 విలువ గల ప్రభుత్వ నిషేదిత అంబర్, గుట్కా లభించగా వారి పై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. గుట్కా, అంబర్ తినడం వలన క్యాన్సర్ బారిన పడి అనేక మంది చనిపోతున్నారని, నిషేదిత అంబర్, గుట్కాలను వ్యాపారస్తులు విక్రయించరాదని అన్నారు. ఎవరైనా గుట్కాలు అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎస్ఐ వీరభద్రం, హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, మోహన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో యువతకు ఆదర్శం సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజా పక్షం/హనన్ పర్తి: వరంగల్ నగర పరిధిలోని 65వడివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలునిర్వహించారు. అనంతరం కెయు జాక్ నాయకులు వీరబోయిన తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ సంచలనమని, రాజకీయాలలో స్వతహాగా పైకి ఎదిగిన పవర్ ఫుల్ వ్యక్తి అని, నేటి యువతకు రాజకీయాల్లో ఆదర్శమైన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాధనం దుర్వినియోగం చేసిన అధికారులపైచట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలందరికీ సమన్యాయం జరగాలని కోరారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరు సునీల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్, ఎల్లాపూర్ గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొద్ధి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కేయూ జాక్ నాయకులు వీరబోయిన తిరుపత యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాష బోయిన కుమారస్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు బన్నీ యాదవ్, ఎస్సీ సెల్ యూత్ అధ్యక్షుడు ఎర్ర పవన్, బొద్దిరెడ్డి అనంతరెడ్డి, బొద్ధిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ శ్రీధర్, గోలి వెంకట రంగారెడ్డి , మోతెమధుసూదన్ రెడ్డి, జన్ను కమలాకర్,ఎర్ర రాజు, మానుపాటి సంపత్, ఎల్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి చూపించాకే నీరు వదలండి

భద్రకాళి చెరువు నీటి విడుదలను అడ్డుకున్న మత్స్యకారులు

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : నగరంలోని భద్రకాళి చెరువులో పూటిక మట్టి తీయాడాన్ని మత్స్యకారులు వ్యతిరేకిస్తున్నారు. శుక్రవారం మత్తడి వద్ద నిరసన వ్యక్తం చేశారు. భద్రకాళి సొసైటీలో 450 మంది సభ్యులుగా ఉన్నామని, చెరువులో సుమారు రెండు కోట్ల విలువచేసే చేపలు ఉన్నాయని తెలిపారు. చెరువు నీరు బయటికి వదలటం వల్ల తాము నష్టపోతామని, తమకు జీవనోపాధి చూపించే వరకు పూడిక తీయనియ బోమని మత్స్యకారులు పట్టుబట్టారు. చెరువు పూడిక పనులకు అధిలోనే అడ్డంకి ఎదురైంది. ఇటీవల జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శ

వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/ఖానాపూర్: తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను, వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి 12 వార్డులలో 4.80కోట్లు టియుఎఫ్ఐడిసి నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. అదేవిధంగా అంబేద్కర్ నగరంలో నూతనంగా నిర్మించిన స్మశాన వాటికను ప్రారంభించి, పట్టణం కేంద్రంలో గల తెలంగాణ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఇరువురికి తినిపించి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. గ్రామాల్లో వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గ్రామాలను వార్డులను సుందరంగా తీర్చిదిద్ద డమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావాలి సంతు, అన్ని వార్డుల కౌన్సిలర్లు, దయానంద్, నిమ్మల రమేష్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన కలెక్టర్

ప్రజాపక్షం/బోథ్:బోథ్ మండలం కౌట(బి) పాఠశాల పూర్వ విద్యార్థి మధ్య ప్రదేశ్ రాష్ట్ర కలెక్టర్ బొమ్మకంటి రాజేందర్ శుక్రవారం తాను చదువుకున్న పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్ననాటి జ్ఞాప కాలను గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణ పట్టుదల ప్రణాళికతో చదువుంటు ఆశించిన లక్ష్యాలను చేరుకోవచ్చని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. తాను ఈ స్థాయికి రావడానికి తనకు విద్యను బోధించిన గురువులను, తాను పుట్టి పెరిగిన మాతృభూమి గుర్తు చేసు కుంటూ గ్రామ అభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి ఎల్ల వేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

వేలాడుతున్న విద్యుత్ తీగలు పట్టించుకోని విద్యుత్ సిబ్బంది



ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్ర మైన ముధోల్ నుండి ధర్మాబాద్ వైపు వెళ్లే దారి వెంబడి ఉన్న వ్యవసాయ పంట పొలాల్లో గత కొన్ని రోజులుగా విద్యుత్ తీగలు వేలాడుతూన్న సిబ్బంది పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. అతి ప్రమాన కరమైన త్రి ఫేజ్ వయర్లు వేలాడుతున్న అటువైపు నుండి ఎన్నో సార్లు వెళ్లే విద్యుత్ సిబ్బంది పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందని మొరపెట్టుకుంటు న్నారు. వేలాడుతున్న తీగలు సరి చేయాలని గతంలో రైతులు పలు మార్లు సిబ్బందిని సంప్రదించిన ఎక్కడి సమస్య అక్కడే ఉందన్నారు. ప్రమా దకరమైన తీగలు ఇలా వేలాడడంతో వ్యవసాయ తీవ్ర అంతరాయం కలుగు తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, సిబ్బంది త్వరిత గతిన సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రయివేట్ పనుల పట్ల ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై విద్యుత్ సిబ్బందికి లేకపోవడం తమకు శాపంగా మారిం దని వాపోయారు. ఇప్పటికైనా రైతుల గోసను అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన విన్నవించారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలోని దంతన్‌పల్లి సెక్షన్ ప్రాంతంలోని డోర్లీ 2 వద్ద రాత్రి రెండు గంటల ప్రాంతంలో అటవీ అధికారులు అక్రమ కలప పట్టుకున్నారు. ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ సింగ్ సర్దార్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా అటవీ శాఖ అధికారి ముందస్తు సమాచారం మేరకు కౌటన్ మొవాడ్ నుండి మందమర్రి వైపు వెళ్తున్న కారు నెంబర్ (ఎపి10ఎజి 6165) వాహనంలో అక్రమంగా కలప తరలిస్తుండగా ఆసిఫాబాద్, కెరమెరి, జోడేగాట్, తిర్యాని సిబ్బంది సమిష్టిగా తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. కారు అనుమానాస్పదంగా కనిపించడంతో డొర్లీ 2 ప్రాంతంలో ఆపడానికి సిబ్బంది ప్రయత్నించగ నిందితులు కారు వదిలి పారిపోవడానికి ప్రయత్నించడంతో వారిని పట్టుకొని, వారితో పాటు వచ్చిన మరో పల్సర్ బైక్ పై ఉన్న ఇద్దరు నిందితులు మెట్పల్లికి చెందిన కుంసోత్ కృష్ణ, సర్వాయిపేటకు చెందిన బానోత్ శంకర్ ను రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో 12 కలప దుంగలు పట్టుకున్నారని, వాటి విలువ సుమారు 56,236 రూపాయలు ఉంటుందని నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో సెక్షన్ అధికారులు మహేందర్, సాయి, విజయ్, బీటు అధికారులు ప్రకాష్, సాదిక్, వెంకటేష్, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్గో సేవలు వినియోగించుకోవాలి

ప్రజపక్షం/రామకృష్ణాపూర్: ఆర్‌టిసి కార్గో సేవలను రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల ఆర్‌టిసి డిపో మేనేజర్ మహేశ్వర్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా రామృకృష్ణా పూర్ పట్టణంలోని రామాలయం చౌరస్తాలో గల రాజరాజేశ్వరి హార్డ్ వేర్ షాప్ వద్ద ఆర్‌టిసి కార్గో సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ వస్తువు మీది బాధ్యత మాది అని, మీరు పంపే వస్తు వులు సురక్షితంగా, వేగవంతంగా గమ్యానికి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి కార్గో ఆదిలాబాద్, నిజామాబాద్, మేనేజర్ పౌల్, ఇంచార్జ్ రమేష్, అశోక్ రావు, ఆర్‌కెపి సెంటర్ ఇంచార్జ్ సుద ర్శన్ గౌడ్, సునీల్ పాలుగొన్నారు.

నిషేధిత మత్తుపదర్థాలను నిర్మూలించాలి

కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రజాపక్షం/నిర్మల్ప్రతినిధి : నిషేధిత మత్తుపదర్థాలను సంపూర్ణంగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్‌పి జానకి షర్మి లతో కలిసి ఆమె మత్తు పదార్థాల నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని పదార్థాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని వ్యసనాలకు దూరంగా ఉండా లని అన్నారు. గంజాయిని సాగుచేసినా, విక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాలను వినియోగించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యాసం స్థల్లో మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికా రులు సమన్వయంతో ప్రత్యేక బృందాల ద్వారా తని ఖీలు చేసి మత్తు పదార్థాలను నియంత్రించాలని సూచిం చారు. అంతరాష్ట్ర సరిహద్దులలోని చెక్‌పోస్ట్‌ల వద్ద నిరం తరం నిఘా నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాల విని యోగం గురించి తెలిస్తే వెంటనే జిల్లా పోలీస్ నెంబర్ 8712671111కు తెలియజేయాలనీ, అలాగే టోల్ ఫ్రీ 1908 నంబరును సంప్రదించాలని, తద్వారా మత్తు పదార్థాలకు బారి నుంచి రక్షించవచ్చునన్నారు. మత్తు పదార్థాలకి బానిసైన వారిని విముక్తి కేంద్రంలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యా, పోలీస్ ,ఎక్సైజ్ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లా లోని విద్యాసంస్థల్లో మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగా హన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాల్లో గంజాయి సాగు చేసినట్లు తెలిస్తే సంబంధిత అధికారులకు సమా చారం అందజేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మత్తు పదా ర్థాల వినియోగంపై సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలన్నారు. మండలాల వారిగా ఇప్పటివరకు నమోదైన గంజాయి, ఇతర మత్తు పదార్థాలు గురించి వివరించారు.మత్తు పదార్థాలను వినియోగించిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు ఉంటా యని హెచ్చరించారు. ప్రతీ బుధవారం గ్రామాలలో కళాకారుల ద్వారా మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బైంసా ఏఎస్‌పి అవినాష కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్, డీఎస్‌పి ంగారెడ్డి, డీఎంహెచ్వో రాజేందర్, ఎఎస్‌పి అధికారి రాజేశ్వర్ గౌడ్, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

ప్రజాపక్షం/వెల్దుర్తి: నేరాల అదుపు కోసం సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను, పోలీస్ స్టేషన్, ఆవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా రికా ర్డుల వివరాలు చోరీలు వాటి దర్యాప్తును ఎస్సై రాజును అడిగి తెలుసుకు న్నారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రజలందరూ ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే ఇంతకు ముందే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వాటిని ఎప్పటికప్పుడు పర్యవే క్షిస్తూ మరమ్మత్తులు చేయించాలని సూచించారు. డిఎస్‌పి వెంట తూప్రాన్ సిఐ కృష్ణ తదితరులు ఉన్నారు.

నాగ్వార్‌లో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: జిల్లాలోని రాయికోడ్ మండలంలోని నాగ్వార్ గ్రామంలో ఎస్.బి.ఎప్ కాటన్ కార్పోరేషన్ నందు పత్తి కొను గోలు కేంద్రాన్ని మంత్రి దామోదర్ రాజన ర్సింహ్మ ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 3 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతొంది. ఈ సంవత్సరం పత్తి దిగుబడి భాగా రావడం, సకాలంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. పత్తి రైతులకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం విస్తతమైన చర్యలు తీసు కుంటుంది. ఈ కేంద్రం ద్వారా పత్తి రైతులకు తమ పంటకు కేంద్ర ప్రభుత్వం అందించే సురక్షి తమైన ధర అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోబడి నట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ పత్తిని మంచి ధరకు విక్రయించుకోవాలని సూచిం చారు. రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు పత్తిని బాగా ఆరబెటుకోవా లని సూచించారు. ఆరబెట్టడం ద్వారా పత్తి తూకం ఖచ్చితంగా ఉండి మంచి ధర అందే అవ కాశం ఉందన్నారు. తేమ శాతం 8 నుండి 12 లోపు ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు మంత్రి సూచించారు.

కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తి రకాలకు అనుగుణంగా మేలు రకం పత్తి రూ. 7521 మధ్య రకం పత్తి రూ. 7471 ,మదోవ రకం పత్తి రూ. 7121 ధరలు ఉన్నాయని తెలిపారు. ఈ ధరలు మార్కెట్‌లో రైతులకు మంచి ఆదాయాన్ని అందించే అవకాశం కల్పిస్తాయని ప్రభుత్వం భావిస్తోందన్నారు. రైతులు తమ పంటను కొను గోలు కేంద్రానికి తీసుకురావడం ద్వారా సురక్షిత మైన ధరలను పొందే అవకాశం ఉంటుందని తెలి పారు. సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) వ్యవసాయ మార్కెట్ రవాణా శాఖ అధికారులందరూ సహకరించేందుకు సిద్ధంగా ఉంటారని మంత్రి స్పష్టం చేశారు. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పత్తి కొనుగోలు కేంద్రంను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం ప్రత్యేక అధికారి జగ దీష్, రామిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, సత్యనారా యణ ఇతర అదికారులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి టెలికాం సేవలు

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: జిల్లాలోని ప్రతి గ్రామానికి టెలికాం సేవలు అందే విధంగా అధికారుల సమన్వ యంతో కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలె క్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, తెలంగాణ టెలికాం సర్కిల్ జాయింట్ సిసిఎ సిఎం సంపత్ తో కలిసి బిఎస్ఎన్ఎల్, టి ఫైబర్, ఎయిర్ టెల్, జియో నెట్వర్క్ ల ప్రతినిధులు, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెలికాం సేవలు అందని గ్రామాలలో వెంటనే టవర్ నిర్మాణాలు పూర్తిచేసి సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథ కాలు, పిడిఎస్ బియ్యం, ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ కూలీల వేతనాలు అందించడంలో ఇబ్బం దులు ఎదురవుతున్న నేపథ్యంలో టెలికాం అధికా రులు ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసు కువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలికాం సంస్థల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొల్చారంలో రైతు ధర్నా

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

ప్రజాపక్షం/కొల్చారం: రైతు సమస్య లపై పోరాటానికి తలపెట్టిన రైతు ధర్నా సభాస్థలిని నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి పరిశీ లించారు. మండల కేంద్రమైన కొల్చా రంలో శనివారం నాడు మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే రైతు ధర్నా సభస్థలి ఏర్పాట్లను పరిశీ లించి మాట్లాడారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయలేక పోవడంతో రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద పోసి రాత్రింబవళ్లు కొనుగోలు కోసం ఎదురుచూసే పరిస్థితి దాపురించింది అన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా మండల యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు మాజీ జెడ్పిటిసి సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, కాశీనాథ్ ముత్యం ప్రవీణ్ కుమార్, కరెంటు రాజా గౌడ్, రవి తేజ రెడ్డి, నింగోల చెన్నయ్య, పాండ్ర వెంకటేశం, గ్యాస్ కృష్ణ, ఎండుగుల కృష్ణ, పి.నర్సింలు, బాగా రెడ్డి తది తర నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ సమగ్ర సర్వేను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాపక్షం/గజ్వేల్: మెదక్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన సిద్దిపేట జిల్లా కలె క్టర్ మను చౌదరితో కలిసి గజ్వేల్, రామచంద్ర పూర్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సామజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజ కీయ మరియు కుల సర్వేను క్షేత్ర స్థాయిలో వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్లక్ష్యం చేయొద్దని వారు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్యూమరే టర్లు ఇంటింటికి తిరిగి యజమాని పేరుతో ప్రతి రోజు వంద స్టిక్కరింగ్ పూర్తి చేస్తున్నట్లు తెలి పారు. స్టిక్కరింగ్ అనం తరం ప్రభుత్వం సూచిం చిన ఫార్మట్లో సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల సమాచారాన్ని ఎన్యూమరేటర్లు సేకరిస్తారని చెప్పారు. ఈ సేకర ణతో ప్రజలకు ఏమి అవసరమో గుర్తించి పథ కాలు మరింత సమర్థవంతంగా వర్తింపజేస్తుం దని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు తమవద్ద ఆధార్ కార్డు, రేషన్ కార్డు తది తర పత్రాలు ఉంచుకొని సర్వేకు సహకరించాలని కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై ఆర్డీవోలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధి కారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మనూ చౌదరి మాట్లాడుతూ మాట్లాడుతూ, జిల్లాలో 3లక్షల 45వేల 230 కుటుంబాలు ఉండగా, ఈ సర్వేలో 2032 మంది ఎన్యూమారే టర్లు, 240 మంది సూపర్వైజర్లను నియమించి నట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి హరిచందన దాసరి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు ముంద స్తుగా వివరించి వారి వివరాలను స్వచ్ఛందంగా అందించేలా అధికారులు దిశా నిర్దేశం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలె క్టర్ మరియు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా నోడల్ అధికారి అబ్దుల్ హమీద్, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతంగా చేయాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజాపక్షం/ఎడపలి:వాతావరణం అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేక రణ పక్రియను మరింత వేగవంతంగా చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా లోని ఎడపల్లి మండలం ఠానాకలాన్, నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామాలలో సహకార సంఘాలు, ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. అనంతరం కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో జరి గిన ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు తదితర వివరాలను కేంద్రాల నిర్వహ కులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ధాన్యం సేకరణకు గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

670కేంద్రాలు అందుబాటులో ఉంచాం...కలెక్టర్

జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో సన్నరకం, దొడ్డురకం వరిధాన్యం సేకర ణకై వేరువేరుగా మొత్తం 670 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ప్రతి రోజు సగటున 15 వేల నుంచి 18వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరణ జరుగుతోంద న్నారు. ఈ నెల 7వ తేదీ నాటికి 65వేల మెట్రిక్ టన్నుల ధన్యాం కొనుగోళ్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ వివరించారు. నిబంధనలకు అనుగుణంగా 48గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటవెంటనే ఓపీఎం ఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట డీర్డీఓ పి.డి సాయాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లై డీ.ఎం రాజేశ్వర్, అధికారులు, సోసైటీ ఛైర్మన్‌లు తదితరులు ఉన్నారు.

సుగుణ పౌల్ట్రీ ఫార్మ్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పోతులబోగూడ గ్రామ శివారులో గల సుగుణ పౌల్ట్రీ ఫార్మ్ హౌసెస్ కంపెనీపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కొంతాన్ పల్లి, పోతులబోగూడ గ్రామస్తులు కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు. పోతులబోగూడ శివారు లోని సుగుణ కంపెనీలోని కోడి ఎరువు, ఇతర కలుషిత పదార్థాలను కొంతాన్ పల్లి గ్రామ శివారులో పారబోయడం వల్ల అదంతా కొంతాన్ పల్లి గ్రామ చెరువులోకి వచ్చి చెరువు నీరంతా కలుషితం అవుతుందని గ్రామ స్తులు ఆందోళన నిర్వహించారు. చెరువులో కలుషిత నీళ్లు తాగి పశువులు, గంగపుత్రులకు జీవనదారమైన చేపలు చనిపోతున్నాయని, మహిళలు బట్టలు ఉతకడానికి కూడ వెళ్లి అనారోగ్యం బారిన పడుతున్నారని గ్రామ స్తులు మండిపడ్డారు. కంపెనీ నుండి వెదజల్లే దుర్వాసనతో పోతులబోగూడ గ్రామం నుండి కొంతాన్‌పల్లి పాఠశాలకు విద్యార్థులు చదువుకోడానికి వెళ్ల లేక పోతున్నారని మండిపడ్డారు. కాలుష్య కర వ్యర్థాలు, కోడి ఎరు వును పారబోస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సుగుణ పార్మ్ హౌసెస్ కంపెనీపై చర్యలు చేపట్టాలని గతంలో ఎన్నోసార్లు ఉన్నతధికారు లకు, ప్రజావాణిలో కూడ పిర్యాదు చేసిన అధికారులు చర్యలు చేపట్టలేదని, సుగుణ కంపెనీకి బడా నాయకుల అండదండలు ఉన్నాయని అందుకే సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పోతులబోగూడ సుగుణ కంపెనీపై చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

50 అడుగుల రేవంత్ రెడ్డి రంగోలి చిత్రం ఏర్పాటు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ రావు



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనేషన్,రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ వేడుకలకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ రావు లు ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ శ్రేణు లతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవా లని ఆకాంక్షించారు. రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని కోరుకుంటున్నట్లు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్య క్షులు గణపతి రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి విరేశం,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మాజీ కౌన్సిలర్ అరునార్తి వెంకట రమణ, డీసీసీ అధ్య క్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రభాత రావు, రాంచందర్ గౌడ్, హఫీజ్ ఉద్దీన్, మ్యాకల రవి, ఆంజనేయులు, పురుషోత్తం, నాగ రాజు, శంకర్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. నేలపై 50 అడుగుల రేవంత్ రెడ్డి రంగోలి చిత్రం ఏర్పా టు తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి జన్మ దినం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రేవంత్ రెడ్డి భారీ చిత్ర పటం చిత్రిం చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ రూపుది ద్దుకున్న ఈ చిత్రం పై హ్యాపీ బర్త్ డే రేవం

క్రీడ

చరిత్ర సృష్టించిన పాకిస్థాన్..
28 ఏళ్ల తర్వాత విజయం!

పాకిస్థాన్ క్రికెట్ టీమ్ చరిత్ర సృష్టించింది. 28 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అడిలైడ్ వేదికగా వన్డే మ్యాచ్ గెలిచింది. ఆతిథ్య ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్లో భాగంగా శుక్రవారం జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అడిలైడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 35 ఓవర్లలో 163 పరుగులకే కుప్పకూలింది. పాకిస్థాన్ స్టార్ పేసర్ హారీస్ రౌఫ్(5/29) ఐదు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించాడు. షాహిన్ షా అఫ్రిది(3/26) మూడు వికెట్లు తీయగా.. నసీమ్ షా, మహమ్మద్ హస్నైన్ తలో వికెట్ తీసారు. పాకిస్థాన్ 26.3 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 169 పరుగులు చేసి సునాయస విజయాన్ని అందుకుంది. ఓపెనర్ సయీమ్ ఆయుబ్(71 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సతో 82), అబ్దుల్లా షఫీక్(69 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సతో 64 నాటౌట్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. ఐదు వికెట్లతో పాకిస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించిన హారిస్ రౌఫ్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అడిలైడ్ వేదికగా పాకిస్థాన్ 28 ఏళ్ల క్రితం 1996లో విజయం సాధించింది. మళ్లీ ఇన్నాళ్లకు ఆ వేదికపై గెలుపొందింది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న పాకిస్థాన్కు ఈ విజయం ఊరటనివ్వనుంది. మూడు వన్డేల సిరీస్లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలవడంతో ఆదివారం పెర్త్ వేదికగా జరిగే ఆఖరి మ్యాచ్ డిసైడర్గా మారింది. ఈ మ్యాచ్లో గెలిచిన జట్టుకు సిరీస్ వరించనుంది. మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. బ్యాటింగ్లో వైఫల్యమే కొంపముంచిందన్నాడు. పాక్ బౌలర్లు గొప్పగా బౌలింగ్ చేశారని, అయితే తాము కాస్త మెరుగైన స్కోరు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. అటాకింగ్ బౌలింగ్, ఫీల్డింగ్తో స్కోరును కాపాడుకోవడానికి ప్రయత్నించామని, కానీ అది జరగలేదని తెలిపాడు.

మెగా సినిమాలతో చేతులు కలిపిన 'హోంబలే ఫిలమ్స్'

రెబల్ స్టార్ ప్రభాస్, హోంబలే ఫిలమ్స్ మ్యూసీవ్ స్కేల్లో రూపొందే మూడు మెగా సినిమాల కోసం చేతులు కలిపారు. ఈ హిస్టారికల్ కొలాబరేషన్లో సలార్ పార్ట్ 2 తర్వాత, ఎడిషినల్ గా రెండు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రానున్నాయి. ఇది ఇప్పటి వరకు ప్రభాస్, ప్రొడక్షన్ హౌస్ మధ్య జరిగిన లార్జెస్ట్ డీల్ సూచిస్తూ, కొత్త అధ్యాయానికి నాంది పలికింది. హోంబాలే ఫిలమ్స్ హైక్యాలిబర్, బిగ్గెస్ట్ స్టార్స్తో చేసే ప్రాజెక్ట్స్ లైనప్ని కొనసాగిస్తోంది. హోంబలే ఫిలమ్స్ అద్భుతమైన కంటెంట్ తో, కమర్షియల్గా సక్సెస్ ఫుల్ చిత్రాలకు పేరుగాంచిన విజనరీ నిర్మాణ సంస్థగా ఎదిగింది. కెజిఎఫ్–1,కెజిఎఫ్–2, కాంతార, సలార్–1 ప్రపంచవ్యాప్త విజయాలతో హోంబలే అద్భుతమైన లైనప్ను నిర్మించింది. ఇందులో ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతార–2, కెజిఎఫ్–3, ప్రభాస్తో కొత్త వెంచర్లు ఉన్నాయి. ఇండియన్ సినిమాస్లో అత్యంత డిమాండ్ ఉన్న సూపర్ స్టార్లలో ఒకరైన ప్రభాస్, హోంబలే ల్యాండ్మార్క్ చిత్రం సలార్2తో పాటు రాజా సాబ్, స్పిరిట్, కల్కి 2, ఫౌజీతో ఎక్స్ట్రాఆర్డినరీ ప్రాజెక్ట్లను తీసుకువస్తున్నారు. హోంబాలే బ్యానర్లో నాలుగు చిత్రాలను హెడ్జెన్గా ఉంచింది. ప్రభాస్ లాంటి సూపర్ స్టార్ నుంచి మూడు బ్యాక్టుబ్యాక్ ప్రాజెక్ట్ డేట్స్ని పొందడం ఒక రేర్ అచీవ్మెంట్, విజన్తో కూడిన ఈ కొలాబరేషన్ ఇరువురి కాన్ఫిడెన్స్ని నొక్కి చెబుతుంది. అన్ని పరిశ్రమలను ఏకీకృతం చేసి, హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మార్కెట్ల నుంచి మెయిన్ స్ట్రీమ్ బిజినెస్ని పొందగలిగే బిగ్గెస్ట్ స్టార్ ప్రభాస్.

కెఎల్ రాహుల్, అభిమన్యు ఔట్..
తుది జట్టులోకి మరో వికెట్ కీపర్!

స్వంతగడ్డపై న్యూజిలాండ్తో ఘోర పరాజయానికి గురైన టీమిండియా మరో ఆసక్తికర టెస్ట్ సిరీస్కు సిద్ధమవుతోంది. ఐదు టెస్ట్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్టో ఈ సిరీస్కు తెరలేవనుంది. వరల్ టెస్టు ఛాంపియన్ షిప్ (2024–25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ గెలవడం అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4 0తో కైవసం చేసుకుంటేనే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్కు చేరుతోంది.

రోహిత్ దూరం.. మరోవైపు డబ్ల్యూటీసీ పాయింట్స్ అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆసీస్కు ఆ స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలంటే ఈ సిరీస్ గెలవడం కీలకం. ఈ క్రమంలోనే ఈ సిరీస్పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. 2016 నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియా గడ్డపై 2018 19, 2020–21 సిరీస్లను కైవసం చేసుకుంది.అయితే ఇటీవల ఆస్ట్రేలియా సూపర్ ఫామ్లో ఉంది. ఈ సిరీస్లోని ఆరంభ మ్యాచ్లకు కెప్టెన్ రోహిత్ శర్మ దూరం కానున్నాడు. తన సతీమణి రితికా సజ్దే రెండో బిడ్డకు జన్మనివ్వనున్న నేపథ్యంలో ఆమె పక్కనే ఉండేందుకు రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐ కూడా అతనికి అనుమతిచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.

అభిమన్యు, రాహుల్ అట్టర్ ఫ్లాఫ్.. రోహిత్ శర్మ గైర్హాజరీ టీమిండియాకు పెద్ద తలనొప్పిగా మారింది. అతని స్థానంలో ఓపెనర్గా ఎవర్నీ ఆడించాలి? అనేది టీమ్మేనేజ్మెంట్ తేల్చుకోలేకపోతుంది. కేఎల్ రాహుల్తో ఓపెనింగ్ చేయించాలని భావించిన టీమిండియా మేనేజ్మెంట్.. అందరికన్నా ముందు అతన్ని ఆస్ట్రేలియా పర్యటనకు పంపించి భారత్ఏ తరఫున బరిలోకి దింపింది. కానీ అతను రెండో ఇన్నింగ్స్లో 4, 10 దారుణంగా విఫలమయ్యాడు.

అందుకే అతన్ని తీసుకోలేదు
సూర్యకుమార్ యాదవ్

నాలుగు టీ20ల సిరీస్లో భాగంగా భారత్తో జరుగుతున్న తొలి టీ20లో సౌతాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. గత వారం రోజులుగా వర్షం పడిందని, మాయిశ్చర్ ఉండే అవకాశం ఉండటంతో బౌలింగ్ ఎంచుకున్నానని సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి బాగుంది. గతవారం రోజులుగా ఇక్కడ వర్షం పడుతోంది. విక్పె ఏమైనా మాయిశ్చర్ ఉంటే దాన్ని ఉపయోగించి వాడుకోవాలనుకుంటున్నాం. అరంగేట్రం చేస్తున్న కుర్రాళ్లకు ఈ సిరీస్ మంచి అవకాశం. సొంతగడ్డపై ఆటను ఆస్వాదించేందుకు గొప్ప సమయం. మాది గట్టి పోటీనిచ్చే జట్టు. సానుకూల ఫలితాలను సాధించేందుకు కావాల్సిన చర్చలు జరిపాం.'అని ఎయిడెన్ మార్క్రమ్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. పిచ్ బ్యాటింగ్కు అనుకూలంగా కనిపిస్తోందని చెప్పాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నాం. పిచ్ బాగుంది. ప్రాక్టీస్ వికెట్ కంటే మెరుగ్గా ఉంది. మేం భారీలక్ష్యం నమోదు చేయడానికి ప్రయత్నిస్తాం.జట్టులోని కుర్రాళ్లు నాపనిని మరింత సులభతరం చేశారు. తమ ఫ్రాంచైజీల తరఫున ఆడిన ఫియర్ లెస్ గేమ్ను టీమిండియా తరఫున కూడా కొనసాగిస్తున్నారు.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. సీనియర్ ఆటగాళ్లకే ప్రాధాన్యత ఇవ్వడంతో జట్టులోకి కొత్తగా వచ్చిన కుర్రాళ్లకు అవకాశం దక్కలేదు. రమణ్దీప్ సింగ్, యశ్ ద యాల్లకు తదుపరి మ్యాచ్లో అవకాశం కల్పిస్తామని సూర్య స్పష్టం చేశాడు.

తుది జట్లు: సౌతాఫ్రికా : రియాన్ రికెల్టన్(కీపర్), ఎయిడెన్ మార్క్రమ్, ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్, పాట్రిక్ క్రుగర్, మార్కో జాన్సెన్, అండిలే సిమెలేన్, గెరాల్ కోయిట్జీ, కేశవ్ మహరాజ్, పీటర్

డిఫరెంట్ లుక్లో శ్రీకాంత్ ఇంట్రో పోస్టర్



మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ విరూపాక్ష', 'బ్రో' బ్లాక్బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ''ఎస్డిటి18'' చేస్తున్నారు. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్స్ ఎంటర్టైన్మెంట్పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్టును హైబడ్జెట్తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్గా మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈమూవీలో పవర్ హౌస్ పెర్ఫార్మర్ శ్రీకాంత్ క్రూషియల్ రోల్ పోషిస్తున్నారు. ఇంటెన్స్ లుక్లో ప్రెజంట్ చేసిన శ్రీకాంత్ ఇంట్రో పోస్టర్ క్యురియాసిటీ పెంచింది. ఇటివలే రిలీజ్ చేసిన ఇంట్రూడ్ ఇన్టు ది వరల్ ఆఫ్ ఆర్కాడీ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్ని ఈ వీడియో ప్రజెంట్ చేసిం ది. ''ఎస్డిటి18'' లో ధరమ్ ముసుపెన్నడూ చేయని పవర్ ఫుల్ క్యారెక్టర్లో నటిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్యలక్ష్మి ఈ హై ఆక్టేన్, పీరియడ్ యాక్షన్ డ్రామాలో తేజ్ సరసన హీరోయిన్ గా నటిస్తోంది. సెన్సేషనల్ కంపోజర్ బి.అజనీష్ లోక్నాథ్ మ్యూజిక్ అందించనున్నారు.ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ఇండియా విడుదల కానుంది. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నట్లు తెలిపారు.

నాకు 'పాన్ ఇండియా' స్ఫూర్తినిచ్చింది సూర్య

స్టార్హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీ న్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ' సినిమా ఈ నెల 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు వస్తోందన్నారు. 'కంగువ' ప్రీ రిలీజ్ ఈవెంట్ను దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'కంగువ'లో సీన్స్ అద్భుతంగా ఉంటాయని రైటర్ అన్నారు. డైరెక్టర్ ఎస్ ఎస్ రాజమౌళి మాట్లాడుతూ తెలుగు సిని మాను తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేయకుండా మిగతా ప్రాంతాలకు తీసుకెళ్లాలని నాకు ఇన్స్పిరేషన్ కల్గించిన హీరో సూర్య అని అన్నారు.

పుష్ప 2.. మొదలైన
కౌంట్డౌన్

ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర రిలీజ్ కి రాబోతున్న భారీ సినిమాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా పుష్ప 2 ది రూల్ కూడా అని చెప్పాలి. మరి ఈ భారీ సినిమా నుంచి మేకర్స్ నెక్స్ట్ బిగ్ ట్రీట్ గా ట్రైలర్ని తీసుకొస్తున్నట్టుగా ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా పై మేకర్స్ బిగ్ అప్డేట్ ని అందించారు. దీనితో ఈ బిగ్గెస్ట్ ప్రాజెక్టు తాలూకా ట్రైలర్ని లాక్ చేసేసినట్టుగా కన్ఫర్మ్ చేశారు. అలాగే ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ పై కూడా అతి త్వరలోనే అప్డేట్ అందిస్తామని తాము చెబుతున్నారు. మొత్తానికి ఈ క్రేజీ ప్రాజెక్ట్ నుంచి అవైటెడ్ ట్రీట్ ఈ కొన్ని రోజుల్లోనే రానుంది అని చెప్పాలి. ఇక ఈ సినిమాకి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా ఈ డిసెంబరు 5న గ్రాండ్గా రిలీజ్ కాబోతోంది.

రైతుల పాలిటా శాపంగా మారిన ప్రభుత్వం
అన్ని ధాన్యానికి బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలి
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

ప్రజాపక్షం/తాండూరు : ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాంగ్రెస్ప్రభుత్వం రైతుల పాలిటా శాపంగా మారిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఎం.వెంకట్ అధ్యక్షతన తాండూరులో నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు సంఘం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్కుమార్ గత కార్యక్రమాలను నివేదికకను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ ఎస్కెఎం కార్మిక సంఘాల వేదిక ఆధ్వార్యాన హైదరాబాద్లో ఈ నెల 18న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రజలకు బోగస్ మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ తీరుపై దుయ్యబట్టారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పూర్తి స్థాయిలో చేయకపోవడం దుర్మార్గమన్నారు. రైతులకు రైతు భరోసా నేటికి అందిం చలేక పోయారన్నా రు. రైతు భరోసా అందక రైతులు అయోమ పరిస్థితిలో ఉన్నారని, అన్ని వడ్లకు ప్రభుత్వం రూ.500ల బోనస్ను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మద్దతు ధరల గ్యారంటీ చట్టం, రుణమాఫీ చట్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తీసుకవచ్చిన నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సురేష్కుమార్ మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం రైతుల పట్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని,వ్యవసాయ మార్కెట్లో రాష్ట్ర పాలకులు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు పంటలకు మద్దతు ధరతో పా టు బోనస్ను అమలు చేయాలని డిమాండ్ చేశా రు. 18న హైద రాబాద్లో జరుగుతున్న రైతు సదస్సుకు జిల్లా నుండి పెద్దఎత్తున్న రైతులు హా జరై జయప్రదం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, రైతుసంఘం నాయకులు బుగ్గప్ప, పుష్ప,గూడేంరాములు, నస్కంటి లాలయ్య, మొ గిలి అనంతయ్య, బండపల్లి బాబు, ఇప్పలగడ్డ హనుమంతు, ఏం సావిత్రిమ్మ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. మూసిని అడ్డుకుంటే కుక్క చావు తప్పదని అన్నారు. సంగెం వద్ద నిర్వహించిన పాదయాత్ర ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా జనవరిలో ఉందని వెల్లడించారు. 2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర మొదలు పెడతానని, చార్మినార్ వరకు లక్షల మందితో కదం తొక్కుతానని పేర్కొన్నారు. తన వెంట నడుస్తానన్న హరీష్, కేటీఆర్కు సవాల్ విసురుతున్నానని మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే డేట్ చెప్పాలని, తాను ఇందుకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్న వాళ్లు వాళ్ల పేర్లు ఇవ్వండి. మా మంత్రి కోమటి రెడ్డి వెంకన్నను బుల్డోజర్ పై ఎక్కిస్తా... మా తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ తో జెండా ఊపిస్తా... బుల్డోజర్లకు అడ్డుపడతామని మాట్లాడుతున్న బిల్లా, రంగాలు ధైర్యం ఉంటే తారీఖు చెప్పండి. మా నల్లగొండ ప్రజలతో వచ్చి మీపై బుల్డోజర్లు తీసుకెళ్లకపోతే నేను పేరు మార్చుకుంటాను అంటూ సవాల్ విసిరారు. మూసి ప్రక్షాళనకు అడ్డుపడతామని ప్రగల్భాలు పలుకుతున్న రంగా బిల్లాలను ఇక్కడి ప్రజలు రానిస్తారో.. నడుముకు తాడుకట్టి మూసీలో ముంచేస్తారో చూద్దామని అన్నారు. బిఆర్ఎస్కు దోచుకోవడమే తప్ప ప్రజలకు మేలు చేయడం తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ నది కాలుష్యంతో హైదరాబాదుకు అనుబాంబు కంటే ప్రమాదంగా మారిందన్నారు. మన నగరాన్ని బాగు చేస్తుంటే రాజకీయాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. మూసీ నది వరంగా మారాల్సింది శాపంగా మారితే బాగు చేయొద్దా అని సీఎం నిలదీశారు. కెసిఆర్ దోపిడిని ప్రజలకు కళ్ళ కట్టినట్టు వివరించినట్టుగానే మూసి పునర్జీవం చేసి తీరుతామని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిడ్డ కవిత మూడు నెలలు జైలుకు పోతేనే దుఃఖం వస్తే... మూసీ పరివాహక బిడ్డల జీవితాలు పోతుంటే నీకు పట్టదా కేసీఆర్ అని ప్రశ్నించారు. నల్లగొండ ప్రజలు ఓట్లు వేయలేదని మూసీ ప్రక్షాళన అడ్డుకోవాలని కెసిఆర్ చూస్తున్నాడు అంటూ విమర్శించారు. నల్లగొండ జిల్లా పౌరుషాల గడ్డ అని, మూసి కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న ఈ జిల్లా వాసులకు మేలు చేయడానికి ప్రజా ప్రభుత్వం ప్రక్షాళన చేస్తున్న మూసిని అడ్డుకుంటే మూసీలోనే పాతరేస్తారని కెసిఆర్ను హెచ్చరించారు. మూసి నల్లగొండ ప్రాంతానికి ఒక నాడు వరమని ప్రస్తుతం నల్గొండలో ఓవైపు ఫ్లోరైడ్ మరోవైపు మూసి పీడిస్తుందని చెప్పారు. ఈ ప్రాంతంలో గొడనల్లు కల్లు అమ్ముకునే పరిస్థితి లేదని, మూసి నది ఒడ్డున పెంచే గొర్రె మాంసాన్ని కొనే పరిస్థితి లేదని ఆవేదన చెందారు. ఇక్కడ గేదె, ఆవు పాలను అమ్ముకునే పరిస్థితి లేదని తెలిపారు. మూసి కింద సాగుచేసిన కూరగాయలు అమ్ముకునే పరిస్థితి లేనందున రైతులు వ్యవసాయం బందు చేస్తున్నారని చెప్పారు. ఇక్కడ నుంచి ప్రతి కులవృత్తి వలస వెళ్లిందని సీఎం గుర్తు చేశారు. ఎంతో సంతోషంగా బతికిన ఇక్కడి ప్రజలు పండిన పంటలు తినే పరిస్థితి లేనందున ఇపుడు భూములు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విషతుల్యంగా మారిన మూసిని ప్రక్షాళన చేయాలో లేదో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. మూసీ పునరుజ్జీవన యాత్రలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని పరిశీలించడానికి బోటులో..

సంగెం శివయ్య సంకల్పంతో మూసీ నదిని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింప చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. వలిగొండ మండలం, సంగెం వద్ద మూసి నది ఒడ్డున ఉన్న భీమలింగం శివయ్యకు పూజలు నిర్వహించి మూసి పునర్జీవ సంకల్ప పాదయాత్రను ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భీమలింగం శివయ్యకు పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుండి సుమారు నాలుగు కిలోమీటర్లు పాదయాత్ర చేసి రైతులు, కుల వృత్తుల ప్రజలతో మాట్లాడారు. అనంతరం అక్కడే కులవృత్తులు, రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో మూసిలో రూపాయి నాణెం వేస్తే అద్దంలా కనిపించేదని, అలాంటిది ఇప్పుడు కాలుష్యం పెరిగిపోయి విషయంగా మారిందని, అన్ని వృత్తుల వారు, రైతులు ఎంతో బాధలను అనుభవిస్తున్నారని, మహిళలు గర్భం దాల్చే పరిస్థితి లేదని, ఒకవేళ గర్భం దాల్చిన అంగవైకల్యంతో పిల్లలు జన్మిస్తున్నారని, జపాన్ దేశంలోని హీరోసీమా నాగసాకి పై వేసిన అణుబాంబు కన్నా అత్యంత ప్రమాదకరంగా మూసీ నది తయారైందని అన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబా ద్ అతిపెద్ద విస్ఫోటనాన్ని మూసి రూపంలో ఎదుర్కోబోతున్నామని తెలిపారు. మూసీ నది కాలుష్యం వల్ల ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో పంటలు పండే పరిస్థితి లేదని, రైతులకు సాగునీరు, తాగునీరు లేదని, ఒకప్పుడు పాడిపంటలతో కళ కళలాడిన మూసీ ప్రాంతం ఇప్పుడు ము రికి కూపంగా మారిందని, ఒకప్పుడు వ్యవసాయం పైన ఆధారపడిన ఈ ప్రాంతం ఇప్పుడు పంటలు పండక, చేతివృత్తులు నడవక, ప్రజలు వలస వెళ్లే పరిస్థితిలు ఏర్పడ్డాయని అన్నారు. అలాంటి ఈ పరిస్థితిని ప్రజలు ఎదుర్కోకుండా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని సంకల్పించి తన జన్మదినం రోజు నుండి పాదయాత్ర ప్రారంభించానని తెలిపారు. గోదావరిని మూసితో కలిపి, మూ సీ,ఈసా నదులను కృష్ణాలో అనుసంధానించే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలిపారు. రెం డు కోట్ల రూపాయల వ్యయంతో భీమ లింగం శివయ్య దర్శనానికి అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. 30 రోజుల్లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు డిజైన్లను పూర్తి చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేము ల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు మాట్లాడారు. అంతకుముందు సంగెం గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ మాట్లాడుతూ మూసీ కాలుష్యం వల్ల మట్టితో కుండలు తయారు కావటం లేదని, మూసీ వల్ల వాసన వస్తున్నదని, తాము తయారుచేసిన కుండలు ఇచ్చుకుపోతున్నాయని, అందువల్ల మూసిని ప్రక్షాళన చేయాలని కోరారు. మరో గ్రామస్తుడు నాగరాజు మాట్లాడుతూ మూసి కాలుష్యం వల్ల తాటి చెట్ల నుండి వస్తున్న కల్లును కూడా ఎవరు సేవించడం లేదని, రైతులు పంటలు పండించే పరిస్థితి లేదని, ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో శివునికి మూసీ నది ద్వారా అభిషేకం జరిగేదని, ఇప్పుడు మురుగునీటి వల్ల అది సాధ్యం కావడం లేదని, అందువలన తిరిగి మూసి నీటితో శివాభిషేకం చేసేలా మూసీని ప్రక్షాళన చేయాలని కోరారు. సురకంటి రాజేందర్ మూసి ప్రక్షాళన పై రాసిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అంతేకాక నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మూసీ ప్రక్షాళనపై రూపొందించిన పాటను విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బా బు, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అడ్డుకుంటే తొక్కించేస్తాం

భారత్కు అర్హత ఉంది : పుతిన్

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు ఉన్నాయి'' అని పుతిన్ ప్రశంసించారు. భారతదేశాన్ని ఎంతో గొప్పదేశంగాఆయన అభివర్ణించారు.''ఈనాటి ప్రపంచ అవసరాలకు, వాస్తవాలకు అనుగుణంగా తమ ఇరు దేశాలమధ్య సంబంధాలు బాగా వృద్ధి చెందుతాయి, గతంలో ఎన్నడూలేనంతగా ప్రతి ఏడాదీ తమ రెండు దేశాల మధ్యా సహకార పరిమాణం అనేకరెట్లు పెరుగుతోంది'' అన్నారు. టాస్ వార్తాసంస్థకు పుతిన్ ఈ విషయాల